

శుభాకాంక్షలు

మకరసంక్రాంతి పర్వదినం సందర్భంగా మా పాఠకులు, ప్రకటన కర్తలు, ఏజెంట్లు, శ్రేయోభిలాషులకు శుభాకాంక్షలు.

-డా॥ గిరీష్ కుమార్ సంఘీ, 'వార్త' ఛైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్

**సెలవు** పండుగ సందర్భంగా సోమవారం 'వార్త' కార్యాలయానికి సెలవు. మంగళవారం సంచిక వెలువడదు. పునర్దర్శనం 17వ తేదీ బుధవారం.

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

హైదరాబాద్ fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

15-1-2024 సోమవారం సంపుటి : 29 సంచిక : 346 పేజీలు : 10+4 వెల : 6.50







# భారీ పెట్టుబడుల కోసం సిఎం దావోస్ టూర్

## మూడు రోజుల పర్యటనలో 70 మందిపైగా పారిశ్రామిక వేత్తలతో సిఎం రేవంత్ భేటీ

**అంతర్జాతీయ కంపెనీల సిఇఒలతో చర్చలు**

**వరల్డ్ ఎకనమిక్ ఫోరం బృందానికి తొలిసారి నాయకత్వం వహిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**



**హైదరాబాద్, జనవరి 14 ప్రభాతవార్త:** తెలంగాణాకు భారీ ఎత్తున పెట్టుబడులు ఆకర్షించడమే లక్ష్యంగా తమ దావోస్ పర్యటన సాగుతుందని ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు స్పష్టం చేశారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టడానికి ఉన్న అనుకూలతలు, బలాబలాలు, తమ ప్రాధాన్యతలను వరల్డ్ ఎకనామిక్ ఫోరం వేదిక ద్వారా చాటి చెబుతామని తెలిపారు. ఈ నెల 15వ తేది నుంచి 19వ తేది వరకు స్విజ్జర్లాండ్‌లోని దావోస్‌లో జరగనున్న వరల్డ్ ఎకనామిక్ ఫోరం 54వ వార్షిక సమావేశంలో పాల్గొనడానికి సిఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో తెలంగాణ అధికారిక బృందం వెళ్తున్న నేపథ్యంలో దీనికి సంబంధించిన వివరాలను మంత్రి ఆదివారం ఒక ప్రకటనలో వెల్లడించారు. వరల్డ్ ఎకనామిక్ ఫోరం వార్షిక సమావేశంలో పాల్గొనాల్సిందిగా సిఎం రేవంత్‌రెడ్డికి ఆహ్వానం అందిందని మంత్రి తెలిపారు. తెలంగాణ ఏర్పడిన తరువాత ప్రపంచ ఆర్థిక ఫోరం సమావేశానికి వెళ్తున్న రాష్ట్ర అధికారిక బృందానికి ముఖ్యమంత్రి నేతృత్వం వహించడం ఇది తొలిసారి అని స్పష్టం చేశారు. ఈ బృందంలో ఐటి, పరిశ్రమల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీతో పాటు ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ కార్యదర్శి కూడా ఉన్నారన్నారు. విదేశీ, భారతీయ పారిశ్రామిక వేత్తలను కలుసుకుని కొత్త ప్రభుత్వ విజన్, ప్రభుత్వ ప్రాధాన్యతలను వివరించడానికి వరల్డ్ ఎకనామిక్ ఫోరం అవకాశం ఇస్తుందని అభిప్రాయపడ్డారు. ఐటి రంగంలో అగ్రగామిగా, లైఫ్ సైన్సెస్ రంగానికి హబ్‌గా ఉన్న తెలంగాణ బలాలను ప్రపంచానికి చాటి చెప్పి పెట్టుబడులను ఆకర్షించడానికి ఇది చక్కటి ≫2



మణిపూర్‌లోని తౌబాల్‌లో ఆదివారం 'భారత్ న్యాయ్ యాత్ర'ను ప్రారంభిస్తున్న రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే

2లో

# మోడీ అన్యాయ పాలనపై 'న్యాయ్' పోరాటం

## మణిపూర్‌లో భారత్ న్యాయ్‌జోడో యాత్రను ప్రారంభించిన రాహుల్

**ఈశాన్యం భగ్గుమంటున్నా కన్నెత్తి చూడని ప్రధాని**

**మణిపూర్‌లో శాంతిని నెలకొల్పేది కాంగ్రెస్సే: రాహుల్**

**తౌబాల్‌లో ప్రారంభ సభకు భారీగా హాజరైన కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు**

**110 జిల్లాల్లో 67 రోజుల పాటు కొనసాగనున్న యాత్ర**



2లో

# సంక్రాంతి వేడుకల్లో ప్రధాని మోడీ

ఆదివారం న్యూఢిల్లీలో జరిగిన సంక్రాంతి వేడుకల్లో గోపూజ చేస్తున్న ప్రధాని మోడీ

# వచ్చే నెల 17 నుంచి జనంలోకి కెసిఆర్!

7లో



తిరిగి సభలలో పాల్గొనే అవకాశం








ఆదివారం హైదరాబాద్‌లో జనాలు లేక బోసిపోయిన హైటెక్‌సిటీ ప్రాంతం

# పండుగ వేళ.. నగరం వెలవెల

## సంక్రాంతి వేడుకల కోసం పల్లెబాట పట్టిన హైదరాబాద్ వాసులు

**విజయవాడ రహదారిపై 3 రోజుల్లో 2 లక్షలు పైగా వాహనాలు తరలినట్లు అంచనా**

**హైదరాబాద్, జనవరి 14, ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాలకు సంక్రాంతి శోభ రావడంతో పట్నాలలో వుంటున్న ప్రజలు పల్లెబాట పట్టడంతో రెండు రోజులుగా గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని రహదారులు వాహనాల రద్దీ లేక బోసిపోయాయి. ఎపితో పాటు తెలంగాణలోని గ్రామీణ ప్రాంతాలకు చెందిన వారు సైతం హైదరాబాద్‌ను వీడి తమ పల్లెలకు పయనమవడంతో గ్రామీణ ప్రాంతాలలో వాహనాల రద్దీ పెరగగా మూడు రోజులుగా విజయవాడ జాతీయ రహదారిపై కొనసాగిన వాహనాల రద్దీ ఆదివారం సాయంత్రం తరువాత కొంతమేర తగ్గింది. సంక్రాంతి పండగవేళ హైదరాబాద్‌లో వుంటున్న ప్రజలు ఎపితో పాటు తెలంగాణలోని తమ సొంత ఊళ్లకు వెళ్లడం తెలిసిందే. మామూలుగా అయితే పండగకు రెండు రోజుల ముందు ఈ ప్రయాణాలు సాగుతుంటాయి. ఈసారి కూడా మూడు రోజుల ముందుగానే పట్టణ ప్రజలు గ్రామాలబాట పట్టారు. పాఠశాలలు, కాలేజిలకు సెల వులు ప్రకటించడం ,ఇదే సమయంలో సర్కారీ ఉద్యోగుల్లో అనేక మంది సెలవులు తీసుకుని మరీ ఊళ్లకు ప్రయాణాలు సాగించడంతో విజయవాడ రహదారిపై శుక్రవా రం నుంచి ట్రాఫిక్ రద్దీ పెరిగింది. మామూలుగానే విజయవాడ జాతీయ రహదారి వాహనాలతో క్రిక్కిరిసి పోతుంటుండగా అదనపు ట్రాఫిక్‌తో మరింత రద్దీగా మారిం ది. ఈ రద్దీ ఆదివారం కొంతమేర తగ్గింది. సంక్రాంతి కారణంగా విజయవాడ జాతీయ రహదారిపై ఆర్టీసీ బస్సులతో పాటు ప్రైవేటు బస్సులు, ఇతర వాహనాలు వేల సంఖ్యలో వెళుతూ కనిపించాయి. ≫2

# ఫిబ్రవరి 3వ వారంలో అసెంబ్లీ భేటీ

## నీటిపారుదల శాఖకు రూ.40 వేల కోట్లతో భారీ బడ్జెట్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జనవరి14:** ఫిబ్రవరి 3వ వారం నుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. దాదాపు 20 రోజుల పాటు సభ సమావేశాలు సాగనున్నాయి. రానున్న ఆర్థిక సంవత్సరానికి రాష్ట్ర వార్షిక బడ్జెట్ కసరత్తు ప్రారంభమైంది. 2024-25 ఆర్థిక సంవత్సరం బడ్జెట్ కోసం ఆర్థిక శాఖ ఇప్పటికే అన్ని శాఖల నుంచి ప్రతిపాదనలు



స్వీకరిస్తోంది. బడ్జెట్ కూర్పులో కీలకమైన ప్రతిపాదనలు పంపించాలంటూ అన్ని శాఖలకు రాష్ట్ర ఆర్థిక విభాగం నుంచి స్పష్టమైన ఆదేశాలు జారీ అయ్యాయి. అడ్డగోలుగా ఖర్చులు వద్దు, ఉన్నది ఉన్నట్లు జనం ముందు పెట్టండని అధికారులకు సిఎం రేవంత్ సూచనల నేపథ్యంలో ఈసారి బడ్జెట్ లెక్కలు కసరత్తు వేగవంతమైంది. ఈ క్రమంలో మరోసారి నీటిపారుదల శాఖ ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు తెలిసింది. దాదాపు రూ.40వేల కోట్లతో బడ్జెట్ ప్రతిపాదనలు తయారైనట్లు సమాచారం. ప్రతి ఆర్థిక సంవత్సరంలో ≫2






# పతంగుల ఆటలో ముగ్గురు మృతి



**ఆర్మీ జవాన్ ప్రాణం బలిగొన్న చైనా మాంజా**

**గాలిపటం ఎగురవేస్తూ.. భవనంపై నుంచి పడి మరో ఇద్దరు మృతి**

**హైదరాబాద్, జనవరి 14 ప్రభాతవార్త:** పండుగ పూట నగరంలో విషాదం నింపింది.చైనా మంజా దారం తగిలి గొంతుపై బలమైన గాయం కావడంతో ఓ ఆర్మీ జవాన్ మృతి చెందిన ఘటన హైదరాబాద్ లంగర్‌హౌజ్‌లో చోటు చేసుకుంది. వైజాగ్‌కు చెందిన కె.కోటేశ్వర్‌రెడ్డి (28) గోల్కొండ మిలటరీ ఆస్పత్రిలోడ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. శనివారం సాయంత్రం విధులు ముగించుకుని అత్తాపూర్‌లోని తన ఇంటికి వెళ్తుండగా లంగర్‌హౌజ్ ఫ్లైఓవర్‌పై చైనా మాంజా తన గొంతుకు తగిలింది. దీంతో కోటేశ్వర్‌రెడ్డి మెడపై బలమైన గాయం తగిలి రోడ్డుపై కుప్పకూలిపోయింది. అతన్ని వెంటనే ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడని లాంగర్‌హౌజ్ ఇన్‌స్పెక్టర్ జె.నిరంజన్‌రావు తెలిపారు. మరో ఘటనలో..గాలిపటం ఎగురవేస్తూ కాష్ అనే 20 సంవత్సరాల యువకుడు మృతి చెందిన ఘటన మేడ్చల్‌లో చోటు చేసుకుంది. మృతిచెందిన యువకుడు అల్వాల్ పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్సైగా విధులు నిర్వహిస్తున్న రాజశేఖర్ కుమారుడుగా తెలుస్తోంది.గాలిపటం ఎగురవేస్తూ, ప్రమాదవశాత్తు భవనం పై నుండి ఆకాష్ పడి మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. సమాచారం అందుకున్న ≫7



ఆదివారం న్యూఢిల్లీలో జరిగిన సంక్రాంతి వేడుకల్లో పాల్గొన్న ప్రధాని మోడీ

# సంక్రాంతి వేడుకల్లో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, జనవరి 14:** దేశ రాజధానిలోప్రధానిమోడీ కేంద్ర మంత్రి ఇంట జరిగిన సంక్రాంతి వేడుకలకు హాజరయ్యారు. కేంద్ర మంత్రి తమిళనాడుకు చెందిన ఎల్ మురుగన్ నివాసంలో తమిళ సంక్రాంతి వేడుకలు జరిగాయి. ఈ వేడుకల్లోప్రధాని తమిళ సాంప్రదాయాలను గౌరవిస్తూ పంచెకట్టులో రావడం విశేషం.కేంద్రమంత్రి మురుగన్ నివాసంలోనే ఆయన గోమాతకు పూలదండలువేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భోగి శుభాకాంక్షలు తెలిపారు. ఈ పండుగ అందరికీ సుఖశాంతులు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి నిరమలా సీతారామన్, పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ తెలంగాణగవర్నర్ తమిళిసై సౌందరరాజన్, నటి మీనా తదితరులు పాల్గొన్నారు. అలాగే లోక్‌కళ్యాణ్‌మార్గ్ నివాసంలో ప్రధానిమోడీ గోవులకు ప్రత్యేక పూజలునిర్వహించారు. అంతేకాకుండా అక్కడకెఉ వచ్చిన గోవులకు పశుగ్రాసం తినిపించారు. ప్రధాని హరిత లాన్లలో గోవులు సందడి సందడిగా తిరిగాయి. సాదాసీదాగా క్యాజువల్‌డ్రెస్‌లో ఉనన మోడీ గోవులకు దగ్గరుండి తినిపిస్తున్న దృశ్యాలు ఆయన నమోయాప్‌లో వైరల్ అయ్యాయి. భోగి రోజున గోవులకు పశుగ్రాసం తినిపిస్తే సంవత్సరం అంతా మేలు జరుగుతుందని హిందూ సాంప్రదాయంలో అనాదిగా వస్తోంది. అందుకు అనుగుణంగానే మోడీ సంక్రాంతి సందర్భంగా గోవులకు తన నివాసంలో పశుగ్రాసం తినిపించారు.

# పండుగ వేళ.. నగరం వెలవెల

పండగ సందర్భంగా హైదరాబాద్ నుంచి విజయవాడ వైపు మూడు రోజుల్లో రెండు లక్షల వరకు వాహనాలు వెళ్లినట్లు పోలీసులు తెలిపారు. ఇందులో ఒక్క ఆదివారం నాడు 80 వేల వాహనాలు వెళ్లినట్లు వారు తెలిపారు. ఇక హైదరాబాద్ నుంచి వరంగల్, బీబీ నగర్ టోల్ గేట్ మీదుగా 40 వే ల వాహనాలు వెళ్లినట్లు వారు తెలిపారు. పండగల సమయంలో ఊళ్లకు వెళ్లిన వారిలో 90 శాతం వ్యక్తిగత వాహనాలలోనే వెళ్లినట్లు పోలీసులు తెలిపారు. కా గా ఆర్టీసీ బస్సుల్లో టికెట్లు దొరకని వారు ప్రైవేటు బస్సుల్లో, అందులో కూడా దొరకని వారు సొంత వాహనాలు, ప్రైవేటు వాహనాల్లో ప్రయాణాలు చేపట్టారు. విజ యవాడ జాతీయ రహదారిపై ఇటీవల కాలంలో ఇంతటి స్థాయిలో ట్రాఫిక్ రద్దీ ఇటీవల కాలంలో ఇదే తొలిసారిగా పోలీసు అధికారులు చెబుతున్నారు.

కాగా సంక్రాంతి పండగ నేపథ్యంలో హైదరాబాద్ నుంచి లక్షలాది మంది ప్రజలు సొంత ఊళ్లకు ప్రయాణాలు సాగించిన నేపథ్యంలో హైదరాబాద్‌లోని రహదారులు ఒక్కసారిగా బోసిపోయాయి. నిన్నటి వరకు నగర రహదారులు వాహనాలతో కిటకిటలాడిపోగా శనివారం నుంచి ఇందులో మార్పు కనిపించింది. ఆదివారం నాడు న గర రహదారులపై వాహనాల రద్దీ మరింత తగ్గింది. నగరంలోని అన్ని ప్రధాన రహదా రులతో పాటు ఇతర మార్గాలలో వాహనాల రద్దీ తగ్గడంతో వాహనాల సగటు వేగం కొంతమేర పెరిగింది. నిన్నటి వరకు నగరంలో వాహనాల సగటు వేగం 15 నుంచి 17 కిలోమీటర్లలోపే వుండగా శనివారం నాడు అది 30 కిలోమీటర్లను దా టడం విశేషం. మరో నాలుగు రోజుల వరకు ఇదే పరిస్థితి వుండే వీలుంది. సంక్రాంతికి ఊళ్లకు వెళ్లిన వారు మంగళవారం నుంచి తిరుగు ప్రయాణం చేసే వీలుండడం తో దాని తరువాత నగర రహదారులు రద్దీగా మారే వీలుంది. మరోవైపు జంట నగరాలు శివారు ప్రాంతాలలో అనేక కాలనీలలో ప్రజలు సొంత ఊళ్లకు వెళ్లడంతో ఆ యా ప్రాంతాలలో పోలీసులు పహారా కాయనున్నారు. పండగల సీజన్‌లో ప్రజలు ఊళ్లకు వెళ్లిన సమయంలో దొంగలు స్వైర విహారం చేసిన ఉదంతాలు వుండడంతో దొంగల భరతం పట్టేందుకు పోలీసులు పహారా కాయనున్నారు. ఇదే సమయంలో కాలనీలకు దారితీసే మార్గాలలో వాహనాలను తనిఖీ చేయనున్నారు. తనిఖీల సమయ ంలో కాలనీలకు కొత్తవారుగా అనిపించే వారిని ప్రశ్నించి, అనుమానితులుగా వుంటే అదుపులోకి తీసుకుంటున్నారు. పండగ సీజన్‌లో దొంగలు నేరాలకు పాల్పడకుండా వుండేందుకు ట్రై కమిషనరేట్ల పోలీసులు పకడ్బందీగా ఏర్పాట్లు చేయడం గమనార్హం.

# ఫిబ్రవరి 3వ వారంలో అసెంబ్లీ భేటీ

ఉన్నట్లుగానే ఈ ఏడాది కూడా నీటిపారుదల ప్రాజెక్టుల కార్పొరేషన్ల ద్వారా తీసుకున్న రుణాల చెల్లింపులే ఎక్కువగా ఉండనున్నాయి. అసలు వడ్డీ చెల్లింపులు కలిసి రూ.19 వేల కోట్ల ఉండవచ్చని అంచనా. ఇక మిగిలిన రూ.21 వేల కోట్లను ప్రాజెక్టు పనులకు ప్రతిపాదించినట్లు తెలిసింది. ఇప్పటి వరకు కాళేశ్వరం ప్రాజెక్టును ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చేవారు. రాష్ట్రంలో ప్రభుత్వం మారిన పరిస్థితుల్లో ఇప్పుడు ఏ విధానాన్ని అనుసరిస్తారన్నది చూడాల్సి ఉంటుంది. అది తక్కువ సమయంలో ఎక్కువ ఆయకట్టుకు నీరు అందించే ప్రాజెక్టుల పనులకు ప్రాధాన్యం ఇవ్వనున్నారు. సీతారామ,చిన్న కాళేశ్వరం,ఎస్ఎల్‌బీసీ, ఉదయ సముద్రం,దేవాదుల తదితర ప్రాజెక్టులకు ప్రాధాన్యం దక్కవచ్చని సమాచారం. ప్రాణహిత ప్రాజెక్టుకు సంబంధించి కూడా సర్కార్ బడ్జెట్‌లో నిధులు కేటాయించే అవకాశం ఉంది. ఇప్పటికే 75 శాతానికి పైగా పనులు పూర్తయిన ప్రాజెక్టుల్లో మిగిలిన పనులు పూర్తి కోసం నిధులు ప్రతిపాదించే ఆవకాశాలు కనిపిస్తున్నాయి. కృష్ణా బేసిన్‌లో కల్వకుర్తి ఎత్తిపోతల మరో రూ.377 కోట్లు ఖర్చు చేస్తే లక్షా 44వేల ఎకరాల ఆయకట్టుకు నీరు అందుతుంది. నెట్టెంపాడుకు రూ.250 కోట్ల వ్యయంతో 58వేల ఎకరాలకు కొత్తగా నీరు ఇచ్చే అవకాశం ఉంది. ఎస్ఎల్‌బీసీ రూ.4వేల 915 కోట్లు ఖర్చు చేస్తే లక్షా 27వేల ఎకరాలకు సాగునీరు అందనుంది. భీమా ఎత్తిపోతలకు రూ.194 కోట్లు వ్యయం చేస్తే అదనంగా 45వేల ఎకరాలు సాగులోకి రానున్నాయి. కోయిల్ సాగర్‌కు మరో రూ.150 కోట్లు ఖర్చు చేస్తే 15వేల ఎకరాల అదనపు ఆయకట్టు రానుంది. గోదావరి బేసిన్‌లో ఇందిరమ్మ వరద కాల్వ పనులకు రూ.1718 కోట్లు ఖర్చు చేస్తే 2 లక్షల ఆరువేల ఎకరాలకు నీరు ఇవ్వనున్నారు. దేవాదుల ఎత్తిపోతలకు రూ.3వేల 346 కోట్లు ఖర్చు చేస్తే 2లక్షల నాలుగువేల ఎకరాల ఆయకట్టు వస్తుంది. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి రూ.34వేల కోట్లు ఖర్చు చేస్తే 18లక్షల 65వేల ఎకరాలకు నీరు అందనుంది. శ్రీపాదసాగర్ ఎల్లంపల్లి ఎత్తిపోతలకు రూ.2 వేల 875కోట్లు వ్యయం చేస్తే లక్షా 90వేల ఎకరాలు సాగులోకి రానున్నాయి.

ఎస్సారెస్పీ రెండో దశ కింద రూ.67 కోట్లుమ ఖర్చు చేస్తే 17వేల ఎకరాలకు సాగునీరు అందనుంది. తుపాకులగూడెం ఆనకట్ట పనులకు ఇంకా రూ.130కు కోట్లు ఖర్చు చేయాల్సి ఉంటుంది. రూ.127 కోట్లతో నిజాంసాగర్ ఆధునీకరణ పనులు పూర్తి చేస్తే 19వేల ఎకరాలకు నీరు అందనుంది. కుమురంభీం ప్రాజెక్టు పనుల కోసం రూ.89 కోట్లు ఖర్చు చేస్తే 23వేల ఎకరాల ఆయకట్టు రానుంది. నీల్వాయి ప్రాజెక్టుకు రూ.19 కోట్ల వ్యయం చేస్తే ఐదువేల ఎకరాల సాగులోకి రానున్నాయి. లెండి ప్రాజెక్టు కోసం రూ.560 కోట్లు ఖర్చు చేస్తే 22వేల ఎకరాల ఆయకట్టు అందుబాటులోకిమ రానుంది.మ పాలెంవాగుకు రూ.17 కోట్లు వ్యయం చేస్తే మూడు వేల ఎకరాలకు నీరు అందనుంది. మొత్తంగా 75శాతానికి పైగా పనులు పూర్తయిన ప్రాజెక్టులపై మరో రూ.48వేల 832 కోట్లు ఖర్చు చేస్తే మరో 29 లక్షల ఎకరాలకు పైగా ఆయకట్టు అందుబాటులోకి వస్తుందని అంచనా వేశారు. అయితే ఇందులో కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి ఎక్కువ మొత్తం ఉంది. ఈ పనులకు సంబంధించి ముఖ్యమంత్రి స్థాయిలో నిర్ణయాలు తీసుకోవాల్సి ఉందని అంటున్నారు.

## వారం - వర్జ్యం

తేది : 15-01-2024, సోమవారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
పుష్య మాసం, ఉత్తరాయనం, శ్రావణ కార్తె
హేమంత ఋతువు, శుక్లపక్షం
శు.చవితి తె.04.59, పంచమి రా.2.17
శతభిష ఉ.8.06, వ.మ.1.59-3.27
దు.మ.12.47-1.32, 2) మ.3.01-3.46
శుభసమయం - ఉ.6.00-6.50,
రాహుకాలం-ఉ.7.30-9.00 వరకు

## వారం - వర్జ్యం

తేది :16-01-2024, మంగళవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
పుష్య మాసం, ఉత్తరాయనం, శ్రావణ కార్తె
హేమంత ఋతువు, శుక్లపక్షం
షష్ఠి రా.11.58, పూర్వాభాద్ర తె.6.09
ఉత్తరాభాద్ర తె.4.38,వ.మ.3.09-4.38
దు.ఉ.9.03-9.48, 2) రా.10.28-11.13
శుభసమయం-ఉ.7.10-7.40,
రాహుకాలం-మ.3.00-4.30 వరకు

## వార్తాఫలం

**మేషం :** ఆర్థిక విషయాలలో ఒడిదుడుకులు తొలగుతాయి. శుభవార్తా శ్రవణం చేస్తారు.

**వృషభం :** మీపై మీ వైరి వర్గం చేసే ప్రచారాలు మీ మీద ఏమాత్రం ప్రభావం చూపవు.

**మిథునం :** ఇంటర్వ్యూలలో అనుకూల ఫలితాలు సాధిస్తారు. అదృష్టం కలిసి వస్తుంది.

**కర్కాటకం :** ఎదురుచూడని అవకాశాలు కలిసి వస్తాయి. వాటిని నేర్పుగా ఉపయోగించుకోండి.

**సింహం :** వృత్తి ఉద్యోగ వ్యాపార సంబంధమైన విషయాలు అనుకూలంగా ఉంటాయి.

**కన్య :** ఒకానొక ప్రయాణం మీకు అనుకూలంగా మారుతుంది. నరఘోష అధికంగా ఉంటుంది.

**తుల :** విపరీతమైన పని ఒత్తిడి మీ ఆరోగ్యాన్ని చెడగొట్టవచ్చు.తలపెట్టిన కార్యంలో విజయం సాధిస్తారు.

**వృశ్చికం :** ఇతరులను మెప్పించి మీ పనులు సానుకూల పరచుకుంటారు. స్నేహ ఒప్పందాలు బలపడతాయి.

**ధనుస్సు :** ఒక ఆహ్వానానికి, ప్రకటనకు లేదా ఉత్తరానికి మీరు ప్రతిస్పందిస్తారు.

**మకరం :** కార్యాలయంలో నూతనోత్సాహంతో శ్రమించి మంచి ఫలితాలు సాధిస్తారు.

**కుంభం :** సాంకేతిక లోపాల వలన మీకు అందవలసిన సమాచారం సకాలంలో మీకు చేరకపోవచ్చు.

**మీనం :** వృత్తి సంబంధమైన అభివృద్ధిలో ఆటంకాలు తొలగిపోతాయి. వాహన యోగం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కో౦. హైదరాబాద్

## వార్తాఫలం

**మేషం :** అకారణముగా ఒక మిత్రుడితో విరోధం రాకుండా ముందు జాగ్రత్త వహించండి.

**వృషభం :** ధైర్యంతో తీసుకున్న ఒక నిర్ణయం సరికొత్త మలుపుకు దారి తీస్తుంది. తీర్థయాత్రలు చేస్తారు.

**మిథునం :** వ్యాపారానికి, ఉద్యోగానికి సంబంధించిన ఒక ఉపయోగకరమైన సమాచారాన్ని మీరు అందుకుంటారు.

**కర్కాటకం :** మాట తొందరపాటు మిమ్ములను ఇబ్బందులకు గురి చేసే సూచనలు ఉన్నాయి.

**సింహం :** ఆర్థిక విషయాలలో ఒడిదుడుకులు తొలగుతాయి. దైవ దర్శనం చేసుకుంటారు.

**కన్య :** ఇంటర్వ్యూలలో అనుకూల ఫలితాలు సాధిస్తారు. దైవానుగ్రహం అన్ని వేళలా అండగా ఉంటుంది.

**తుల :** గృహ సమస్యల నుండి బయటపడతారు. వెన్నునొప్పి బాధించే సూచనలు ఉన్నాయి.

**వృశ్చికం :** కనిపించని కృతజ్ఞత కొరకు ఎదురు చూసి నిరాశ పడతారు. ఆర్థికంగా బాగుంది.

**ధనుస్సు :** మీ పరిజ్ఞానానికి ప్రశంసలు లభిస్తాయి. శుభవార్తా శ్రవణం చేస్తారు. వస్తు కొనుగోలు.

**మకరం :** కుటుంబ బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహిస్తారు. ఆర్థికంగా లాభాలు పొందుతారు.

**కుంభం :** సంస్థలో మీ సహచరుల సౌజన్యంతో కలిసి కొన్ని కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**మీనం :** వివాదాలకు విభేదాలకు దూరంగా ఉండండి. కుటుంబంలో ఒకరి ఆరోగ్యం నలతగా ఉంటుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కో౦. హైదరాబాద్

**SINGAM KUIL BLUE SUNDAY**
DrawDate on:14/01/24

DAY - SINGAM SERIES Dr No:221
1st Prize Rs.100000/- 763957
2nd Prize Rs.7000/- 45838
3rd Prize Rs.3500/-
37002 39001 40063 42015 60560
62978 72725 74981 84118 94916
4th Prize Rs.200/-
1790 2434 4687 4899 5718 5763 6769
8476 8533 8842
5th Prize Rs.100/-
0517 1391 2979 4424 5070 5462 5734
8089 8463 9904
6th Prize Rs.50/-
0066 1607 2773 3860 5478 6794 9213
0070 1646 2796 4113 5517 6946 9319
0090 1935 2841 4167 5666 7003 9457
0189 1969 2931 4259 5680 7011 9460
0288 2041 2971 4416 5742 7059 9606
0354 2139 3138 4432 5786 7067 9647
0456 2162 3179 4646 6315 7102 9654
0530 2169 3303 4682 6334 7235 9687
0612 2174 3358 4785 6417 7526 9690
0660 2183 3440 4855 6479 8556 9945
0899 2234 3551 4864 6502 8631
0926 2255 3633 4921 6506 8637
0931 2316 3668 4976 6512 8667
0944 2457 3799 5298 6718 9067
1549 2547 3848 5413 6786 9135

DAY - KUIL SERIES Dr No:221
1st Prize Rs.100000/- 233246
2nd Prize Rs.7000/- 62616
3rd Prize Rs.3500/-
09645 11044 40409 40562 45607
48948 71339 72234 75433 96109
4th Prize Rs.200/-
1059 1288 2874 2957 3382 5453 5921
7262 7976 9336
5th Prize Rs.100/-
2150 3093 4079 4790 5099 6220 6261
6488 7032 9094
6th Prize Rs.50/-
0073 1206 2253 4100 5611 7594 9306
0168 1208 2442 4221 5615 7736 9329
0265 1213 2551 4254 5638 7829 9451
0299 1249 2564 4262 5701 7859 9478
0315 1251 2589 4391 5974 8008 9655
0399 1307 2748 4625 6036 8029 9716
0493 1376 2765 4725 6305 8162 9793
0550 1409 3101 4828 6370 8297 9806
0568 1436 3458 4879 6649 8409 9814
0618 1498 3649 4964 6892 8566 9835
0742 1502 3780 5025 6971 8635
0896 1705 3843 5220 7150 8902
0912 1941 3952 5258 7182 8942
1010 1958 4022 5470 7185 8999
1129 2195 4046 5577 7374 9071

**ROSA DEAR SILVER SUNDAY**
DrawDate on:14/01/24

DAY - ROSA SERIES Dr No:221
1st Prize Rs.100000/- 752198
2nd Prize Rs.7000/- 00374
3rd Prize Rs.3500/-
00726 17927 28943 37202 45804
57172 75528 79008 85921 92293
4th Prize Rs.200/-
0668 0820 2454 2513 2796 3224 5428
5889 8907 9981
5th Prize Rs.100/-
0531 1329 1535 3479 4003 4407 5624
8697 8917 9596
6th Prize Rs.50/-
0102 1687 3565 4945 5728 7068 8958
0161 1840 3569 4964 5831 7251 8985
0208 1935 3603 5105 6055 7434 9062
0297 2094 3759 5126 6073 7492 9166
0384 2132 3866 5187 6127 7512 9235
0523 2150 3930 5207 6406 7599 9361
0637 2155 3948 5450 6552 7635 9636
0646 2230 4087 5457 6592 7757 9728
0662 2243 4122 5501 6636 7777 9916
0774 2504 4206 5542 6687 7873 9998
1017 2604 4273 5566 6765 7902
1321 2683 4347 5591 6767 7984
1338 2905 4592 5630 6814 8341
1481 2977 4638 5652 6871 8406
1571 3514 4863 5726 7001 8673

DAY - DEAR SERIES Dr No:221
1st Prize Rs.100000/- 528862
2nd Prize Rs.7000/- 48245
3rd Prize Rs.3500/-
03328 05627 30728 31261 32250
34383 43653 73433 73936 80538
4th Prize Rs.200/-
2064 2495 3216 3230 4277 4384 6038
7043 8314 8522
5th Prize Rs.100/-
3249 4779 6036 6074 6449 6506 6980
7663 8768 8941
6th Prize Rs.50/-
0107 1937 2859 4286 6373 7612 9422
0591 1962 2982 4606 6383 7687 9430
0612 2042 2998 4891 6451 7974 9452
0613 2082 3188 4949 6452 8121 9514
0654 2239 3291 5085 6571 8198 9565
0754 2289 3330 5130 6621 8399 9642
1086 2360 3352 5156 6639 8527 9751
1191 2375 3445 5284 6653 8791 9762
1212 2381 3577 5526 6957 8803 9964
1214 2428 3658 5853 7004 8890 9986
1427 2465 3774 5967 7023 8905
1550 2560 3934 6068 7091 9010
1727 2651 4044 6201 7093 9122
1925 2680 4096 6337 7168 9158
1931 2848 4274 6367 7246 9304

**THANGAM VAIRAM EFFORT SUNDAY**
DrawDate on:14/01/24

DAY - THANGAM SERIES Dr No:221
1st Prize Rs.100000/- 214342
2nd Prize Rs.7000/- 12686
3rd Prize Rs.3500/-
13295 30813 53727 69701 72471
84593 85441 86645 91171 97921
4th Prize Rs.200/-
0161 1778 1989 4043 4613 6282 7390
8729 8890 9405
5th Prize Rs.100/-
0110 1109 2899 3582 3736 4767 4891
5918 8408 9065
6th Prize Rs.50/-
0033 1540 2782 4772 6239 7705 9110
0045 1640 2940 4826 6413 7746 9239
0195 1656 3059 4943 6420 7759 9252
0261 1701 3124 5050 6429 7828 9312
0407 1750 3139 5084 6523 8007 9381
0433 1853 3728 5278 6541 8016 9428
0441 1958 3777 5346 6575 8188 9438
0518 2076 3801 5541 6745 8289 9643
0784 2080 3878 5551 6784 8318 9892
0793 2169 4053 5634 6869 8624 9931
0897 2182 4109 5674 6971 8827
0921 2458 4221 5912 7080 8886
1024 2543 4255 5936 7255 8918
1470 2551 4384 5974 7550 8952
1530 2609 4628 6100 7628 9011

DAY - VAIRAM SERIES Dr No:80
1st Prize Rs.50000/- 948634
2nd Prize Rs.7000/- 54874
3rd Prize Rs.3500/-
05966 08707 26722 29346 41030
44764 89615 93492 95490 96527
4th Prize Rs.200/-
1209 1617 1643 2014 3682 4179 5381
5853 5879 7759
5th Prize Rs.100/-
1071 1640 4998 5150 5904 5954 6886
8374 8770 8798
6th Prize Rs.50/-
0127 1464 2821 4364 5761 7559 8966
0188 1534 2936 4501 5783 8150 9024
0385 1605 2939 4507 5916 8204 9031
0745 1620 3009 4570 6100 8229 9096
0806 1639 3159 4652 6126 8352 9334
0816 1680 3309 4732 6360 8557 9565
0875 1757 3329 4820 6727 8616 9602
0897 1803 3596 4867 6835 8643 9719
0914 1927 3607 4893 7034 8666 9757
0961 2244 3676 4961 7089 8681 9897
0963 2328 3826 5016 7121 8704
1115 2373 3852 5431 7135 8742
1249 2529 3993 5510 7156 8807
1274 2718 4038 5523 7439 8930
1320 2778 4113 5593 7460 8936

**NALLANERAM MANI EFFORT SUNDAY**
DrawDate on:14/01/24

DAY - NALLANERAM SERIES Dr No:221
1st Prize Rs.50000/- 189325
2nd Prize Rs.7000/- 06929
3rd Prize Rs.3500/-
01512 04726 06354 26097 28540
48887 70230 73352 96206 98595
4th Prize Rs.200/-
1768 2935 3146 4722 5640 7101 7337
8038 8238 8927
5th Prize Rs.100/-
0082 0305 1452 4398 5280 6480 7475
8897 9506 9838
6th Prize Rs.50/-
0096 1179 2725 3961 5467 7071 8674
0173 1283 2765 4001 5473 7072 8734
0181 1354 3056 4036 5481 7122 8735
0185 1542 3195 4157 5510 7154 8875
0187 1576 3252 4549 5575 7306 9307
0225 1729 3271 4561 5597 7312 9320
0264 1837 3426 4595 5866 7402 9389
0457 2088 3571 4653 5986 7454 9399
0471 2122 3574 4819 6028 7522 9489
0528 2153 3613 4925 6053 7535 9654
0772 2163 3657 4941 6514 7824
0981 2225 3743 4982 6553 7940
1009 2264 3843 5061 6672 7946
1153 2455 3908 5329 6942 8351
1164 2560 3953 5361 7033 8545

DAY - MANI SERIES Dr No:80
1st Prize Rs.50000/- 859833
2nd Prize Rs.7000/- 53214
3rd Prize Rs.3500/-
15093 17831 31141 41274 42967
53900 77857 81513 86778 91648
4th Prize Rs.200/-
1355 2142 2844 5275 6363 6612 8179
9146 9391 9714
5th Prize Rs.100/-
0132 0599 1068 1399 1468 2191 2758
3677 5463 9959
6th Prize Rs.50/-
0042 1899 3637 5027 6339 8081 9165
0054 1999 3640 5034 6349 8146 9199
0077 2247 3714 5059 6391 8168 9224
0217 2399 3735 5342 6540 8186 9235
0362 2597 3868 5371 6745 8224 9398
0376 2705 3895 5402 6757 8493 9637
0417 2751 3914 5601 6877 8557 9661
0726 2877 4133 5606 6930 8600 9847
0865 2900 4181 5658 7009 8631 9854
1023 2953 4190 5717 7587 8652 9970
1181 2962 4346 5825 7590 8755
1411 2963 4459 5864 7642 8819
1665 3055 4598 6034 7799 8890
1738 3460 4794 6201 7919 8915
1860 3532 4928 6302 8080 9108

**KUMARAN VISHNU THUNDER SUNDAY**
DrawDate on:14/01/24

DAY - KUMARAN SERIES Dr No:221
1st Prize Rs.50000/- 432200
2nd Prize Rs.7000/- 83500
3rd Prize Rs.3500/-
04418 12788 20546 39178 39221
42197 44548 51419 52455 73015
4th Prize Rs.200/-
2824 4382 4998 5563 5762 5991 6051
6531 6596 9731
5th Prize Rs.100/-
0785 1088 3236 3247 3969 4206 6256
7172 8767 9079
6th Prize Rs.50/-
0011 1707 3209 5170 6279 7697 9233
0057 1842 3282 5293 6377 7778 9266
0089 2145 3588 5301 6417 8025 9345
0203 2307 3789 5319 6454 8042 9370
0419 2354 3959 5411 6469 8131 9392
0497 2435 4020 5446 6546 8511 9460
0519 2548 4035 5461 6635 8596 9497
0548 2631 4037 5663 6728 8664 9560
0624 2643 4099 5712 6813 8888 9646
0827 2658 4116 5749 6913 8926 9977
0915 2706 4335 5931 6983 8941
1114 2898 4357 6046 7138 9003
1270 2969 4721 6119 7145 9059
1431 3008 4770 6134 7335 9132
1586 3114 5146 6250 7424 9219

DAY - VISHNU SERIES Dr No:221
1st Prize Rs.50000/- 632965
2nd Prize Rs.7000/- 57129
3rd Prize Rs.3500/-
12561 15437 18620 26641 33381
48554 57298 62499 68363 71320
4th Prize Rs.200/-
0755 3928 4102 5432 5799 5908 7137
7338 8665 8877
5th Prize Rs.100/-
2658 3291 6124 6162 6236 6740 7231
7481 8585 9054
6th Prize Rs.50/-
0172 1801 3131 4687 5479 7909 9367
0297 1828 3184 4759 5521 8014 9424
0429 1969 3321 4824 5605 8071 9451
0494 2094 3378 4828 5658 8139 9463
0631 2259 3401 4831 6083 8253 9566
0820 2390 3479 4843 6397 8339 9642
0851 2534 3545 4861 6651 8352 9682
0873 2682 3780 4937 6890 8436 9698
0902 2711 3893 4987 6896 8541 9729
0941 2726 4057 5008 6970 8568 9912
1324 2795 4229 5075 6994 8635
1415 2805 4277 5076 7011 8710
1455 2898 4404 5088 7121 9200
1473 3076 4550 5199 7601 9217
1538 3083 4605 5317 7816 9273

**SWARNALAXMI LION RUBY SUNDAY**
DrawDate on:14/01/24

SWARNALAXMI SERIES Dr No:221
1st Prize Rs.50000/- 351809
2nd Prize Rs.7000/- 95598
3rd Prize Rs.3500/-
16421 16950 27641 38235 49871
51167 51948 73435 84366 84945
4th Prize Rs.200/-
0955 1258 2443 3289 5677 6501 8644
8880 8925 9487
5th Prize Rs.100/-
0533 1162 1283 1911 4509 6457 6645
7058 9277 9969
6th Prize Rs.50/-
0121 1422 2833 4607 5875 7567 8700
0367 1427 2922 4710 5939 7623 8830
0536 1693 2950 4981 6022 7667 9027
0701 1710 3104 4997 6058 7675 9147
0752 1821 3138 5103 6134 7680 9240
0764 1933 3155 5137 6178 7876 9468
0821 1939 3188 5172 6553 8027 9583
0877 2025 3228 5197 6607 8104 9708
0987 2084 3274 5322 7137 8107 9776
0997 2115 3348 5417 7138 8141 9783
1106 2147 3534 5634 7167 8207
1113 2355 3792 5636 7221 8365
1196 2361 3901 5764 7254 8411
1324 2618 4003 5809 7421 8450
1372 2637 4577 5832 7498 8627

DAY - LION SERIES Dr No:80
1st Prize Rs.50000/- 315991
2nd Prize Rs.7000/- 83416
3rd Prize Rs.3500/-
15481 26417 26916 37424 48361
59725 61772 72670 83764 94435
4th Prize Rs.200/-
0420 1137 2349 5049 5910 6177 6518
7485 8467 8987
5th Prize Rs.100/-
0458 1878 3168 6125 6743 6904 8481
8484 8887 9483
6th Prize Rs.50/-
0176 1251 2559 4341 5285 6559 8321
0231 1373 2604 4361 5323 6644 8497
0471 1400 2857 4365 5384 6774 8626
0514 1456 2944 4382 5405 6823 8699
0632 1700 3006 4465 5551 6943 8862
0748 1760 3065 4554 5773 7090 9007
0764 2030 3228 4585 5811 7137 9089
0782 2067 3230 4777 5829 7438 9180
0825 2148 3363 4846 6080 7464 9189
0954 2221 3368 4939 6186 7467 9282
1042 2276 3377 4970 6276 7496
1069 2411 3507 5048 6315 7502
1079 2443 3632 5069 6333 7625
1105 2470 3765 5137 6419 7957
1150 2478 3933 5156 6444 8317

# భారీ పెట్టుబడుల కోసం సిఎం దావోస్ టూర్

వేదిక అన్నారు. మూడు రోజుల దావోస్ పర్యటనలో ముఖ్యమంత్రితో పాటు తాను కలిసి దాదాపు 70 మందికిపైగా పారిశ్రామిక దిగ్గజాలను కలవబోతున్నారమని మంత్రి వెల్లడించారు. ఈ సమావేశంలో కలవబోతున్న వారిలో నోవార్టీస్, మెడ్ ట్రానిక్స, అస్ట్రాజనికి, గుగుల్, ఉబర్, మాస్టర్ కార్డ్, బేయర్, ఎల్టీసి, యుపిఎల్ తదితర అంతర్జాతీయ కంపెనీల సిఈఓలు, సిఓక్సోలు ఉన్నారని తెలిపారు. భారత్‌కు చెందిన టాటా, విప్రో, హెచ్‌సిఎల్ టెక్, జెఎస్‌డబ్ల్యు, గోద్రేజ్, ఎయిర్‌టెల్, బజాజ్ వంటి సంస్థల ప్రతినిధులతో భేటి అవ్వడమే కాకుండా సిఐఐ, నాస్కాం వంటి వ్యాపార చాంబర్స్ ప్రతినిధులతో సమావేశం అవుతామని వివరించారు.

దావోస్ పర్యటన విజయవంతం కావడానికి ఏ ఒక్క అవకాశాన్ని కూడా వదిలిపెట్టడం లేదని, ఫార్మా, ఎలక్ట్రానిక్స్ డేటా సెంటర్లు, డిఫెన్స్, ఏరోస్పేస్, ఆహారశుద్ది పునరుత్పాదక ఇంధనం వంటి రంగాల్లో పెట్టుబడుల ఒప్పందాలపై సంతకాలు చేసే అవకాశం ఉందని వెల్లడించారు. తొలిసారి దావోస్ పర్యటనలోనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేక గౌరవం దక్కిందన్నారు. వరల్డ్ ఎకనామిక్‌ఫోరం కాంగ్రెస్ సెంటర్‌లో మాట్లాడవలసిందిగా ఆహ్వానించారని వెల్లడించారు. అక్కడ జరగబోయే చర్చగోష్టిలో పురోగమిస్తున్న వైద్యరంగంపై అభిప్రాయాలను పంచుకుంటారని తెలిపారు. ఫుడ్ సిస్టమ్స్ అండ్ లోకల్ యాక్షన్ అనే అంశంపై జరగనున్న అత్యున్నత స్థాయి సదస్సులో పాల్గొని అగ్రి-ఎకానమీపై వాతావరణ మార్పుల ప్రభావం, రైతుల జీవనోపాధి పరిరక్షించడానికి వాతావరణం ప్రకారం సాగే వ్యవసాయాన్ని ప్రోత్సా హించే చర్యలపై ముఖ్యమంత్రి ప్రసంగిస్తారని పేర్కొన్నారు. ఏఐ పరిశ్రమ వర్గాలు ఏర్పాటు చేస్తున్న చర్చా వేదికలో డెవలప్‌మెంట్ స్కిల్స్ ఫర్ ఏఐ అనే అంశంపై తాను మాట్లాడటమే కాకుండా టెక్ కంపెనీలు, వర్తక సంస్థలు,న ప్రవాసీ భారతీయ పారిశ్రామిక వేత్తలను కూడా కలుసుకుంటానని చెప్పారు.

ఈ పర్యటనలో వరల్డ్ ఎకనామిక్ ఫోరం అధ్యక్షులు బ్రెండే బోర్డ్‌తో సమావేశం అవుతామని ప్రకటించారు. తెలంగాణతో వరల్డ్ ఎకనామిక్ ఫోరంకు బలమైన వ్యవస్థీకృత సంబంధాలు ఉన్నాయని, హెల్త్ కేం, లైఫ్ సైన్సెస్ రంగంలో వరల్డ్ ఎకనామిక్ ఫోరానికి సంబంధించిన సెంటర్ ఫర్ ఫోర్త్ ఇండస్ట్రియల్ రెవెల్యూషన్ సదస్సు హైదరాబాద్‌లో జరగబోతున్న విషయాన్ని ఈ సందర్భంగా మంత్రి గుర్తుచేశారు. వ్యవసాయం, ఆహార శుద్ధి రంగాల్లో సాంకేతిక ఉపక్రమణలకు ఈ సంస్థ క్రియాశీలకంగా మద్దతిస్తుందని పేర్కొన్నారు.

# మోడీ అన్యాయ పాలనపై ‘న్యాయ్’ పోరాటం

**మణిపూర్‌లో భారత్ న్యాయ్‌జోడో యాత్రను ప్రారంభించిన రాహుల్**

ఈశాన్యం భగ్గుమంటున్నా కన్నెత్తి చూడని ప్రధాని

మణిపూర్‌లో శాంతిని నెలకొల్పేది కాంగ్రెస్సే: రాహుల్

**తౌబాల్‌లో సభకు భారీగా హాజరైన కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు**

110 జిల్లాల్లో 67 రోజుల పాటు కొనసాగనున్న యాత్ర

**న్యూఢిల్లీ, జనవరి 14:** కేంద్రంలోని భారతీయ జనతాపార్టీకి, ఆపార్టీ సైద్ధాంతిక గురువు ఆర్‌ఎస్‌ఎస్‌కు మణిపూర్‌భారత్‌లో అంతర్భాగంగా కనిపించడంలేదని, అంతర్గత సమస్యలతో రాష్ట్రంలో వందలాదిమంది నిరాశ్రయులు కాగా, లెక్కకుమించిన ప్రజలు మరణించినా ఇప్పటికీ ఆ రాష్ట్రంవైపు ప్రధానిమోడీ కన్నెత్తి చూడలేదని వాయనాడు ఎంపి ఎఐసిసి నాయకుడు రాహుల్ గాంధీ ధ్వజమెత్తారు. ఇంపాల్‌కు దక్షిణాన ఉన్న తౌబాల్‌లో భారత్‌జోడో న్యాయ్ యాత్రనుప్రారంభించిన తర్వాత హాజరయిన కార్యకర్తలు ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. హింసతో అట్టుడికిపోతున్న మణిపూర్‌నుంచే రాహుల్‌గాంధీ ముంబయి వరకూ నిర్వహించతలపెట్టిన భారత్‌జోడోన్యాయ్‌యాత్రను ఆదివారం ప్రారంభించారు. 2004లో తాను రాజకీయాల్లో చేరినప్పటినుంచి కూడా ఇలాంటి పాలనా విధ్వంసాన్ని ఎప్పుడూ చూడలేదని అన్నారు. ప్రధాని మోడీ ఇప్పటికీ మీ కన్నీరు తుడిచేందుకు ఈరాష్ట్రానికి రాలేదని, మీతో చేతులు కలిపి నడిచేందుకు ఆయన సుముఖంగా లేరని అన్నారు. బిజెపి రాజకీయాలవల్లనే మణిపూర్ తనపట్టును కోల్పోతున్నదని ఆయన గుర్తుచేసారు. 2004లో తానురాజకీయాల్లోకి ప్రవేశించిన తర్వాత మొదటిసారిగా ఈప్రాంతానికి వచ్చానని చరిత్రలో మొట్టమొదటిసారిగా ఇక్కడి పాలన యంత్రాంగం కుప్పకూలిందని, వ్యవస్థ పనిచేయడంలేదని ఆరోపించారు. గత ఏడాదిజూన్ 29వ తేదీ తర్వాతమణిపూర్ మణిపూర్‌లా లేదని రాష్ట్రాన్ని తెగలమధ్య చిచ్చుపెట్టి రెండుగా చీల్చారని, విద్వేషాలను రగిల్చారని, లక్షలాది మంది ప్రజలు ఎన్నో కష్టనష్టాలు అనుభవించారన్నారు. తమ కళ్లముందే తమ వారిని హత్యచేయడం చూసిన ప్రజలు ఈ దురాగతాలను ఇప్పటికీ మరువలేకపోతున్నారన్నారు. నరేంద్రమోడీ పదేళ్ల అన్యాయకాలాన్ని ప్రజలకు మరింతగా వివరించి వైఫల్యాలను గుర్తుచేసేందుకే కాంగ్రెస్ పార్టీ తరపున న్యాయ్‌యాత్రను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి మణిపూర్‌ప్రజల బాధలు సంపూర్ణంగా తెలుసునని, తాము మళ్లీ సామరస్యవాతావరణాన్ని తీసుకురాగలమని, శాంతియుత వాతావరణం నెలకొల్పేంతవరకూ పోరాడతామని అన్నారు. మణిపూర్ శాంతిసామరస్యానికి ప్రతీక అని రాహుల్ అన్నారు. మీరు పోగొట్టుకున్న వాతావరణాన్ని మళ్లీ మీకు అందిసానతమని ఆయన హామీ ఇచ్చారు. మణిపూర్‌లో శాంతి, సామరస్య వాతావరణం మళ్లీ నెలకొల్పుతామని హామీ ఇచ్చారు. బిజెపి రాజకీయాలకు మణిపూర్ ఒక నిదర్శనమని అన్నారు. బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్‌కు మణిపూర్ ఒక రాష్ట్రంగా కనిపించడంలేదని, మణిపూర్‌ను కేంద్రంగా చేసుకునిబిజెపి ఆర్‌ఎస్‌ఎస్‌లు విద్వేష రాజకీయాలుచేస్తున్నాయని రాహుల్‌గాంధీ మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోనిర్వహిస్తున్న భారత్‌జోడోన్యాయ్‌యాత్ర దేశంలోని 110 జిల్లాల్లో 6700 కిలోమీటర్లు 67 రోజులమేర కొనసాగిస్తుందని ఆయన అన్నారు. మార్చి 20 లేదా 21వ తేదీ ముంబయిలో యాత్ర ముగుస్తుంది. న్యాయ్‌యాత్రలో పాల్గొనేందుకు మణిపూర్‌చేరుకున్న రాహుల్ గాంధీకి ఇంపాల్ విమానాశ్రయంలో కాంగ్రెస్ మద్దతుదారులు ఘనస్వాగతం పలతికారు. అక్కడినుంచి ఆయన నేరుగా ఖోంగ్‌జోమ్ యుద్ధ స్మారకం వదనదకువెళ్లారు. 1891 ఆంగ్లోమణిపూర్ యుద్ధంలో అమరులైనవారికి నివాళులర్పించారు.ఆ తర్వాత న్యాయ్‌మైదాన్‌కు చేరుకుని అక్కడ ఏర్పాటుచేసినసభలో మాట్లాడారు.



అహ్మదాబాద్‌లోని జగన్నాథ్ ఆలయంలో ఆదివారం మకర సంక్రాంతి సందర్భంగా గోపూజ చేస్తున్న కేంద్ర హోంమంత్రి అమిత్‌షా



పీపుల్స్ ప్లాజాలో పతంగి ఎగురవేస్తున్న కేంద్రమంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి తదితరులు

# రైతుల పంట ఇంటికి చేరే పండుగ సంక్రాంతి

## కేంద్రమంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి

**హైదరాబాద్ (బేగంపేట) జనవరి 14, ప్రభాతవార్త:** రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంట ఇంటికి చేరాక వారు ఆనందంతో చేసుకునే పండుగ సంక్రాంతి అని, కేంద్ర మంత్రి రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు గంగాపురం కిషన్ రెడ్డి అన్నారు. సంక్రాంతి సందర్భంగా నెక్లెస్ రోడ్డు పీపుల్స్ ప్లాజాలో ఆదివారం నిర్వహించిన కైట్ ఫెస్టి వల్‌లో కేంద్రమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన కొద్దిసేపు పతంగిని ఎగుర వేశారు. నేడు ప్రపంచం అంతా సంక్రాంతిని జరుపుకుం టుందని,ఈ సందర్భంగా నిర్వహించే పతంగుల పండుగ చిన్నా పెద్దా తేడా లేకుండా ప్రతి ఒక్కరూ ఎంజాయ్ చేస్తారని అన్నారు.ఈ సందర్భంగా కిషన్ రెడ్డి రాష్ట్ర ప్రజలందరికీ పొంగల్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాజ్యసభ ఎంపీ డాక్టర్ లక్ష్మణ్, ఖైరతాబాద్ మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రా రెడ్డి, మహంకాళి జిల్లా అధ్యక్షులు శ్యాంసుందర్ గౌడ్,గౌతం,సనత్‌నగర్ నియోజకవర్గం పరిధిలోని బీజేపీ కార్పొరేటర్లు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంక్రాంతి ఎఫెక్ట్.. బోసిపోయిన పట్టణాలు

## జనంతో నిండిన పల్లెలు

**ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:** తెలుగు ప్రజలు జరుపుకునే అతిపెద్ద పండుగలలో సంక్రాంతి పండుగ ఒకటి ముచ్చటగా మూడు రోజులు జరుపుకునే సంక్రాంతి పండుగ సంబరాలు పల్లెల్లో ఘనంగా ప్రారంభమయ్యాయి. పట్టణాల నుండి ప్రజలు పల్లెలకు పరుగులు పెట్టారు. దీంతో జనం లేక పట్టణాలు బోసిపోయాయి. నిండుకుండలా పల్లెలు జనంతో కిక్కిరిసాయి. ముచ్చటగా మూడు రోజుల పాటు జరుపుకునే సంక్రాంతి ఆదివారం పల్లెల్లో ప్రారంభం కాగా ఘనంగా భోగి పండుగను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఐలోని మల్లన్న, కొమురెల్లి దేవుళ్లకు పల్లెల్లో ఇంటింటా భోనాలు సమర్పించారు. తెలుగు ఆడపడుచులు ఇంటిముందు ముగ్గులు వేసి, రంగులను నింపి గొబ్బెమ్మలను పెట్టడంతో ప్రతి ఇంటి ముందు రంగు రంగుల ముగ్గులతో పల్లెవాకిళ్లన్నీ రంగులమయమైనాయి. ప్రతి ఇంటా పిండి వంటలతో గుమగుమలాడుతూ ఇంటిల్లిపాది పిల్లా జల్లా సంక్రాంతి పండుగ సంబరాల్లో మునిగి తేలుతున్నారు. ప్రతి గ్రామంలో రాజకీయ పార్టీలు, యువజన సంఘాలు, గ్రామ పంచాయితీల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహిస్తుండగా ఆడపడుచులు తమ నైపుణ్యంతో ముగ్గుపోటీల్లో పాల్గొంటూ సందడి చేస్తున్నారు. ఆదివారం ప్రారంభమైన ఐనవోలు మల్లన్న జాతర, కొమురవెల్లి జాతరలో ప్రజలు తమ మొక్కులు తీర్చుకోవడానికి భారులు తీరారు. ముఖ్యంగా రైతులు పండించిన పంటలు ఇండ్లకు చేరడం ఆడపడుచులు ఇండ్లకు రావడం తెలుగు ఇండ్లలో సాంప్రదాయంగా జరుపుకునే ఈ సంక్రాంతి పండుగ సంబరాలు ప్రతి ఇంట్లో చుట్టాలతో, బంధువులతో పల్లెల్లోని ఇండ్లు కిటకిటలాడుతున్నాయి. కాగా ఈ రోజు సంక్రాంతి పండుగ రేపు కనుమ పండుగతో ముచ్చటగా మూడు రోజులు జరుపుకునే సంక్రాంతి సంబరాలు ముగియ నున్నాయి. ముఖ్యంగా విద్యార్థులు, పిల్లలు పెద్దలు కైట్ ఫెస్టివల్ జరుపుతూ నింగిలో పతంగులను ఎగు రవేస్తూ బంధువులతో జాలీగా గడపడం విశేషం. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలం గాణలో ఈ పండుగను ఘనంగా జరుపుకుంటారు. కోడి పందేలు, ఎద్దుల పోటీలతో లక్షలరూపాయల బెట్టింగ్‌లతో సంబరాలు జరుపుకోవడం విశేషం.

కాగా ఓరుగల్లు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పల్లెల్లో మకర సంక్రాంతి రోజు భోగి పండుగను ఘనంగా ప్రజలు జరుపుకున్నారు.



మకర సంక్రాంతి రోజు భోగి పండుగను ఘనంగా ప్రజలు జరుపుకున్నారు.

భోగి రోజు ఆదివారం కావడంతో మల్లన్న కొమురెల్లి దేవుళ్లకు భోనాలు సమర్పించి ఇంటింటా ఘనంగా భోనాల పండుగ జరుపుకున్నారు.

# చంద్రబాబు క్వాష్ పిటిషన్‌పై రేపు సుప్రీంకోర్టు తీర్పు

**హైదరాబాద్, జనవరి 14, ప్రభాతవార్త:** ముందస్తుగా గవర్నర్ అనుమతి లేకుండా ఎపి ప్రభుత్వం తనపై నమోదు చేసిన స్కిల్ డెవలప్ మెంట్ కేసును కొట్టి వేయాలని తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఎన్ చంద్రబాబు నాయుడు దాఖలు చేసిన పిటిషన్ పై సుప్రీంకోర్టులో వాదనలు ముగిశాయి. ఈ నెల 16 న తీర్పును వెలువరిం చనున్నట్లు జస్టిస్ అనిరుద్ధబోస్ , జస్టిస్ బేలా ఎం త్రివేదితో కూడిన ధర్మాసనం ప్రకటించింది. మాజీ ముఖ్యమంత్రినైన తనను అవినీతి నిరోధక చట్టం సెక్షన్ 17 ఎ కింద గవర్నర్ అనుమతి లేకుండానే తనపై స్కిల్ డెవలప్ మెంట్ కేసు నమోదు చేయడాన్ని కొట్టి వేయాలని చంద్రబాబు ఈ క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. ఫైబర్‌నెట్ కేసులో చంద్రబాబు దాఖలు చేసిన ముందస్తు బెయిల్ కేసు, స్కిల్ డెవలప్ మెంట్ కేసులో చంద్రబాబుకు బెయిల్ మంజూరు చేస్తూ ఎపి హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సవాల్ చేస్తూ ఎపి ప్రభుత్వం దాఖలు చేసిన కేసుల విచారణ ఈ నెల 17,19 తేదీల్లో ఉన్నందున వాటికంటో ముందే సుప్రీంకోర్టు 17ఎపై నిర్ణయాన్ని వెలువరించనుంది.

# బిజెపి ఎమ్మెల్యే రాజాసింగ్‌కు గుర్తుతెలియనివ్యక్తి బెదరింపు కాల్స్

**హైదరాబాద్ (గోషామహాల్), జనవరి 14, ప్రభాతవార్త:** రామ నవమి శోభయాత్ర చేస్తే చంపేస్తా మంటూ గోషామహాల్ నియోజకవర్గం బిజెపి శాసనసభ్యులు టి.రాజాసింగ్‌కు గుర్తు తెలియని వ్యక్తులు బెదిరింపు ఫోన్ కాల్స్ చేశారు. ఫోన్ రిసివ్ చేసుకున్న ఎమ్మెల్యే రాజాసింగ్ ఫోన్‌లో కాదురా దమ్ముంటే నేరుగా రావాలని సవాళ్లు విసిరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు గతంలో కూడా ఇదే తరహాలో బెదిరింపు ఫోన్ కాల్స్ వచ్చినట్లు చెప్పారు. తాను ఎవరికి బెదిరే ప్రసక్తే లేదన్నారు. అంతేకాకుండా అయోధ్యలో ఈ నెల 22వ తేదిన రాముని ప్రాణప్రతిష్ట నేపథ్యంలో గుర్తు తెలియని వ్యక్తి ఫోన్ కాల్స్ చేసి బెదిరి పోతానన్నారు. కాగా శాసనసభ్యులు టి.రాజాసింగ్‌కు బెదిరింపు ఫోన్ కాల్స్‌తో కలకలం రేగింది.

# 779 బిలియన్ యూనిట్లకు పెరిగిన థర్మల్ విద్యుత్

**హైదరాబాద్, జనవరి 14, ప్రభాతవార్త :** దేశంలో బొగ్గు విద్యుత్ ఉత్పత్తి పెరిగింది. ప్రధానంగా దేశీయ బొగ్గు ఆధారంగా తయరయ్యే విద్యుత్ ఉత్పత్తి పెరిగినట్లు కేంద్రం వెల్లడించింది. ప్రస్తుత 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ నుండి నవంబరు నెల వరకూ దేశీ బొగ్గు ఆధారిత విద్యుత్ ఉత్పత్తి 8.38 శాతం పెరిగినట్లు కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ కాలానికి 779.1 బిలియన్ యూనిట్ల మేర విద్యుత్ పెరుగుదల నమోదైంది. ఇది గత ఏడాది ఇదే కాలానికి 718.83 బిలియన్ యూనిట్లుగా ఉంది. వాతావరణ పరిస్థితుల్లో మార్పులు రావడం, ఉష్ణోగ్రతలు పెరగడం, రుతుపవనాల ఆలస్యం కారణంగా విద్యుత్ డిమాండ్ భారీగా పెరిగింది. దీంతో దేశ విద్యుత్ ఉత్పత్తి సమీక్షలో ఉన్న కాలంలో 7.71 శాతం, ఏడాది ప్రాతిపదికన 11.19 శాతం పెరిగిందని మంత్రిత్వ శాఖ అధికారులు వివరించారు. విద్యుత్ డిమాండ్ పెరుగుతున్నప్పటికీ అవసరాలను తీర్చడానికి ఎక్కువగా దేశీ బొగ్గుపై ఆధారపడుతున్నట్లు పేర్కొన్నారు. ఇదే సమయంలో బొగ్గు దిగుమతి గణనీయంగా 44.28 శాతం తగ్గి 15.16 మిలియన్ టన్నులకు చేరుకుంది. దిగుమతి చేసుకున్న బొగ్గుపై ఆధారపడటం తగ్గించి, దేశీయ బొగ్గు సరఫరాను మరింత పెంచడానికి పట్టుదలతో ఉన్నట్లు కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ కార్యదర్శి తెలిపారు.

# ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన ప్రభుత్వ జూనియర్ లెక్చరర్లపై చర్యలు తీసుకోండి

## ఇంటర్ విద్య కమిషనర్‌కు సిఇఒ మెమో

**హైదరాబాద్, జనవరి 14, ప్రభాతవార్త:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అతిక్రమించిన ప్రభుత్వ జూనియర్ లెక్చరర్లపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఇంటర్ విద్య కమిషనర్‌కు మెమో జారీ చేశారు. ఎన్నికల నిబంధనలను అతిక్రమించి బీఆర్ఎస్ పార్టీకి అనుకూలంగా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రభుత్వ జూనియర్ లెక్చరర్లపై చర్యలు తీసుకొని, తమకు తెలియజేయాలని సీఈవో మెమో నంబర్ 11812/ఎలక్షన్స్.ఏ / ఏ1/2023-1 ద్వారా ఇంటర్ విద్య కమిషనర్‌ను ఆదేశించారు. ప్రభుత్వ ఉద్యోగులుగా ఉంటూ నిబంధనలకు విరుద్ధంగా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రభుత్వ జూనియర్ లెక్చరర్లు, ప్రిన్సిపాల్స్ పై చర్యలు తీసుకోవాలని కోరుతూ అడ్వకేట్ నారపాక సురేందర్.. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి(సీఈవో)కి ఫిర్యాదు చేశారు. ఫిర్యాదుకి స్పందించిన సీఈవో ఫిర్యాదుదారుడి ఫిర్యాదు కాపీతోపాటు వివరలను ఇంటర్ విద్య కమిషనర్‌కు పంపించి తీసుకున్న చర్యలను తమ ఆఫీసుకు తెలియజేయాలని కోరారు. జూనియర్ లెక్చరర్ పి నరసింహారెడ్డి, పి మధుసూదన్‌రెడ్డి, నందూరి శ్రీనివాస్, విష్ణువర్ధన్‌రెడ్డి, శ్రీనివాసులు, పాపిరెడ్డి(పీడీ), భగవంత చారి, భీంరెడ్డి(ప్రిన్సిపాల్) నాగరాజు జూనియర్ అసిస్టెంట్ లు బీఆర్ఎస్ అభ్యర్థికి అనుకూలంగా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారని ఫిర్యాదు చేశారు. పిర్యాదు ఆధారంగా చర్యలకు సీఈవో మమో జారీ చేశారు.

# బ్యాంకు ఉద్యోగులకు 15 శాతం పెరగనున్న జీతం!

**హైదరాబాద్, జనవరి 14, ప్రభాతవార్త :** అన్ని ప్రభుత్వ రంగ బ్యాంకులతో పాటు, కొన్ని ప్రైవేటు బ్యాంకు ఉద్యోగులకు 15 శాతం మేర వేతనాలు పెరగనున్నాయి. ఈ మేరకు దీనికి సంబంధించి ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ (ఐబిఎ) ప్రతిపాదించింది. పంజాబ్ నేషనల్ బ్యాంక్ తదితర బ్యాంకులు ఇప్పటికే పెరగనున్న వేతనా కోసం అధిక కేటాయింపులను జరపడాన్ని ప్రారంభించాయి. ఈ బ్యాంకులు వేతనాల నిమిత్తం ప్రత్యేక బడ్జెట్‌ను 10 శాతం మేర పెంచుతూ నిర్ణయించాయి. అలాగే 15 శాతం వేతనం పెరుగుదల కోసం సొమ్మును పక్క పెట్టాయి. కేంద్ర ప్రభుత్వంతో మూడేళ్ల పాటు జరిపిన సుదీర్ఘ చర్చల తర్వాత 2020 సంవత్సరంలో చివరిసారిగ బ్యాంకు ఉద్యోగుల వేతనాలను పెంచారు. మళ్లీ ఇప్పుడు పెంచబోతున్నారు. కాగా 2023-2024 ఆర్థిక సంవత్సరం సెప్టెంబరు త్రైమాసికంలో బ్యాంకులు మంచి లాభాలను ఆర్జించాయి. కరోనా మహమ్మారి సమయంలో రుణదాతలను తిరిగి ట్రాక్‌లోకి తీసుకురావడమే కాకుండా ప్రభుత్వ పథకాలను అమలు చేయడంలో బ్యాంకు ఉద్యోగులు కష్టపడ్డారు. దీనికి తగినట్లుగా ఈ ఏడాది సార్వత్రిక ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో ఆర్థిక శాఖతో వేతనాల పెంపుపై చర్చలు జరుపుతున్నారు. ఈ ఎన్నికలలోపు ఉద్యోగుల వేతనాలు పెంపునకు ఆమోదం లభించే అవకాశం ఉందని బ్యాంకు ఉద్యోగ సంఘాలు ధీమా వ్యక్తం చేస్తున్నాయి.

# బిఆర్ఎస్ పార్టీకి షాక్..

## భూకేటాయింపు రద్దు కోరుతూ హైకోర్టులో పిటిషన్

**హైదరాబాద్, జనవరి 14, ప్రభాతవార్త :** భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) కు కోకాపేటలో భూకేటాయింపులు జరపడాన్ని రద్దు చేయాలని కోరుతూ హైకోర్టులో మరో పిటిషన్ దాఖలైంది. భూకేటాయింపులు రద్దు చేయాలని ఇప్పటికే ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ (ఎఫ్‌జిజి) సంస్థ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరుగుతోంది. తాజాగా న్యాయవాది వెంకటరామారెడ్డి మరో పిటిషన్ వేశారు. రంగారెడ్డి జిల్లా గండిపేట్ మండలం కోకాపేట గ్రామ పంచాయితీ పరిధిలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయానికి సర్వే నంబర్ 239, 240 లలో రూ. కోట్లు విలువైన 11 ఎకరాల భూములను కేటాయింపు ప్రక్రియ పారదర్శకంగా లేదని తన పిటిషన్‌లో వెంకటరామారెడ్డి కోర్టుకు నివేదించారు. మార్కెట్ రేటు ప్రకారం భూమి విలువ రూ. 50 కోట్లకు పైగా ఉందని, కానీ , కేవలం రూ. 3. 41 కోట్లకు మాత్రమే కేటాయించారని విన్నవించారు. దీనివల్ల ప్రభుత్వానికి రూ. కోట్లు నష్టం వస్తోందని నివేదించారు. భూకేటాయింపులను రద్దు చేయాలని అభ్యర్థించారు. మునుపు ఎఫ్‌జిజి సంస్థ దాఖలు చేసిన పిటిషన్‌పై ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది.

# బిసి మహిళలకు స్వర్ణిమ పథకం

## కేంద్రం కీలక నిర్ణయం

**హైదరాబాద్, జనవరి 14, ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం తాజాగా మహిళలకు గుడ్ న్యూస్ చెప్పింది. వెనుకబడిన తరగతులకు చెందిన మహిళల కోసం స్వర్ణిమ అనే కొత్త పథకాన్ని ప్రవేశపెట్టింది. నేషనల్ బ్యాక్‌వర్డ్ క్లాసెస్ ఫైనాన్స్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎన్‌బీసీఎఫ్‌డీసీ) ద్వారా మహిళలకు ఈ పథకాన్ని అమలు చేయనుంది. ఈ పథకం కింద వెనుకబడిన తరగతులకు చెందిన మహిళా వ్యాపార యజమానులు, రైతులు, వీధి వ్యాపారులకు కేంద్ర ప్రభుత్వం టర్మ్ రుణాను అందిస్తుంది. ఈ మహిళలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గరిష్టంగా 2 లక్షల రూపాయల వరకూ రుణాలు ఇవ్వనుంది. కాగా దరఖాస్తుదారు తప్పనిసరిగా మహిళ అయి ఉండాలి. వారి వయస్సు 18 నుండి 55 సంవత్సరాల మధ్య ఉండాలి. అలాగే వార్షిక ఆదాయం 3 లక్షల రూపాయల లోపు ఉండాలని మార్గదర్శకాల్లో కేంద్రం పేర్కొంది.

# గజ్వేల్‌లో ముగిసిన రాష్ట్రస్థాయి కబడ్డీ క్రీడాసంబురం

## పోటీల్లో పాల్గొన్న 33 జిల్లాల జట్లు

## బాలికల విభాగంలో నల్లగొండ.. బాలుర విభాగంలో రంగారెడ్డి జిల్లా జట్ల జయకేతనం

**గజ్వేల్, జనవరి 14, ప్రభాతవార్త:** సిద్దిపేట జిల్లా గజ్వేల్ కేంద్రంగా నిర్వహించిన రాష్ట్ర స్థాయి బాలుర, బాలికల కబడ్డీ క్రీడలు ఆదివారం ఉత్కంఠభరితంగా ముగిశాయి. సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు సంతోష్‌గుప్త ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి కబడ్డీ క్రీడలకు ఆథిద్యం కల్పించగా, రాష్ట్రంలోని 33 జిల్లాల కబడ్డీ క్రీడాకారులు పాల్గొని ప్రతిభ కనబర్చారు. అయితే బాలికల విభాగంలో ప్రతిష్టాత్మకంగా సాగిన పోటీలలో రంగారెడ్డి, నల్లగొండ జిల్లాల జట్లు ఫైనల్‌కు చేరగా ఎట్టకేలకు చక్కటి ప్రతిభ కనబర్చిన నల్లగొండ జిల్లా జట్టు 55 పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచింది. అలాగే బాలుర విభాగంలో నల్లగొండ, రంగారెడ్డి జిల్లాల జట్లు పోటీపడగా హోరా హోరీగా సాగిన పోటీల్లో చివరకు రంగారెడ్డి జిల్లా జట్టు 37 పాయింట్లతో ప్రథమ స్థానం దక్కించుకుంది. మహిళా జట్టులో రన్నరప్‌గా రంగారెడ్డి జట్టు, పురుషుల విభాగంలో రన్నరప్‌గా నల్లగొండ జట్టు నిలిచాయి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ కార్పొరేషన్ చైర్మన్లు వంటేరు ప్రతాప్‌రెడ్డి, ఉప్పల శ్రీనివాస్‌గుప్త, రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి జగదీశ్వర్‌యాదవ్, జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు సంతోష్‌గుప్త, రాష్ట్ర మహిళా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షురాలు రాజ్యలక్ష్మి, కౌన్సిలర్లు ఉప్పల మెట్టయ్యగుప్త, రహీం, శ్యామల మల్లేష్‌యాదవ్, గజ్వేల్ పద్మశాలి సంఘం అధ్యక్షుడు దుర్గాప్రసాద్, లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు నేతి శ్రీనివాస్‌గుప్త, బార్ అసోసియేషన్ నాయకులు పార్థసారథిరాజు తదితరులు పాల్గొన్నారు. అనంతరం అతిథుల చేతులమీదుగా విజేతలకు బహుమతులు అందజేశారు.



రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో గెలుపొందిన నల్లగొండ మహిళా జట్టు

# సైఫ్‌పై సస్పెన్షన్ పొడిగింపు వద్దు

## యాంటీర్యాగింగ్ కమిటీ తీర్మానం రద్దు

## హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు

**హైదరాబాద్, జనవరి 14, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన వరంగల్ కాకతీయ మెడికల్ కళాశాల (కెఎంసి) ఎంబిబిఎస్ పీజీ ఫస్ట్ ఇయర్ విద్యార్థిని డాక్టర్ ధరావత్ ప్రీతి ఆత్మహత్య కేసులో నిందితుడు డాక్టర్ ఎంఎ సైఫ్ అలీ సస్పెన్షన్ పొడిగించరాదని హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు యాంటి ర్యాగింగ్ కమిటి జారీ చేసిన తీర్మానాన్ని ఉన్నత న్యాయస్థానం రద్దుచేసింది. ఈ మేరకు శనివారం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. తనపై ఉన్న సస్పెన్షన్ వేటును పొడిగించాలని యాంటి ర్యాగింగ్ కమిటీ తీర్మానించడాన్ని సవాల్ చేస్తూ సైఫ్ హైకోర్టును ఆశ్రయించారు. సైఫ్ తరపు న్యాయవాది వాదనలు సమర్థిస్తూ న్యాయస్థానం ఈ మేరకు ఉత్తర్వులు ఇచ్చింది. సీనియర్ల వేధింపులు తట్టుకోలేక గత సంవత్సరం ఫిబ్రవరి 22 న వరంగల్ ఎంజిఎం ఆస్పత్రిలో డాక్టర్ ప్రీతి ఆత్మహత్య ప్రయత్నం చేయగా అదే నెల 26 న చికిత్స పొందుతూ మరణించిన విషయం తెలిసిందే.

# అమెరికాలో ఇద్దరు తెలుగు విద్యార్థుల మృతి

## 2 వారాల క్రితమే అమెరికాకు వెళ్లిన వనపర్తి యువకుడు

## మరొకరు శ్రీకాకుళం జిల్లాకు చెందిన యువకుడిగా గుర్తింపు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 14:** ఉన్నత చదువుల కోసం కోటి ఆశలతో అమెరికా విమానం ఎక్కిన ఓ యువకుడు తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయాడు. అమెరికా వెళ్లిన రెండు వారాల్లోనే అనుమానస్పద స్థితిలో చనిపోయాడు. రూమ్‌లో ఆ యువకుడితో పాటు మరో యువకుడి మృతదేహాలను గుర్తించిన పోలీసులు.. ఇండియాలోని తల్లిదండ్రులకు సమాచారం అందజేశారు. బాధిత కుటుంబం వెల్లడించిన వివరాల ప్రకారం. వనపర్తి జిల్లా కేంద్రానికి చెందిన గట్టు వెంకన్నకు ఒక కొడుకు,ఒక కూతురు... డిగ్రీ పూర్తి చేసిన కొడుకు గట్టు దినేశ్ ఎంఎస్ చేయడానికి అమెరికా వెళ్లాడు. 16 రోజుల క్రితం వెంకన్న కుటుంబంతో సహా ఎయిర్‌పోర్టుకు వెళ్లి కొడుకుకు సెండాఫ్ ఇచ్చాడు. ఇంతలోనే దినేశ్ చని పోయాడంటూ అమెరికా పోలీసుల నుంచి సమా చారం అందిందని వెంకన్న చెప్పాడు. దినేశ్ ఉంటున్న రూమ్‌లో ఇద్దరు యువకుల మృతదేహాలను గుర్తిం చామని చెప్పారన్నాడు. తన కొడుకు దినేశ్‌తో పాటు శ్రీకాకుళం జిల్లాకు చెందిన మరో యువకుడు చని పోయాడని ఏం జరిగిందనే విషయం ఇంకా తెలియ లేదని వివరించాడు. యువకుల మరణాలను కారణ మెంటనే విషయం ఇంకా తెలియరాలేదని పోలీసులు చెప్పారన్నాడు. కొడుకు చనిపోయాడని తెలియడంతో గట్టు వెంకన్న కుటుంబంలో విషాదం నెలకొంది.

# సిఎం ఢిల్లీ సబ్‌సర్వెంట్ వ్యాఖ్యల్ని తీవ్రంగా ఖండిస్తున్నాం

## టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లు రవి

**హైదరాబాద్, జనవరి 14, ప్రభాతవార్త :** బిజెపి నాయకుడు ఎన్‌విఎస్‌ఎస్ ప్రభాకర్ సిఎం రేవంత్‌రెడ్డిని ఢిల్లీ సబ్ సర్వెంట్ అంటూ మాట్లాడటం రాజ్యాంగ స్ఫూర్తికి విరు ద్ధం అని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు మల్లు రవి అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ సిఎం రేవంత్‌రెడ్డిపై ఎన్‌విఎస్‌ఎస్ ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని, క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. సిఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీకి తన స్వప్రయోజనాల కోసం వెళ్లడం లేదన్నారు. రాష్ట్రంలో ఉన్న పెండింగ్ పనులను క్లియర్ చేసుకోవడానికి కేంద్రం నుంచి రావాల్సిన నిధులు తెచ్చుకోవడానికి, కేంద్రానికి రాష్ట్రానికి మధ్య ఉన్న సం బంధాలు కొనసాగించడానికి వెళ్తారన్నారు. పది సంవత్సరాల పాటు కెసిఆర్ రాష్ట్రంలో పనులు చేయక, కేంద్రం నుంచి రావాల్సిన నిధులు తేకపోవడంతో సమ స్యలు ఎక్కడికక్కడే ఉన్నాయన్నారు. రాజకీయ లబ్ది కోసం ఇష్టానుసారంగా మాట్లాడటం సరికాదన్నారు.

# 'దళిత బంధు'కు షాక్.. అకౌంట్లలోని రూ.436 కోట్లు ఫ్రీజ్

## లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల స్తంభన

## విత్‌డ్రా చేసుకునే వీలులేని 11,108 మంది

## పెండింగ్‌లో 51 వేల కొత్త దరఖాస్తులు

**హైదరాబాద్, జనవరి 14, ప్రభాతవార్త:** తెలంగాణలో దళిత బంధు లబ్దిదారులకు షాక్ తగిలింది. దళిత బంధు పథకం మంజూరైన లబ్దిదారుల బ్యాంకు ఖాతాలను తాజాగా ప్రభుత్వం ఫ్రీజ్ చేసింది. దళిత బంధు లబ్దిదారుల బ్యాంకు ఖాతాలు స్థంభింప చేయడంతో వాటి అకౌంట్లలో ఉన్న 436.27 కోట్ల రూపాయలకు సంబంధించిన లావాదేవీలన్నీ నిలిచిపోయాయి. ఫలితంగా రాష్ట్ర వ్యాప్తంగా 11,108 మంది లబ్దిదారులు తమ ఖాతాల నుండి ఈ సొమ్మును తీసుకునే పరిస్థితి లేకుండా పోయింది. దీంతో కేసీఆర్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న దళిత బంధు పథకం ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది. మరోపక్క రెండో విడత అమలుకు వచ్చిన దరఖాస్తులను నిలిపివేస్తూ సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటికే యూనిట్లు మంజూరైన వాటికి నిధులు విడుదలతో పాటు, వివిధ యూనిట్ల గ్రౌండ్ నిమిత్తం కొంత మేర నిధులు విడుదల చేయగా, మరి మిగిలిన సొమ్మును విడుదల చేయాల్సి ఉంది. అయితే బ్యాంకుల్లో జమ చేసిన నిధులను స్థంభింప చేయడంతో పాటు, దళిత బంధు కొత్త దరఖాస్తులను తాత్కాలికంగా అధికారులు పక్కన పెట్టారు. దళిత బంధు పథకం రెండో విడతగా రాష్ట్ర వ్యాప్తంగా 51 వేలకు పైగా దరఖాస్తులు వచ్చాయి. అయితే ఇవన్నీ ఇప్పుడు పెండింగ్‌లో పడ్డాయి.

ఇక ఇప్పటికే యూనిట్లు మంజూరై, కొంత నగదు విడుదల చేసిన వారికి మిగిలిన సొమ్ము విడుదల కూడా దాదాపు నిలిచిపోయినట్లయింది. దీంతో ప్రస్తుతం ఈ పథకం అమలు కొనసాగుతుందా లేదా అనేది సందిగ్ధత నెలకొంది. కాగా కేసీఆర్ సర్కార్ హయంలో ప్రారంభించిన దళిత బంధు పథకానికి తొలి విడతగా రాష్ట్ర వ్యాప్తంగా 38,323 కుటుంబాలకు యూనిట్లు మంజూరయ్యాయి. ఇందులో భాగంగా ఒక్కో దళిత కుటుంబానికి వివిధ యూనిట్ల నిమిత్తం అప్పటి ప్రభుత్వం 10 లక్షల రూపాయల చొప్పున నిధులు విడుదల చేసింది. ఈ విధంగా తొలివిడత దళిత బంధు పథకం అమలు కోసం గత ప్రభుత్వం 4,441.8 కోట్ల రూపాయలను వ్యయం చేసింది. ఇక రెండో విడతగా హుజూరాబాద్ నియోజకవర్గాన్ని మినహాయించింది.

మిగిలిన వాటికి ఒక్కో నియోజకవర్గానికి 1,100 మంది చొప్పున రాష్ట్రం మొత్తం మీద 1.30 లక్షల కుటుంబాలకు ఈ పథకాన్ని అలు చేసేందుకు చర్యలు చేపట్టింది. ఈ మేరకు నియోజకవర్గాల్లో దరఖాస్తుల ప్రక్రియను ప్రారంభింగా దాదాపు 51 వేల వరకూ దరఖాస్తులు వచ్చాయి. ఈ దరఖాస్తుల వివరాలన్నింటినీ దళిత బంధు పోర్టల్‌లో అధికారులు అప్‌లోడ్ చేశారు. వీటిలో పైలెట్ ప్రాజెక్టు కింద 400 దరఖాస్తులకు సంబంధించిన లబ్దిదారులను ఎంపిక చేసిన అధికారులు వారందరికీ యూనిట్లు మంజూరు చేశారు.


JM FINANCIAL HOME LOANS

**JM ఫైనాన్షియల్ హోమ్ లోన్స్ లిమిటెడ్**

కార్పొరేట్ ఐడెంటిటీ నంబర్ : U65999MH2016PLC288534

కార్పొరేట్ కార్యాలయం : 3వ అంతస్తు, బిల్డింగ్ B, A-వింగ్, సుప్రీమ్ IT పార్క్, ప్లాట్ నం. 68-E OFF దత్తాపాద రోడ్, బోరివల్లి ఈస్ట్, ముంబై-400 066

**డిమాండ్ ప్రకటన**

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 (రూల్స్) యొక్క రూల్ 3తో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (చట్టం) యొక్క సెక్షన్ 13(2) క్రింద

రూల్స్ యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ మరియు చట్టం క్రింద JM ఫైనాన్షియల్ హోమ్ లోన్స్ లిమిటెడ్ (JMFHLL) యొక్క అధీకృత అధికారి దిగువ సంతకందారు అయినందున చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద దిగువ ఇవ్వబడిన వివరాల ప్రకారం ఆయా నోటీసు తేదీల నుండి 60 రోజులలోగా ఆయా డిమాండు నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించుటకు దిగువ లిస్టెడ్ (ఆబ్లిగేటర్స్ ఒకరు లేదా కలిపి రిఫరు చేయబడును)/చట్టపరమైన వారసు(లు)/చట్టపరమైన ప్రతినిధులు, రుణగ్రహీత(లు)/సహారుణగ్రహీత(లు)/హామీదారులకు పిలుపునిస్తూ దిగువ పేర్కొన్న తేదీలలో ఇప్పటికే వివరమైన డిమాండు నోటీసును జారీ చేసినారు. రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా సదరు నోటీసుల కాపీలు సర్వ్ చేయబడినవి మరియు దిగువ సంతకందారు వద్ద అందుబాటులో ఉండును మరియు సదరు ఆబ్లిగేటర్స్/చట్టపరమైన వారసులు/చట్టపరమైన ప్రతినిధులు, సాధారణ పనివేళల్లో ఏదైనా పని రోజున దిగువ సంతకందారు నుండి ఆయా కాపీలను అవసరమైనచో సేకరించు కొనవచ్చును.

పై విషయమై మరొకసారి సదరు ఆబ్లిగేటర్స్/చట్టపరమైన వారసు(లు)/చట్టపరమైన ప్రతినిధు(లు)కు ఇందుమూలముగా సూచించునది ఏమనగా సదరు ఆబ్లిగేటర్స్ ద్వారా నిర్వహించబడిన ఇతర డాక్యుమెంట్లు/రైటింగ్స్ మరియు రుణ అగ్రిమెంటుతో చదువబడే రియలైజేషన్ లేదా/మరియు చెల్లింపు తేదీ వరకు దిగువ పేర్కొన్న ఆయా తేదీల నుండి దిగువ వివరించిన విధంగా తదుపరి వడ్డీతో పాటు ఆయా వారి పేర్ల ఎదురుగా దిగువ సూచించిన మొత్తం, ఆయా నోటీసుల తేదీ నుండి 60 రోజులలోగా JMFHLL కి చెల్లించవలెను. రుణ చెల్లింపు బకాయి కొరకు సెక్యూరిటీగా, సదరు ఆబ్లిగేటర్స్ ద్వారా JMFHLL కి దిగువ సెక్యూర్డ్ ఆస్తులు తనఖా పెట్టబడినవి.

| రుణ అకౌంట్ నంబరు | రుణగ్రహీత/సహారుణగ్రహీత /హామీదారుల పేరు | రావలసిన బకాయి మొత్తం | 13(2) నోటీసు తేదీ మరియు NPA తేది |
|---|---|---|---|
| HHYD22000019788 AND LHYD22000029085 | 1. శ్రీ ఎస్.మధుకర్ 2. శ్రీమతి ఎస్.రష్మి | రూ.1,11,57,476/- (రూపాయలు ఒక కోటి పదకొండు లక్షల యాభై ఏడు వేల నాలుగు వందల డెబ్బై ఆరు మాత్రమే) జనవరి 8, 2024 నాటికి బకాయి మొత్తం | 13(2) యొక్క తేదీ: 12.01.2024 NPA యొక్క తేది : 04.01.2024 |

**సెక్యూర్డ్ ఆస్తులు/స్థిరాస్తులు/తనఖాపెట్టిన ఆస్తుల వివరణ :**

TS, రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి మండలం, GHMC క్రింద, శేరిలింగంపల్లి గ్రామం యొక్క గుల్ మొహార్ పార్క్ వద్ద వున్న 167 చ.గజాలు లేదా 139.6 చ.మీటర్ల విస్తీర్ణ భూమి సర్వే నం.97లో ప్లాట్ నం. 350పై (G+1 RCC) 1200 చ.అడుగుల బిల్ట్ అప్ ప్రాంతం కలిగిన (PTI No.1119903557) ఇం.నం.6-103/350 యొక్క మొత్తం అదంతా.

రియలైజేషన్ లేదా/మరియు చెల్లింపు తేదీ వరకు సంభవించు ఇన్సిడెంటల్ ఖర్చులు, ధరలు, చార్జీలు వగైరా, పైన పేర్కొన్న తేదీలలో ఆయా డిమాండు నోటీసులలో పేర్కొన్న రేటు వద్ద అదనపు వడ్డీ, తదుపరి వడ్డీతో. పైన తెలిపిన విధంగా JMFHLL కి చెల్లించుటలో సదరు ఆబ్లిగేటర్స్ విఫలమైనచో, అపుడు సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద స్థిరాస్తులు/పై సెక్యూర్డ్‌ఆస్తులపై JMFHLL ప్రొసీడ్‌అగును మరియు పరిణామాలు మరియు ధరలకు అనుగుణంగా సదరు ఆబ్లిగేటరు(లు)/చట్టపరమైన వారసు(లు)/చట్టపరమైన ప్రతినిధు(లు) వర్తించు నిబంధనలను అన్నింటినీ భరించవలసి ఉంటుంది.

JMFHLL యొక్క ముందస్తు లిఖితపూర్వక అనుమతి లేకుండా లేదా అమ్మకం, లీజు రూపంలో పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తి(లు)/స్థిరాస్తి(లు) బదిలీ చేయుటకు సదరు చట్టం క్రింద సదరు ఆబ్లిగేటర్స్/చట్టపరమైన వారసులు/చట్టపరమైన ప్రతినిధులు నిషేధించబడినారు. నిబంధనలు లేదా చట్టం యొక్క ఏర్పాట్లను అతిక్రమించిన లేదా అతిక్రమించే ఏవ్యక్తికి అయినా చట్టం క్రింద ఏర్పాటు చేసిన విధంగా పెనాల్టీ లేదా/మరియు ఇంప్రిజన్‌మెంట్ విధించు అవకాశంకలదు.

ప్రదేశం : హైదరాబాద్

తేదీ : 15-01-2024

సం/- అధీకృత అధికారి

JM ఫైనాన్షియల్ హోమ్ లోన్స్ లిమిటెడ్ తరఫున

వార్త

నీలో ఉన్న శక్తిని నీవు తెలుసుకున్నప్పుడే గమ్యం చేరగలవు. కనుక ముందు నీ గురించి నీవే పరిశోధించుకో.

-రామకృష్ణ పరమహంస


# అనుకూలించని దౌత్యబంధం

అతిపెద్ద ఆర్థికవ్యవస్థ కలిగిన ప్రజాస్వామ్య దేశంగా భాసిల్లుతున్న భారత్ అంటే ఇప్పుడు ఇరుగుపొరుగు దేశాలకే కాదు ద్వీపకల్ప దేశాలకు సైతం అక్కసు పెరిగిపోతోంది. ఈర్ష్య అనుకోవాలో, లేక ఎదిగిపోతున్నదన్న దుగ్ధ అనుకోవాలో తెలియదు కానీ పొరుగుననే ఉన్న పాకిస్థాన్‌నుంచి ఆసియాలోని అగ్రరాజ్యం చైనా దగ్గర్నుంచి అన్నింటికీ కూడా భారత్ కంటిలో నలుసే. తాజాగా భారత ప్రధాని లక్షద్వీప్ పర్యటనపై మాల్దీవుల మంత్రులు నోరుపారేసుకోవడం ఈకోవలోకే వస్తుంది. చిన్న దేశం అయినా ద్వీపకల్పం ప్రత్యేకించి పర్యాటకరంగంపైనే ప్రధాన ఆదాయ వనరుగా కొనసాగుతున్న దేశం. ఒక్క భారత్ నుంచే సాలీనా నాలుగైదు లక్షల మంది పర్యాటకులు వెళుతుంటారు. భారతీయులు పరిశుభ్రత పాటించరని ఆ చిన్న దేశం మంత్రులు చేసిన వ్యాఖ్యలకు వారు భారీ మూల్యమే చెల్లించుకున్నారు. వెంటనే వారిని సస్పెండ్ చేయడం కూడా జరిగింది. ఓపక్క లక్షద్వీప్ అడ్మినిస్ట్రేటర్ సైతం మా ద్వీపంలో మా ప్రధాని పర్యటిస్తే మీకేంటి నొప్పి అని ఘాటుగానే స్పందించినా మాల్దీవులు మాత్రం తన దౌత్యబంధాన్ని తెంచేసుకునే దిశలోనే వెళుతోంది. వాస్తవానికి ఆ దేశంలో గత ఎన్నికల నుంచీ కూడా భారత్‌పై అధికార పార్టీకి గుర్రుగానే ఉంది. ప్రత్యేకించి ఈ దీవుల్లో భారత మిలిటరీ స్థావరాలు సుదీర్ఘకాలం కొనసాగడంపైనే ఆదేశానికి సుతరాము నచ్చడంలేదు. తమ దేశసార్వభౌమ త్వంపై ఇతర దేశాల పెత్తనం ఏమిటని అదే నినాదంతో ప్రస్తుత అధ్యక్షుడు ఎన్నికల్లో గెలిచాడు. ఇండియా ఔట్ అనే నినాదాన్ని మొయిజ్జూ బలంగా ఎన్నికల్లో వినిపించాడు. మాజీ అధ్యక్షుడు ఇబ్రహీమ్ మహ్మద్ సోలేహ్ ఇండియాఫస్ట్ అంటూ నినాదాలిచ్చారు. అధ్యక్షుడుగా వచ్చిన మహ్మద్‌మొయిజ్జు మొదటినుంచీ కూడా భారత్‌కంటే చైనావైపే మొగ్గుచూపిస్తున్నాడు. అధికారంలోకి వచ్చిన మొదటినుంచీ కూడా భారత్ వ్యతిరేక చర్యలకు దిగుతూనే ఉన్నాడు. ఆదేశంలో ఉన్న భారత బలగాలు వెళ్లిపోవాలనే బలంగా చెపుతున్నాడు. ఇక చైనా పరంగా చూస్తే ఈ చిన్న ద్వీపకల్పంలో తన స్థావరాలను పటిష్టం చేసుకోవడం కోసం చైనా తనకు అందుబాటులో ఉన్న అన్ని మార్గాలను సైతం అన్వేషిస్తున్నాడు. తన సతీమణి సాజీదా మహ్మద్‌తో కలిసి ఆయన చైనాకు వెళ్లాడు. ఈ వివాదానికి కేంద్ర బిందువులుగా మారిన ప్రజాప్రతి నిధులు సస్పెండ్ అయినా ఈ వివాదం మాత్రం ఎక్కడా సద్దుమణగలేదు. సరికదా రెండుదేశాల దౌత్యబంధంపై ప్రభావం చూపిస్తోంది. పర్యాటకరంగంపై ప్రభావం చూపించింది. ఎవ్వరూ మాల్దీవులకు వెళ్లవద్దని నెటిజన్లు ప్రత్యేక ఉద్యమంగానే ప్రారంభించారు. అంతేకాకుండా ఈజ్‌మైట్రిప్ వంటి సంస్థలు తమ విమాన బుకింగ్‌లను కూడా నిలిపివేసాయి. ఫలితంగా మాల్దీవుల పర్యాటక ఆదాయం మరింతగా పడిపోయింది. ఇంత జరుగుతున్నా అధ్యక్షుడు మొయిజ్జుకు తెలిసిరాలేదనే చెప్పాలి. చైనాకు వెళ్లి తమ దేశానికి పర్యాటకులను పంపించాలని, మా దేశంలో అన్ని వసతులు కల్పిస్తామంటూ ప్రాధేయపడటం ఆ దేశ సార్వభౌమత్వాన్ని మరొకరి వద్ద తాకట్టుపెట్టినట్లే భావించాలి. అందువల్లనే నష్టనివారణ కోసం మొయిజ్జు దంపతులు ఐదురోజులపాటు అధికారిక పర్యటనకు వెళ్లారు. భారత్ అంటే గిట్టని చైనా సహజంగానే మాల్దీవులను అక్కున చేర్చుకుంది. భారత్‌కు వ్యతిరేకంగా ఏచిన్న అవకాశం లభించినా చైనా వదులుకోదన్న సంగతి తెలిసిందే. పొరుగుననే ఉన్న పాకిస్థాన్‌ను చేర్చుకుంది. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో సైతం పాక్‌కు వెన్నుదన్నుగా నిలుస్తోంది. భారత్ ప్రవేశపెట్టిన ప్రతి తీర్మానానికి మోకాలడ్డుతోంది. ఆర్థిక సంక్షోభంలో ఉన్న శ్రీలంకకు నిధులు ధారాళంగా ఇస్తామని ఎరవేసింది. ఇప్పుడు భారత్‌తో అత్యంత సన్నిహితంగా మెలిగే మాల్దీవులను తనవైపునకు తిప్పుకుంది. దౌత్యపరమైన అంశాల్లోకూడా చైనా జోక్యం ఆదేశం పతనానికి అడ్డంపడుతున్నదని స్పష్టం అవుతోంది. పైకి ఈ మూడుదేశాలమధ్య త్రైపాక్షిక సంబంధాన్ని పెంపొందించాల్సిన అవసరం ఉందని నీతులు చెపుతున్న చైనా భారత్‌పై మాల్దీవుల ప్రజాప్రతినిధులు చేసిన వ్యాఖ్యలను ఇప్పటివరకూ ఖండించలేదు. పైగా ఏదేశ అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకున్నా సహించబోమంటూ హెచ్చరికలు జారీచేసింది. అంతేకాకుండా భారత్‌కు వ్యతిరేకంగా చేయాల్సిన కుట్రలన్నీ చేస్తోంది. చైనా మాల్దీవుల మధ్య ఉన్న సంబంధాలు మరింత మెరుగుపడతాయని, కొత్త శిఖరాలకు చేరతాయంటూ ఆదేశానికి భరోసా కూడా ఇచ్చింది. భారత్‌పై వ్యతిరేకత వెళ్లగక్కిన మాల్దీవుల అధికార పార్టీకి గడ్డుకాలం దాపురిస్తోందన్నది మాత్రం మరిచిపోయింది. ఏకంగా అధ్యక్షుడిని పదవీచ్యుతి చేసేందుకే అక్కడి ప్రతిపక్షాలు నడుంబిగించాయి. మొయిజ్జుపై అవిశ్వాస తీర్మానానికి పిలుపు నిచ్చారు. మాల్దీవుల్లో స్థిరమైన విదేశాంగ విధానం కొనసాగాలంటే మొయిజ్జు గద్దెదిగిపోవాలన్న ఏకైక సందేశంతో ప్రతిపక్షాలు అవిశ్వాసంపై పనిచేస్తున్నాయి. ఆ దేశ పార్లమెంటరీ మైనార్టీ నాయకుడు ఆలీ అజీమ్ కనుసన్నల్లో ఈ అవిశ్వాసం వ్యవహారం నడుస్తోంది. అదే జరిగితే ప్రస్తుత అధ్యక్షుడు మొయిజ్జు తనంత తానుగా రాజీనామా చేయడమే ఆయన గౌరవాన్ని ఇనుమడింప చేసుకున్నట్లవుతుంది. అయితే మొయిజ్జు వ్యవహారశైలి చూస్తే విదేశీ జోక్యంతో అయినా తన పదవిని కాపాడుకోవాలన్న లక్ష్యంతో ఉన్నట్లు కనిపిస్తోంది. మొత్తంగా చూస్తే భారత్‌పై అనవసర వ్యాఖ్యలు చేసి మాల్దీవులు తన కొరివితో తానే తలగోక్కున్నట్లయిందనడం అతిశయోక్తి కాదనిపిస్తోంది.



తెలివిగలవారు ఎప్పుడూ కూడా ఇతరులు వైఫల్యం చెందిన చోట నుంచి విజయాన్ని సాధించడం ప్రారంభిస్తారు.

ఎలిస్టన్



నిరాశా నిస్పృహలకు లోనుకాకుండా ప్రయత్నం కొనసాగిస్తే మనం ఏ పనైనా సాధించగలం.

షేక్స్పియర్

# వ్యవసాయంలో ప్రైవేటు జోక్యాన్ని నివారించాలి

రైతుల వ్యవసాయం సజావుగా సాగాలన్నా, మనదేశ వ్యవసాయ రంగంలో సామ్రాజ్యవాదుల జోక్యాన్ని అరికట్టాలి. విదేశీ బిటి, హైబ్రీడ్ విత్తనాల స్థానంలో దేశీయ విత్తనాలను అభివృద్ధి చేయాలి. అన్నిరకాల పంట ఖర్చులను లెక్కించి దానిపై 50శాతం పెంచి మద్దతు ధర ప్రకటించి, దానికి చట్టబద్ధత కల్పించాలి. ప్రభుత్వ సంస్థలే రైతులనుండి పూర్తిగా ధాన్యం కొనుగోలు చేయాలి. ఎరువుల, విత్తనాల, డీజిల్ సబ్సిడీలు ఎక్కువగా పెంచాలి. 4 శాతానికి రైతుల అవసరం మేరకు బ్యాంకులు రుణాలు ఇవ్వాలి.

బొల్లిముంత సాంబశివరావు

దేశంలో కార్పొరేట్ సంస్థల అధిపతులు ప్రపంచ ధనవంతుల జాబితాలో స్థానం పొందితే, దేశానికి అన్నం పెట్టే రైతులు మాత్రం ఆత్మహత్యల జాబితాలోకి చేరుతున్నారు. ఈ జాబితా నిరంతరం పెరుగుతూ ఉండి ప్రజాతంత్రవాదులు, రైతాంగ ప్రయోజనాలు కోరుకునే మేధావులు, జర్నలిస్టులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఎవరు కాదన్నా ఔనన్నా భారతదేశం వ్యవసాయక దేశం. 68% ప్రజలు ప్రత్యక్షంగా, పరోక్షంగా వ్యవసాయంపై ఆధారపడి ఉన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థలో నేడు కూడా 14.5%వాటా కలిగి ఉంది. 2020 లెక్కల ప్రకారం దేశ మొత్తం కార్మికుల్లో 41.48% వ్యవసాయ కూలీలుగా ఉన్నారు. భారతదేశంలో జరిగిన మొత్తం ఆత్మహత్యల్లో దాదాపు 12% రైతుల ఆత్మహత్యలున్నాయి. దాదాపు 68% మందికి ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి కల్పిస్తున్న దేశ వ్యవసాయరంగం తీవ్ర సంక్షోభంలో కూరుకుపోవడానికి, రైతులు బలవన్మరణాల పాలు కావడానికి కారణమేమిటి? ఆ కారణాలు తెలిసినప్పుడే సంక్షోభ మూలాలు అర్థమౌతాయి. బ్రిటిష్ వలస పాలకుల నుండి అధికారాన్ని చేతులుమార్చుకున్న దేశీయ పాలకులు సామ్రాజ్యవాదుల ప్రయోజనాలకు, విదేశీ గుత్త పెట్టుబడిదారుల ప్రయోజనాలకు అనుకూలమైన విధానాలు అధికార మార్పిడితోనే ప్రారంభించారు. దేశీయ బడాబూర్జువా వర్గం సామ్రాజ్యవాదానికి దళారీ వర్గంగా వలసపాలన దగ్గర నుంచి నేటి వరకు పనిచేస్తూనే ఉంది. దేశానికి వెన్నెముకగా ఉన్న వ్యవసాయ రంగాన్ని దేశీయ ప్రయోజనాలకు అనుగుణంగా రూపొందించటానికి వ్యవసాయ శాస్త్రవేత్తలు ప్రణాళికలురూపొందించుకునే ప్రయత్నాలు ప్రారంభించారు. 1951 సెప్టెంబర్ 27న వ్యవసాయ శాఖ నిర్వహించిన సదస్సులో దేశంలోని భూములు, పంటలు, వాతావరణాలను పరిగణలోకి తీసుకుని భారతీయ వ్యవసాయాన్ని పునరుజ్జీవింప చేయటానికి కార్యక్రమం రూపొందించారు. ప్రతిగ్రామంలోని ప్రతి సెకను పరిగణలోకి తీసుకోవటం అత్యంత అవసరమనిగుర్తించారు. భారత దళారీపాలకులు అలాంటి విధానాలు అమలు జరపకుండా సామ్రాజ్యవాదులు ముఖ్యంగా అమెరికా సామ్రాజ్యవాదులు ప్రయోజనాలకు అనుకూలమైన విధానాలు ప్రవేశపెట్టారు. అమెరికా నమూనా వ్యవసాయాన్ని భారతదేశంలో ప్రవేశపెట్టటానికి అమెరికా ఫౌండేషన్లు, అమెరికా ప్రభుత్వం, ప్రపంచ బ్యాంకు ముఖ్యపాత్రను నిర్వహించాయి. వ్యవసాయ విస్తరణలోనూ 1952నుండి ఫోర్డ్ ఫౌండేషన్ పని చేసింది. భారత వ్యవసాయానికి సరికొత్త రూపం ఇవ్వటానికి 1953 నుండి రాక్ ఫెల్లర్ ఫౌండేషన్ పనిచేసింది. 1905లో ఏర్పడిన భారత వ్యవసాయ పరిశోధనాసంస్థను 1958లో పునరుద్ధరించారు. భారతీయులను అమెరికన్ సంస్థలకు పంపించటానికి కావాల్సిన ఆర్థిక సహాయాన్ని రాక్ ఫెల్లర్ సంస్థ అందజేసింది. ఇలా వెళ్లిన వారు అమెరికా వ్యవసాయం విధానాలను ప్రచారం చేయాలి. మూడవ ప్రపంచ దేశాలకు చెందిన రైతులు, శాస్త్రవేత్తలు అవమానించారు. ఆ విధంగా భారత వ్యవసాయ రంగంపై అమెరికా ఆధిపత్యానికి పునాదులు పడ్డాయి. భారత పాలకులు కూడా దేశంలోని వివిధ ప్రాంతాల వాతావరణ పరిస్థితులకు అనుగుణమైన విత్తనాలు అభివృద్ధి చేసి ఆహార ఉత్పత్తుల్లో స్వయం సమృద్ధి సాధించేందుకు రైతులను ప్రోత్సహించే విధానాలు చేపట్టలేదు. అమెరికా నుండి ఆహార ధాన్యాల దిగుమతికి ప్రాధాన్యత ఇచ్చారు. దానిపై ఆహార ధాన్యాలకు ఆధారపడ్డారు. ఫలితంగా దేశం తీవ్ర ఆహార కొరతను ఎదుర్కొంది. దాని నుండి బయటపడటానికి పిఎల్ ఒప్పందం ద్వారా అమెరికా నుండి గోధుమలను దిగుమతి చేసుకున్నారు. తమ కంపెనీల విత్తనాల, ఎరువుల, పురుగుల మందుల వ్యాపారం కోసం ప్రపంచ బ్యాంక్ ద్వారా అధిక దిగుబడులు సాధించేందుకు హరిత విప్లవం ప్రారంభించామని భారత ప్రభుత్వంపై అమెరికా వత్తిడి చేయించింది. 1967-68 అధికారికంగా భారత దేశం హరిత విప్లవాన్ని ప్రారంభించారు. విదేశాల



నుంచి హైబ్రీడ్ విత్తనాలు, ఎరువులు, తెగుళ్ల నివారణకు పురుగు మందులు దిగుమతి అయ్యాయి. హరిత విప్లవానికి ముందు వ్యవసాయోత్పత్తులు అంత తక్కువగా ఏమీ లేవు. హరిత విప్లవంలో ప్రవేశించిన విత్తనాల వలన ఉత్పత్తులు విపరీతంగా పెరిగిందీ లేదు. హరిత విప్లవం ద్వారా కొద్ది దిగుబడి పెరిగినా, అంతకన్నా ఎక్కువగా పంట ఖర్చులు పెరిగాయి. దేశీయ విత్తనాల అభివృద్ధి ఆగిపోయింది. రసాయనిక ఎరువుల వాడకంతో భూమి గుల్లబారి సారం కోల్పోయింది. రసాయనిక ఎరువులు వాడందే దిగుబడి రాని పరిస్థితి ఉత్పన్నమైన దేశంలో విదేశీకంపెనీల విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల వ్యాపారం, లాభాలు మాత్రం విపరీతంగా పెరిగింది. పాలకులు విధానాలతోపాటు, బహుళ జాతి సంస్థలు వ్యవసాయ రంగంలో చొరబడటం వలన సేద్యపు ఖర్చులు విపరీతంగా పెరిగాయి. 1952లో దేశంలోఎకరా సేద్యపు ఖర్చు 56రూపాయలు అయితే నేడు 40వేలకు పెరిగింది. సేద్యపు ఖర్చులకు అనుగుణంగా పంటలకు ధరలు లభించకపోవటం, ప్రభుత్వమద్దతు ధరలు రైతులప్రయోజనాలను విస్మరించటంవల్ల రైతాంగం అప్పుల పాలై బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. 2014ఎన్నికల ప్రచారంలో మోడీ రైతుల గురించి అన్నమాటలు గమనిద్దాం. మన రైతులను ఉచ్చులోకి నెట్టగూడదు. రైతులు భారీ రుణాలు తీసుకోగూడదు. షావుకారు తలుపులు తట్టాల్సిన అవసరం లేదు. రైతుల రుణాలు రద్దుచేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై లేదా? రైతుల పరిస్థితి మెరుగుపడితే, వారికే కాకుండా పొలాల్లో పని చేసే చాలామందికి ఉపాధిఇస్తుంది. ఎన్‌డీఏ కూటమి అధికారంలోకి వస్తే ఇవన్నీ జరుగుతాయని అన్నారు. అధికారంలోకి వచ్చినతర్వాత రైతుల ఆదాయం 2022 నాటికి రెట్టింపు చేస్తానని చెప్పిన మోడీ, అందుకు చర్యలు తీసుకోలేదు. దేశంలో రైతులపై సగటు రుణభారం లక్షపైగా ఉంది. రుణమాఫీ దేశానికి నష్టం అన్నాడు. రైతులు బడా వ్యాపారుల చేతుల్లో పెట్టే విధంగా మూడు వ్యవసాయ చట్టాలు చేశాడు. వాటిని రైతాంగం వీరోచితంగా తిప్పికొట్టారు. పాలకుల విధానాల వలన అప్పుల ఊబిలో కూరుకుపోయిన రైతులబలవన్మరణాలు నిరంతరం పెరుగుతూనే ఉన్నాయి. మోడీ పాలనలో ఇంకా ఎక్కువయ్యాయి. నేషనల్ క్రైమ్ రికార్డుల బ్యూరో, భారత హోంమంత్రిత్వశాఖ కార్యాలయం 1950నుండి ఆత్మహత్యల గణాంకాలను నివేదికగా సేకరించి ప్రచురిస్తున్నది. వీటి లెక్కల్లో వెలుగులోకి రానివి చాలా ఉంటాయి. నేషనల్ క్రైమ్ రికార్డులబ్యూరో ప్రకారం 1995-2014 మధ్య2,96,438 మంది రైతులు బలవన్మరణాలకు గురైనారు. అత్యధికంగా మహారాష్ట్రలో 60,750 మంది రైతులు ఈ జాబితాలో ఉన్నారు. 2010-11లో 15,964మంది రైతులుబలవన్మరణాలకు గురైనారు. 2001 నుండి ప్రతి సంవత్సరం 15వేలమంది రైతులు బలవన్మరణాల పాలైయ్యారు. ఆత్మహత్యలు చేసుకున్నవారిలో ఎక్కువ మంది 30నుండి 59 సంవత్సరాల మధ్యవయస్సు గలవారే. ఆత్మహత్యలకు అత్యంత ప్రభావంతమైన రాష్ట్రాలు మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, సరళీకరణ తర్వాత30సంవత్సరాల్లో 3లక్షల,50వేల మంది రైతులు బలవన్మరణాల పాలై మొత్తం లక్షా, 474 మంది రైతులు ప్రాణాలు కోల్పోయారు. ఇప్పటివరకు దేశం మొత్తం మీద 33లక్షల మంది రైతులు ప్రాణాలు కోల్పోయారు. విత్తనాల, ఎరువుల, పురుగుమందుల, డీజిల్ ధరలు పెంచి సేద్యపు ఖర్చులు విపరీతంగా పెరిగేలా చేసి సేద్యం దండగ అన్న అభిప్రాయం వారిలో కలిగేలాచేసి, వారి భూములను కార్పొరేట్, కాంట్రాక్ట్ సేద్యానికి అప్పగించటం లేదా అమ్మివేసే పరిస్థితులు కల్పిస్తున్నది. మూడు రైతాంగ వ్యతిరేక చట్టాలు కూడా అందులోభాగమే. భారత దేశంలో రైతాంగం ఆత్మహత్యలకు కారణాలపై నిపుణులుచెబుతున్న విషయాలు ఇలా ఉన్నాయి. ఉత్సా పట్నాయక్, జయంతి ఘోష్, ప్రభాత్ పట్నాయక్ వంటి ఆర్థిక వేత్తలు ప్రైవేటీకరణ, సరళీకరణ, ప్రపంచీకరణకు అనుగుణమైన ఆర్థిక విధానంలో మార్పులే రైతుల ఆత్మహత్యలకు కారణమని చెబుతున్నారు. అనేక మంది సామాజిక కార్యకర్తలు సమూహాలు, అధ్యయనాలు ఖరీదైన జన్యపరంగా మార్పుచెందిన పంటలు రైతుల బలవన్మరణాల మధ్య ఉన్న సంబంధాన్ని పేర్కొన్నాయి. బీటీ విత్తనాలు, సాధారణ విత్తనాలకంటే ఖరీదు రెండురెట్లు ఎక్కువ. అధిక ఖర్చుల కారణంగా ప్రైవేట్ వడ్డీ వ్యాపారుల నుంచి అధిక వడ్డీలకు పెద్ద మొత్తంలో రుణాలు తీసుకోవటం రైతుల మరణాలకు కారణాలని చెబుతున్నాయి. దేశంలో రైతుల బలవన్మరణాలు ఆగాలన్నా, రైతుల వ్యవసాయం సజావుగా సాగాలన్నా, మనదేశ వ్యవసాయ రంగంలోసామ్రాజ్యవాదుల జోక్యాన్ని అరికట్టాలి. విదేశీ బిటి, హైబ్రీడ్ విత్తనాల స్థానంలో దేశీయ విత్తనాలను అభివృద్ధి చేయాలి. అన్నిరకాల పంట ఖర్చులను లెక్కించి దానిపై 50శాతం పెంచి మద్దతు ధర ప్రకటించి దానికి చట్టబద్ధత కల్పించాలి. ప్రభుత్వ సంస్థలే రైతులనుండి పూర్తిగా ధాన్యం కొనుగోలు చేయాలి. ఎరువుల, విత్తనాల, డీజిల్ సబ్సిడీలు ఎక్కువగా పెంచాలి. 4 శాతానికి రైతుల అవసరం మేరకు బ్యాంకులు రుణాలు ఇవ్వాలి. ●

# ఆన్‌లైన్ ఆటలతో జీవితాలు బలి!

మోటె చిరంజీవి

ఈజీ మనీ కోసం అలవాటు పడినటువంటి చాలామంది యువతీ యువకులు ఆన్‌లైన్‌లో ఆటలుఆడి తమ ప్రాణాల మీదికి తెచ్చుకుంటున్నారు. సరదాగా ఆడటం మొదలుపెట్టి, ఆ ఆటలకు బానిసై, పెయిడ్ గేమ్స్, బెట్టింగ్ గేమ్స్ ఆడి దాచుకున్న డబ్బులను కోల్పోయి అప్పుల ఊబిలో చిక్కుకుపోయి, అప్పులు కట్టలేక తమప్రాణాలను బలి తీసుకుంటున్నారు. అప్పుల పాలైనటువంటి వారు తిరిగి కట్టలేక ఇంట్లో వాళ్లకు చెప్పలేక, తమప్రాణాలు తీసుకుంటున్నారు. ఇంకొందరైతే అప్పులు తీర్చేందుకు దొంగలుగా, చైన్స్ స్నాచర్లుగా సైబర్ నేరగాళ్లుగా మారుతున్నారు. డబ్బులకోసం ఇంట్లో వారిని చంపడానికి కూడా వెనుకాడడం లేదు. బంధాలు బంధుత్వాలను కూడా ఆదమరచి ప్రాణాలను తీస్తున్నారు. ఈ పెయిడ్ గేమ్స్, ఆన్‌లైన్ గేమ్స్ బారినపడి నేటి యువత తన భవిష్యత్తును నాశనం చేసుకుంటుంది. ఇందులో ఎక్కువగా 20నుండి35 సంవత్సరాల వయస్కులు ఎక్కువగా ఉండడం అందరినీ ఆందోళన కలిగించే విషయం. ఈజీ మనీ కోసం అలవాటు పడినటువంటి వారు ఇంటర్నెట్‌లో లేదా స్మార్ట్‌ఫోన్‌లో ఆన్‌లైన్ గేమ్‌లను వెతికి అందులోని రమ్మీ, ఐపిఎల్ బెట్టింగ్, ఫ్రీ మనీ ఎర్నింగ్ యాప్స్ అని ఎన్నో యాప్‌లను ఉపయోగిస్తూ ఆన్‌లైన్‌లో సరదాగా మొదలుపెట్టిన ఆటలు, చివరికి వాటికి అలవాటుపడి జీవితాన్ని బలితీసుకునే దిశగా వెళ్తున్నారు. కొందరికి అవి ఆన్‌లైన్‌గేమ్స్ అని, క్రికెట్ బెట్టింగ్ అని తెలియకుండానే ఆ ఊబిలో చిక్కుకొనిపోతున్నారు. కరోనా సమయంలో పిల్లలకు ఆన్‌లైన్ క్లాసులు జరిగేవి. అలాంటి సమయంలో పాఠశాల విద్యార్థులు మొదలుకొని కళాశాలలో చదువుకునేటువంటి యువతీ యువకులు, నిరుద్యోగులు, ఉద్యోగ ఉపాధి లేనివారు ఈజీగా డబ్బులుసంపాదించాలనే యావతో ఆన్‌లైన్ ఆటలకు ఆడిక్ట్‌అయ్యి, వాటిపై ఇంట్రెస్ట్‌చూపి, డబ్బులు డిపాజిట్ చేసి గేమ్‌ఆడితే సంపాదించవచ్చు అన్నఆశలతో అప్పులుచేసి, అప్పుల ఊబిలో చిక్కుకొని కష్టపడి సంపాదించిన దాన్నంతా కూడా పోగొట్టుకుంటున్నారు. బెట్టింగులను ఆర్గనైజ్ చేసే వాళ్లు మొదట్లో కావాలనే కొంతడబ్బును యూజర్లు గెలుచుకునేలా చేశారు. దీంతో ఉత్సాహంగా మరింత సొమ్ము తెచ్చి గేమ్స్ ఆడుతూ బెట్టింగ్ కడుతుంటారు. డబ్బులు పోగొట్టుకున్న మళ్లీ రాకపోతాయని ప్రయత్నిస్తుంటారు. ఇలా నిండా మునిగిపోతుంటారు. కొద్దిరోజులుగా రాష్ట్రంలో చాలా మంది యువత ఇలాగే నష్టపోయారు. ఆన్‌లైన్ గేమింగ్ కంపెనీలు వివిధ రకాల యాప్‌లు, వెబ్‌సైట్‌ల ద్వారా బిజినెస్ చేస్తున్నాయి. ఇప్పుడు గూగుల్, పేటిఎం, ఫోన్‌పేలో ద్వారా కూడా ఈ ఆటలను అందుబాటులోకి తీసుకొచ్చాయి. కొన్ని సంస్థలు పెయిడ్ గేమ్స్ ద్వారా గేమర్స్‌కి మనీఇస్తున్నాయి. ఆన్‌లైన్ రమ్మీవంటి గేమ్‌లకు రూ.50నుంచి కూడా డబ్బు పెట్టే చాన్స్ ఉంటుంది. ముందు కొంత అమౌంట్ గేమ్‌ఆడేవారి అకౌంట్‌లోకి వస్తుంది. దీంతోపాటు గేమ్‌లకు రివార్డ్స్ ఇస్తూ ఆకర్షిస్తుంటారు. టి20లు వన్డేలు, ఐపిఎల్, ఆఖరికి టెస్ట్‌మ్యాచ్లు, ప్రోకబడ్డీ, రమ్మీ, పేకాట, వీడియో గేమ్స్ ఇలా ఆన్‌లైన్ మోసానికి బలవుతూ ఉన్నారు. మొదట్లో రూపాయల్లో ఆశపెట్టి వందల్లో లాభాలు చూపి, తర్వాత వేలల్లో ఆశపెట్టి లక్షలుదోచేస్తున్నారు. నేటి యువతీ యువకులు పలురకాల ఆటలపై ప్రజల్లో ఉన్నమోజును క్యాష్ చేసుకునేందుకు నకిలీ యాప్‌లను సృష్టించి, వాటిద్వారా కూడా సులువుగా డబ్బులు సంపాదిస్తున్నారు ఈ బెట్టింగ్ ఆన్‌లైన్ గేమ్‌ల ద్వారా. ఇంకా కొన్ని యాప్‌లను గనుక చూస్తే ఇంకా ముందుకు వెళ్లివారే రుణాలుఇస్తూ మళ్లీ డబ్బులు కట్టించి అదే గేమ్‌కు బానిసగా కూడా చేస్తున్నారు. స్మార్ట్‌ఫోన్లు రాకముందు ప్రశాంతమైన జీవితం గడిపినటువంటి వారు స్మార్ట్‌ఫోన్లు వచ్చిన తర్వాత జీవితాలను బలి తీసుకుంటున్నారు. ●

# వర్సిటీల్లో ఎంఫిల్ కోర్సు రద్దు సబబేనా?

డాక్టర్.కోలాహలం రామ్ కిషోర్

ఈ అకాడమిక్ ఇయర్‌లో మన దేశ విశ్వవిద్యాలయాల్లో ఎంఫిల్ కోర్సులో చేరాలని ఉత్సాహపడుతున్నవిద్యార్థుల అభిలాషను నిరుత్సాహపరుస్తూ గతనవంబర్ 2022న యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ ఆ కోర్సును రద్దు చేసినట్లు చేసినప్రకటన వారిని తీవ్రనిరాశకు గురిచేసింది. అయితే దశాబ్దాలుగా కొనసాగుతున్న ఈఎంఫిల్ కోర్సు ఎందుకు రద్దు చేశారో కారణాలను మాత్రం యూజీసీ ప్రకటించలేదు. ఒక కోర్సును కొనసాగించాలా? తిరస్కరించాలా? దాని స్థానంలో మరో నూతన కోర్సును ప్రవేశపెట్టాలా అనే విషయంలో అంతిమనిర్ణయం తీసుకొనే అధికారం యూజీసీకి ఉంది. దానిని ఎవరూ ప్రశ్నించటం లేదు. అయితే ఒక కోర్సును ప్రారంభించటానికి లేదా అర్థాంతరంగా రద్దు చేయటానికి సహేతుక కారణాలను వెల్లడించడం విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటుంది. ఎంఫిల్ అనేది పోస్ట్ గ్రాడ్యుయేషన్ తర్వాత పరిశోధన కోసం చేసే షార్ట్‌టరమ్ కోర్సు. ఇది పోస్ట్ గ్రాడ్యుయేషన్‌కు డాక్టోరల్ కోర్సుల మధ్య ఉన్నటువంటి మిడ్‌వే కోర్సు. పీహెచ్‌డీ అనేది దీర్ఘకాలిక పరిశోధన కోర్సు. ఇది సైన్స్ సబ్జెక్టులలో దాదాపు నాలుగు సంవత్సరాల వరకు కాలపరిమితి ఉంటుంది. (అవసరమైతే రీసెర్చ్ సూపర్‌వైజర్ అనుమతితో కాలపరిమితి యూనివర్సిటీ పొడిగిస్తుంది. అలాగే ఫీల్డ్ డేటాకలెక్షన్‌పై ఆధారపడిన ఆర్ట్స్, సోషల్ సైన్స్, హ్యుమానిటీస్ సబ్జెక్టులకు 4-5 సంవత్సరాలకు మించి కాలపరిమితి ఉంటుంది. పిహెచ్‌డీ వంటి దీర్ఘకాలిక కోర్సును కొనసాగించలేని వారు కేవలం మూడు సెమిస్టర్‌ల వరకు మాత్రమే ఉండే ఎంఫిల్‌ని రీసెర్చ్ స్కాలర్లు ఎంచుకోవచ్చు. గతంలో యం.లిట్ కోర్సు పోస్ట్‌గ్రాడ్యుయేషన్ తర్వాత అనేక విశ్వవిద్యాలయంలో ఉనికిలో ఉండేవి. కానీ, 1970లలో, ఈ కోర్సుకు బదులు కొత్తగా ఎంఫిల్‌తో దానిని భర్తీ చేశారు. ఆవిధంగా పరిశోధన ద్వారా పేరుమాత్రమే ఎంఫిల్ డిగ్రీకి మార్చబడింది. తత్వశాస్త్రం సాహిత్యంతో సహా అనేక రంగాలకు కలిగి ఉన్నందున ఇది మాస్టర్ ఆఫ్ లిటరేచర్ కాదు, పిహెచ్‌డిలోవలె మాస్టఆఫ్ ఫిలాసఫీ చేపట్టాలనుకుంటే ఎంఫిల్ వంటి షార్ట్‌డ్యూరేషన్ కోర్సును ఎంచుకుంటారు. యూనివర్సిటీలు, ఐఐటీలు, ఐఐఎంలు, ఇతర జాతీయ పరిశోధనా సంస్థలో టీచింగ్/పరిశోధనా పొజిషన్‌లను స్వీకరించడానికి, పీహెచ్‌డీ అవసరం. అయితే, ఇటీవల కాలంలో యూజీసీ ఏదైనా అండర్ గ్రాడ్యుయేట్ కళాశాలల్లో ఫ్యాకల్టీగా పనిచేయటానికి ప్రవేశస్థాయిలో పీహెచ్‌డీ అర్హత తప్పనిసరి కాదని యూజీసీ తెలిపింది. నిజానికి టీచింగ్, రీసెర్చ్, అనేవి ఒకే నాణేనికి ఉండే రెండు పార్శ్వాలు వంటివి. టీచింగ్ ప్రొఫెషన్‌లో పనిచేసే ప్రతిఒక్కరికీ చక్కటి బోధనా




నైపుణ్యాలతోపాటు పరిశోధనా దృక్పథం ఉండటం అవసరం. ఇవి రెండూ పరస్పర ఆధారితాలు. పోషకాలు కూడా. వీటిని విడివిడిగాచూడలేం. ఇంటర్మీడియట్ స్థాయిలోబోధించే లెక్చరర్లకు మాస్టర్ ఆఫ్ ఎడ్యుకేషన్ చాలావరకు ఉపయోగపడుతుంది. ఎందుకంటే ఇంటర్ విద్యార్థులు 15-16 సంవత్సరాల టీన్ ఏజ్‌లో ప్రవేశిస్తారు. ఆ వయసులోని వారి మానసికస్థితి భిన్నంగా ఉంటుంది. మలుపు తిప్పే పరిస్థితి ఉంటుంది. కనుక వారికి బోధించటానికి జూనియర్ కాలేజీల్లో పనిచేసే జూనియర్ లెక్చరర్లకు ఎడ్యుకేషన్ సైకాలజీలో శిక్షణ పొందటం అవసరం. కానీ ఇంటర్మీడియట్ బోర్డ్ ఆ నిబంధన విధించలేదు. ఇక అండర్ గ్రాడ్యుయేట్ కోర్సుల్లో వందశాతం బోధనే ఉంటుంది. పరిశోధనా అవకాశాలు, వనరులు, వసతులు ఉండవు. కనుక వారికి పీజీతోపాటు పరిశోధనా దృక్పథం కోసం ఎం.పిల్ డిగ్రీ ఉంటే సరిపోతుంది. ఇవి మైనర్, మేజర్ రీసెర్చ్‌లను పూర్తి చేయటానికి అధ్యాపకులకు ఉపయోగపడతాయి. యూనివర్సిటీ సర్వీసులలోకి వెళ్లదలచిన వారికి పి.హెచ్.డీ తప్పనిసరిగా అవసరం అవుతుంది. అక్కడ పీజీ విద్యార్థులకు బోధనతోపాటు పరిశోధనా నైపుణ్యాలు అలవాటుకావాలి. అంతేకాకుండా యూనివర్సిటీలుపీహెచ్‌డీ కోర్సులతోపాటు అనేకవిషయాల్లోరిసెర్చ్ ప్రాజెక్టులనుకూడా అనుబంధంగా చేపడతాయి. యూనివర్సిటీలు ప్రధానంగా పరిశోధనా కేంద్రాలుగా ఉంటాయి. ఏదైమైనా, పరిశోధన అనేది ఇప్పటివరకుఅన్వేషించని అంశాన్ని ఎంచుకున్న సరికొత్త విషయం. దాన్ని క్రమబద్ధమైన విచారణచేసి, పరిశోధనతో కొత్త జ్ఞానాన్ని వెలికితీయడం కావచ్చు లేదా ఇప్పటికే ఉన్న జ్ఞానావిష్కరణ ఈసమాజానికి భౌగోళిక సరిహద్దులు లేని మానవ కళ్యాణానికి తోడ్పడాలి. బోధనకోసం పరిశోధన అనేక స్వాభావిక ప్రయోజనాలను అందిస్తుంది. పరిశోధన తనంతట తానుగా నిలబడగలిగినప్పటికీ, బోధనకు పరిశోధనతో విలువను నూతనంగా జోడిస్తుంది. పరిశోధనా డిగ్రీని కలిగి ఉన్న ఉపాధ్యాయుడు తన బోధనకు క్లిష్టమైన, విశ్లేషణాత్మక విధానాన్ని అభివృద్ధి చేస్తాడు. అతడు విద్యార్థులలో హేతుబద్ధత, ప్రశ్నించేవైఖరిని పెంపొందించగలగుతాడు. విద్య ఉద్దేశ్యం దాని సంపూర్ణతలోజ్ఞానాన్ని పొందటం. పరిశోధనా బోధనను అత్యంత ప్రభావవంతమైన మార్గంలో భర్తీచేస్తుంది. విశ్వవిద్యాలయాలు, జాతీయఉన్నత విద్యాసంస్థలో అధ్యాపకులుగా పరిశోధకులకు ప్రాధాన్యత ఇవ్వడానికి ఇది కారణం. ఎంఫిల్‌అవశ్యకత పీహెచ్‌డీ వంటి పరిశోధనా కోర్సులకు ఎక్కువ సమయం పడుతుందికాబట్టి, కాలేజీ స్థాయిలో టీచింగ్ పొజిషన్‌లను చేపట్టాలనే ఆసక్తి ఉన్నవారు ఎంఫిల్‌వంటి సంక్షిప్తకోర్సుతో బాగా రాణించగలుతారు. గతంలో విద్యానిపుణుల తమ విజ్ఞతతో ఎంఫిల్ కోర్సును రూపొందించారు. విదేశాల విశ్వవిద్యాలయాలు సైతంఎంఫిల్‌ను ఇప్పటికీ కొనసాగిస్తున్నాయి. ఎంఫిల్ కోర్సులో పరిశోధన మూలాధార సూత్రాలు పరిశోధకుడికి అందించబడతాయి. పరిశోధన సాధారణ సూత్రాలు ప్రతిబ్రాంచ్‌కు సాధారణం. ఇది ఎంఫిల్ కోర్సు కళాశాల స్థాయిలో కాబోయే ఉపాధ్యాయుడు సమర్థవంతమైన ఉపన్యాసకుడిగా రాణించటానికి తగినంత సమాచారం అందిస్తుంది. ●

# ప్రజావాక్కు



## హోమియోవైద్యంపై అవగాహన అవసరం

ఒకప్పుడు హోమియో వైద్యం చాలా చౌకగా లభించేది. ఇప్పుడు కార్పొరేట్ స్థాయికి వెళ్లింది. ప్రభుత్వాలు హోమియో ఆస్పత్రులు స్థాపించాలి. ఉచితంగా మందులు ఇవ్వాలి. సాధారణంగా ఇంగ్లీషు వైద్యంలో వ్యాధి తగ్గకపోతే, ప్రజలుహోమియో వైద్యాన్ని అనుసరిస్తారు. చాలా మొండి వ్యాధులు హోమియో వైద్యంతో చికిత్స చేయడం జరిగింది. కనుక ప్రతీజిల్లాలోనూ హోమియో ఆస్పత్రి తెరవాలి. హోమియో డాక్టర్లని నియమించాలి. ప్రైవేట్ హోమియో వైద్యానికివేలల్లో ఖర్చుఅవుతోంది. కెజిహెచ్‌లో హోమియో విభాగం ఉన్నప్పటికీని ఆశించినవిధంగా పని చేయడంలేదు. హోమియో వైద్యం చాలానెమ్మదిగా పనిచేస్తుందని చాలామంది ఆరోపిస్తుంటారు. కాని హోమియో మందు చాలా త్వరగా పనిచేస్తాయని రుజువు అయింది.

-వి.వివెకి, విశాఖపట్నం

## నిధులు కేటాయించాలి

సంక్షేమ పథకాలు అన్ని రాష్ట్రాల్లో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలు అమలు చేయడానికి సిద్ధపడుతూ ఉన్నాయి. దీనికి ధనం ఎవరిస్తున్నారు అని ప్రశ్నించుకుంటే ప్రజలచే ఎన్నుకోబడిన ప్రజానాయకులు కానేకాదు. బడా వ్యాపారులు, పారిశ్రామికవేత్తలు, ధనికులు, పేదవర్గాల వారు అంత కన్నాకానేకాదు. అత్యధిక సంపన్నులను కాపాడటానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తూనే ఉంటాయి. వారి నుండి పార్టీ ఫండింగ్ పొందడానికి ఆయా రాజకీయ పార్టీలు వారికి తగిన విధంగా సహాయం చేస్తూ ఉంటాయి. వారు పన్నులు చెల్లించడం లేదనేది నిజం. పేద వర్గాల వారి పేదరికం డెఫినిషన్ మారిపోయింది.

-వి.భాస్కర్‌రావు, బొబ్బిలి

## ప్రత్యామ్నాయ పార్టీలు ఉండాలి

తాము దేశాన్ని రాష్ట్రాలను బాగు చేస్తున్నామని ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నామని తమది సుపరిపాలన అని అందుకే మూడు రాష్ట్రాల శాసనసభ ఎన్నికలలో గెలుపొందామని గొప్పలు చెప్పుకుని సంబరపడ్డారు నరేంద్రమోడీ. తాము గెలిచామన్న అహం కారాన్ని ప్రదర్శించారు. అయితే కాంగ్రెస్‌పార్టీ పూర్తిగా తుడిచిపెట్టుకుపోలేదు. మూడు రాష్ట్రాలలోను బిజెపికి ప్రధాన పోటీదారుగా నిలిచింది. హోదా కాంగ్రెస్ పార్టీకి దక్కాయి.

-ఎం.శివరాజు, హైదరాబాద్

## పెరుగుతున్న వృద్ధుల సంఖ్య

కాలం మారుతోంది. వృద్ధుల సంఖ్య కూడా పెరుగుతోంది. కొందరు వృద్ధులను చాలా మంది పిల్లలు రోడ్లపై, బస్టాండ్లలో వదిలేసి వెళ్లిపోతున్నారు. వారికి ప్రభుత్వం వృద్ధాశ్రమాలు కట్టించాలి. ప్రైవేట్ వృద్ధాశ్రమాలు కట్టి, ప్రైవేట్ వ్యక్తులు బాగా ధనం సంపాదిస్తున్నారు. ఒకరి అవసరం, ధనం ఆర్జనకి పనికి రాకూడదు. డబ్బున్న వాళ్లసంగతి సరే. పేదవారి సంగతి ఏమిటి? ప్రతి జిల్లాలోనూ వృద్ధాశ్రమం, ఉచిత వైద్యం కల్పించాలి. పార్టీలు, కేంద్రరాష్ట్రాలతో సంబంధం లేకుండా ప్రతి ప్రభుత్వం వృద్ధాశ్రమాలు నెలకొల్పి, ఆసరా లేని వృద్ధులను ఆదుకోవాలి. శరీరం పడిపోయినప్పుడు, అన్ని లాంచనాలతో మహాప్రస్థానం కలిగించాలి. ఎవ్వరూనిత్యయవ్వనునిగా ఉండిపోరని వృద్ధాప్యం బాల్యం యవ్వనంతరువాతవచ్చే స్థితినిఅందరూ గ్రహించాలి.

-వి. కనకమ్మ, విశాఖజిల్లా

## గ్రంథాలయాలపై దృష్టి పెట్టండి

రాష్ట్రంలో ఉన్న పలుజిల్లా కేంద్ర, శాఖా గ్రంథాలయాల పరిస్థితి పాఠకుల్లో గుబులు పుట్టిస్తోంది. శిధిలావస్థలో కొన్ని గ్రంథాలయాలున్నాయి. బోర్డుసీలింగ్ ఊడటంతో పాఠకులు భయాందోళనకు గురవుతున్నారు. మరుగుదొడ్లు నిర్మించాలి. పోటీ పరీక్షలకు ఉపయోగపడే న్యూసిలబస్ పుస్తకాలు అందుబాటులో ఉండేలా సరిపడే సిబ్బంది ఉండేలా ప్రభుత్వ అధికారులు స్పందించి అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవాలి.

-తూలుగు రమణారావు, అక్కరాపల్లి

## చదువులపై ఆంక్షలు ఎత్తివేయాలి

అఫ్ఘానిస్థాన్ తాలిబన్ పాలకులు చదువులపై వింత ఆంక్షలు విధించడం ఆశ్చర్యం కలిగిస్తుంది. బాలికలు కేవలం ఆరో తరగతితోనే తమ చదువులను ముగించాలని తాలిబన్ సర్కార్ ఆదేశించింది. నాటో, అమెరికా సేనలు అఫ్ఘానిస్థాన్ నుంచి నిష్క్రమించాయి. అనంతరం కొద్ది రోజులకే తాలిబన్ల కన్ను బాలికల చదువులపై పడింది. ఆరో తరగతి నుంచి చదవడానికి వీలు లేదని ఆంక్షలు పెట్టింది. ఈ నిషేధాన్ని విశ్వవిద్యాలయాలకు వర్తింపచేసింది. ఇలాంటి చర్యలు తీసుకుంటే తాలిబన్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సరైనది కాదని ప్రపంచ దేశాలు హెచ్చరించినా తాలిబన్లు ఖాతరు చేయడం లేదు. తాలిబన్ల చర్య ఉన్న చదువును చదవాలనే బాలికల ఆశలను నిరాశకు గురిచేస్తుంది.

-సి. చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

Government of India

# మోదీ ప్రభుత్వం గిరిజన సంక్షేమానికి కట్టుబడి ఉంది



## పాన్ ఇండియా 188 జిల్లాలు

## ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ యొక్క లబ్ధిదారులతో సన్నిహిత సమావేశ చర్య

# ప్రధాన మంత్రి జనజాతి ఆదివాసి న్యాయ మహా అభియాన్ (PM జన్‌మన్)

(వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా)

15 జనవరి 2024 - మ॥ 12:00 గం

## PM జన్‌మన్ ద్వారా గిరిజన వర్గాల సాధికారత

**ప్రధాన మంత్రి ఆవాస్ యోజన (గ్రామీణ)**
1 లక్ష
పక్కా ఇళ్లు మంజూరయ్యాయి
ఖర్చు: రూ.2390 కోట్లు

**జల్ జీవన్ మిషన్ (JJM)**
మిగిలిన 1830
కుటుంబ సముదాయాలకు పైప్‌ల నీటి సరఫరా మంజూరు చేయబడ్డాయి
ఖర్చు: రూ.220 కోట్లు

**నవీకరణ పంపిణీ రంగ పథకం**
70,000
కుటుంబ సముదాయాలకు విద్యుత్ కనెక్షన్
ఖర్చు: రూ.300 కోట్లు

**PM జన్‌మన్ వికాస్ యోజన**
450
మల్టీపర్పస్ సెంటర్ మంజూరైంది
ఖర్చు: రూ.270 కోట్లు

**విశ్వజనీన సేవా కర్తవ్య నిధి**
206
503 గ్రామాల పరిధిలో మొబైల్ టవర్లు మంజూరయ్యాయి
ఖర్చు: రూ.240 కోట్లు

**ప్రధాన మంత్రి గ్రామ సడక్ యోజన**
1200 కి.మీ
రోడ్డు మంజూరైంది
ఖర్చు: రూ.900 కోట్లు

**PM జనజాతీయ వికాస్ మిషన్**
405
వన్ ధన్ వికాస్ కేంద్రం మంజూరు చేయబడింది
ఖర్చు: రూ.20 కోట్లు

**సమగ్ర శిక్షా అభియాన్**
100 హాస్టళ్లు
గిరిజన విద్యార్థులకు మంజూరు
ఖర్చు: రూ.275 కోట్లు

**అంగన్‌వాడీ సేవలు**
916
అంగన్‌వాడీ కేంద్రం మంజూరైంది
ఖర్చు: రూ.125 కోట్లు

**జాతీయ ఆరోగ్య మిషన్**
100
మొబైల్ మెడికల్ యూనిట్ల నిర్వహణ
ఖర్చు: రూ.34 కోట్లు

**8,000** కంటే క్యాంపులు 10 లక్షల మంది లబ్ధిదారులకు చేరువైన

**2.5 లక్షల** మంది కిసాన్ సమ్మాన్ నిధి కోసం లబ్ధిదారులను గుర్తించారు

**82,000** కంటే ఎక్కువ కొత్త ఆయుష్మాన్ కార్డులు సంతృప్తతను చేరుకోవడానికి తయారు చేయబడ్డాయి

మరియు **70,000** కొత్త ఆధార్ కార్డులు తయారు చేయబడ్డాయి

జన జాతీయ శసక్తికరన్
వికసిత భారత్

CBC 43101/13/0019/2324

DD న్యూస్‌లో ప్రత్యక్ష ప్రసారం

# ఢిల్లీలో సిఎం రేవంత్‌రెడ్డితో జాజుల భేటీ

## రాష్ట్రంలో బిసి కులగణన వెంటనే ప్రారంభించాలని వినతి



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసిన బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్

**హైదరాబాద్, జనవరి 14, ప్రభాత వార్త:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే బీసీ కుల గణన నిర్వహించి బీసీ రిజర్వేషన్‌లను 42 శాతం పెంచు తామని ఇచ్చిన ఎన్నికల హామీ మేరకు రాష్ట్రంలో తక్షణమే బీసీ కులగణనను నిర్వహించాలని ముఖ్య మంత్రి రేవంత్‌రెడికి బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ విజ్ఞప్తి చేశారు. ఆదివారం ఢిల్లీలోని ముఖ్యమంత్రి నివాసంలో రేవంత్‌రెడ్డితో జాజుల శ్రీనివాస్‌గౌడ్ భేటీ అయ్యారు. బీసీ కులగణలపై ముఖ్యమంత్రితో చర్చించి నట్లు శ్రీనివాస్‌గౌడ్ వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే హామీలు బిసిల కుల గణన, బిసి రిజర్వేషన్ల పెంపుపై ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఇదే విషయంలో శనివారం ఢిల్లీలో రాహుల్‌గాంధీతో జరిగిన బీసీ సంఘాల భేటీలో కూడా తెలంగాణ రాష్ట్రంలో బీసీ కులగణన చేపట్టవలసిన ఆవశ్యకతను రాహుల్ గాంధీ దృష్టికి తీసుకుపోయిన విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకుపోయారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారని ఆయన పేర్కొన్నారు.

# సంక్రాంతికి రికార్డు స్థాయిలో ఆర్టీసి బస్సులు

## శనివారం ఒక్కరోజే 52.78 లక్షల మంది గమ్యస్థానాలకు

**హైదరాబాద్, జనవరి 14, ప్రభాతవార్త :** సంక్రాంతికి టిఎస్‌ఆర్టీసి బస్సులకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఒక్క శనివారమే రికార్డు స్థాయిలో 1861 బస్సులను సంస్థ వివిధ ప్రాంతాలకు నడిపింది. అందులో 1127 సిటీ బస్సులు కాగా, మిగతా బస్సులను ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉన్న కరీంనగర్, వరంగల్, విజయవాడ, ఖమ్మం తదితర రూట్లలో తిప్పడం జరిగింది. సంక్రాంతి సందర్భంగా 4484 ప్రత్యేక బస్సులను నడపాలని సంస్థ ప్లాన్ చేయగా, ప్రయాణికుల రద్దీ విపరీతంగా ఉండటంతో ఈనెల 11, 12, 13 తేదీల్లోనే 4400 ప్రత్యేక బస్సులను నడిపింది.

దీంతో శనివారం వరకు మొత్తంగా 6261 ప్రత్యేక బస్సులను నడపడం జరిగింది. ఆదివారం కూడా 652 ప్రత్యేక బస్సులను ప్లాన్ చేయగా, మద్యాహ్నం వరకు 450 బస్సులను సంస్థ తిప్పింది. కాగా, శనివారం ఒక్కరోజే 52.78 లక్షల మంది ప్రయాణికులను సంస్థ సిబ్బంది సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చగా అందులో సగం మంది మహిళా ప్రయాణికులే ఉన్నారు. ముందస్తు ప్రణాళికతో పాటు సిబ్బంది సమన్వయంతో పనిచేయడంతో సంక్రాంతికి ఎలాంటి ఘటనలు జరురగకుండా ప్రశాంతంగా ప్రయాణికులను సొంతూళ్లకు సంస్థ చేర్చింది. తొలిసారిగా బస్‌భవన్‌లో కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను ఏర్పాటు చేసి రద్దీకి అనుగుణంగా ప్రత్యేక బస్సులను ప్రయాణికులకు అందుబాటులో ఉంచింది. సంక్రాంతికి ప్రశాంతంగా ప్రజలను సొంతూళ్లకు చేర్చడంలో పాలుపంచుకుంటున్న టీఎస్‌ఆర్టీసీ సిబ్బంది, అధికారులు ప్రత్యేక పాత్ర పోషిస్తున్నారనీ భవిష్యత్తులోనూ ఇదే తరహా చిత్తశుద్ధితో విధులు నిర్వర్తిస్తారని ఈ సందర్భంగా టీఎస్‌ఆర్టీసీ ఎండి విసి సజ్జన్నార్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# హుస్నాబాద్‌లో కారు బోల్తా

## బాలుడు మృతి.. మరో ముగ్గురికి తీవ్రగాయాలు

**హుస్నాబాద్, జనవరి 14, ప్రభాతవార్త :** హుస్నాబాద్ పట్టణానికి చెందిన నలుగురు మైనర్లు వాగనార్ కారులో కరీంనగర్‌వైపు నుండి హుస్నాబాద్ వస్తుండగా సెయింట్ జోసఫ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల సమీపంలో పల్టీలు కొట్టింది. దాంతో అందులో ప్రయాణిస్తున్న ఎగ్గోజు రేశ్వంత్ (బాలుడు) మృతి చెందగా మరో ముగ్గురు కెమసాగరం అజయ్, నారోజు వెంకటేశ్, ఎగ్గోజు అఖిల్ తీవ్రగాయాలకు గురయ్యారు. గాయపడిన వారిని హుస్నాబాద్ ప్రభుత్వ ఆసు పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఇదిలా ఉండగా కారును తీసుకెళ్లిన మైనర్లలో రేశ్వంత్ కారు నడుపుతుండగా అతనికి ఫిట్స్ వచ్చాయని, దాంతో కారు అదుపుతప్పుతుండగా పక్కనే ఉన్న మరో బాలుడు కారు హ్యాండ్‌బ్రేక్‌ను విని యోగించడంతో ప్రమాదం జరిగింది. ప్రమాద వివరాలు తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పంచనామా నిర్వహించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



ప్రమాదానికి గురైన కారు

# పంటల నమోదుకు శాటిలైట్ సర్వే

**హైదరాబాద్, జనవరి 14, ప్రభాతవార్త::** తెలంగాణలో శాటిలైట్ సర్వే ద్వారా పంటల నమోదు చేపడుతున్నారు. ఈ శాటిలైట్ సర్వే చేసేందుకు వ్యవసాయ శాఖ ప్రత్యేక యాప్‌ను రూపొందించింది. క్లస్టర్‌ల వారీగా ఏ పంటలు ఎంత విస్తీర్ణంలో సాగవుతున్నాయనే వివరాల కోసం శాటిలైట్ సర్వే చేయనుంది. దీని కోసం ప్రత్యేక యాప్‌ను రూపొందించింది. తొలి విడత 144 మండలాల్లోని 318 క్లస్టర్లలో శాటిలైట్ సర్వే చేపడుతోంది. వ్యవసాయ శాఖలో రైతు బీమా, రైతు బంధు నమోదు కోసం ప్రభుత్వం ట్యాబ్‌లు, మొబైల్ ఫోన్‌లలో యాక్టివ్ లాగర్ యాప్‌ను వినియోగిస్తున్నారు. ఇదే యాప్ ద్వారా సర్వే నంబర్ల ఆధారంగా పంటల నమోదు చేస్తూ వస్తున్నారు. తొలుత రైత యూనిట్‌గా పంటల సర్వే చేపట్టగా పంటలు అమ్ముకునే సమయంలో రైతలకు ఇబ్బందులు తలెత్తాయి. దీంతో సర్వే నంబర్ల ఆధారంగా యాప్‌లో పంటలను అప్‌లోడ్ చేశారు.

# ప్రభుత్వ పాఠశాలల పిల్లలకు రక్తహీనత పరీక్షలు

## సంక్రాంతి తరువాత స్క్రీనింగ్ టెస్ట్‌లు ప్రారంభం

## 8 నుంచి 10వ తరగతి విద్యార్థులకు నిర్వహణ

**హైదరాబాద్, జనవరి 14, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు రక్తహీనత పరీక్షలను నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ పరీక్షలను సంక్రాంతి పండుగ తరువాత నుంచి ప్రారంభించాలని భావిస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ స్కూల్స్‌లోని 8 నుంచి 10వ తరగతి విద్యార్థులకు రక్తహీనత పరీక్షలను నిర్వహించనున్నారు.

రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలతోపాటు సంక్షేమ పాఠశాలల్లోని విద్యార్థులకు స్క్రీనింగ్ పరీక్షలను నిర్వహించాలని జిల్లా కలెక్లర్లను రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులు రక్తహీనతతో బాధపడుతున్నారని ఉపాధ్యాయ సంఘాల నేతలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో రక్తహీనత పరీక్షలను నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించారు. దీంతో ప్రభుత్వ పాఠశాలల్లో రక్తహీనత పరీక్షలను నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సీఎస్ శాంతి కుమారి జిల్లా కల్టెర్లను ఆదేశించారు.

విద్యార్థులకు రక్తహీనత పరీక్షలను నిర్వహించడానికి జిల్లాస్థాయిలో విద్య, వైద్య, సంక్షేమ శాఖల అధికారులతో ఒక నోడల్ బృందాన్ని ఏర్పాటు చేసి అనంతరం స్క్రీనింగ్ టెస్ట్‌లను నిర్వహించనున్నారు. జిల్లాను యూనిట్‌గా తీసుకుని మండలాల వారీగా ప్రత్యేక బృందాలను జిల్లా కలెక్టర్లు ఏర్పాటు చేయనున్నారు. 7 రోజుల్లో జిల్లాలోని అన్ని బడుల్లో ఉన్న విద్యార్థులకు స్క్రీనింగ్ పరీక్షలను నిర్వహించేలా టార్గెట్‌ను నిర్ధారించారు. ఇందుకు సంబంధించి జిల్లాల్లోని విద్యార్థుల సంఖ్య ఆధారంగా హిమోగ్లోబిన్ కిట్లను ఆయా జిల్లాల టీకా నిర్వహణ అధికారులకు పంపించారు. హైదరాబాద్‌తోపాటు రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో ఎక్కువ మంది విద్యార్థులు ఉంటారు కాబట్టి.. ఆయా జిల్లాలకు ఎక్కువ కిట్లను పంపిణీ చేయగా.. మిగిలిన జిల్లాలకు కొంచెం తక్కువగా కిట్లను పంపించినట్టు తెలిసింది. అయితే విద్యార్థులకు నిర్వహించే స్క్రీనింగ్ టెస్ట్‌లను మూడు అంశాలను రికార్డు చేయాలని అధికారులను కలెక్టర్లు ఆదేశించారు. ప్రతి విద్యార్థిని పరీక్షించిన అనంతరం ఆ విద్యార్థికి సంబంధించిన రక్తహీనత స్వల్పంగా ఉందా? మధ్యస్థంగా ఉందా? లేకపోతే తీవ్రంగా ఉందా? అనేది నమోదు చేయాలని అధికారులను కలెక్టర్లు ఆదేశించారు.

ఇందులో రక్తహీనత తీవ్రంగా ఉన్న విద్యార్థులను గుర్తించి వారికి తక్షణమే వైద్య సేవలను అందించేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది.

# రాష్ట్రంలో 162 గిరిజన ఆవాసాలకు త్రీఫేజ్ విద్యుత్ నిల్

**హైదరాబాద్, జనవరి 14, ప్రభాతవార్త:** తెలంగాణలోని 162 గిరిజన ఆవాసాలకు ఇప్పటికీ త్రీఫేజ్ విద్యుత్ సౌకర్యం లేకుండా పోయింది. ఈ గ్రామాల ప్రజలు పలుమార్లు విద్యుత్ కోసం పెద్ద ఎత్తున ఆందోళనలు చేసినప్పటికీ విద్యుత్ శాఖ మాత్రం అటవీ నిబంధనల పేరిట ఆ గ్రామాలకు విద్యుత్ కల్పించకుండా చోద్యం చూస్తోందనే విమర్శలు ఉన్నాయి.

రాష్ట్రంలోని ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, మంచిర్యాల జిల్లాలని 162 ఆవాసాలు కవ్వాల్ టైగర్ రిజర్వ్ పరిధిలో ఉండడంతోనే త్రీ ఫేజ్ విద్యుత్ లైన్లను ఏర్పాటు చేయడం సాధ్యం కావడం లేదని విద్యుత్ శాఖ అధికారవర్గాలు వెల్లడించాయి.

కాగా ఇటీవల కేంద్రం ఫారెస్ట్ కన్జర్వేషన్ రూల్‌ను సవరించిన కారణంగా అటవీ శాఖ కరెంటు సౌకర్యం కోసం సేకరించే అటవీ భూమికి బదులు నాన్ ఫారెస్ట్ ల్యాండ్‌ను మరో చోట కేటాయించాలని నిబంధన విధించింది.

# రోడ్లపై వాహనాల బారులు

## జాతీయ రహదారులపై ఎడతెగని రద్దీ

## సంక్రాంతి ప్రయాణికులకు తప్పని ఇక్కట్లు

**హైదరాబాద్, జనవరి 14, ప్రభాతవార్త:** సంక్రాంతి పండుగ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా రోడ్లన్నీ వాహనాలతో నిండిపోతున్నాయి. ఈ పండుగను జరుపు కోవడానికి నగర వాసులు భారీ సంఖ్యలో పల్లె బాట పట్టారు. సొంతూళ్లలో పండుగను జరుపుకోవడానికి వ్యక్తిగత వాహనాలలో పయనమయ్యారు. దీంతో జాతీయ రహదారులపై వాహనాల సంఖ్య పెరిగి గంట ప్రయాణానికి గంటల పాటు ప్రయాణించాల్సి వస్తోంది. ఈ నేపథ్యంలో టోల్‌బూత్‌ల వద్ద వాహనాలు కిలోమీటర్ల మేర బారులు తీరుతున్నాయి. హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారిపై శుక్ర, శని, ఆదివారాల్లో రికార్డు స్థాయిలో వాహనాలు ప్రయాణించాయి. దీంతో రద్దీ తీవ్రమై వాహనచోదకులతో పాటు ప్రయాణికులు కూడా ఇబ్బంది పడ్డారు. సాధారణంగా హైదరాబాద్‌లోని దిల్‌సుఖ్‌నగర్ నుంచి 45 కిలోమీటర్ల దూరంలో ఉన్న చౌటుప్పల్‌కు కారులో ప్రయాణానికి కేవలం గంట సమయం మాత్రమే పట్టేది. కాగా, ప్రస్తుతం సంక్రాంతి రద్దీ నేపథ్యంలో నాలుగు గంటల దాకా పడుతోందని వాహనదారులు వాపోతు న్నారు. సంక్రాంతి ప్రయాణికుల రద్దీతో పాటు ఈ జాతీయ రహదారిపై ఎల్బీనగర్ నుంచి దండుమల్కాపురం వరకు ఆరు వరుసల రహదారి విస్తరణ పనులు జరుగు తుండటం కూడా వాహనదారుల ఇక్కట్లకు కారణమైంది. చౌటుప్పల్ పురపాలిక పరిధిలో మూడు కిలోమీటర్ల మేర వాహనాలు నెమ్మదిగా ముం దుకు సాగాయి. దీంతో వాహనాలను క్రమబద్ధీక రించడానికి పోలీసులు నానాయాతన పడాల్సి వచ్చింది. ప్రధానంగా చౌటుప్పల్ వద్ద అండర్ పాస్ లేకపోవడం కూడా వాహనదారుల ఇబ్బం దులకు కారణమవుతోంది. ఇదిలా ఉండగా, హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారిపై పంతంగి టోల్‌ప్లాజా వద్ద శుక్ర, శని, ఆదివారాల్లో దాదాపు లక్షకు పైగా వాహనాలు ప్రయాణించి ఉండవచ్చని రవాణా శాఖ అధికారులు భావిస్తున్నారు.

# ప్రభుత్వంపై కుట్రలు చేసే పార్టీని ప్రజలే మట్టి కరిపిస్తారు

## టిపిసిసి ప్రధాన కార్యదర్శి అద్దంకి దయాకర్

**హైదరాబాద్, జనవరి 14, ప్రభాతవార్త :** తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై కుట్రలు చేసే ఏ పార్టీ అయినా తెలంగాణలో నామ రూపాలు లేకుండా ప్రజలే చేస్తారని టిపిసిసి ప్రధాన కార్యదర్శి డా. అద్దంకి దయాకర్ అన్నారు. ఈ మేరకు ఆదివారం ఆయన మాట్లా డుతూ బిజెపి ఎంపి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు బిజెపికి, టిఆర్ఎస్‌కు మధ్య ఉన్న మైత్రిని మరోసారి బయటపెట్టిందని అన్నారు. బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు చేస్తున్న అనైతిక రాజకీయంపై మాకు స్పష్టమైన అవగాహన ఉందన్నారు. ఈ రెండు పార్టీలకు మించిన రాజకీ యం చేయగల శక్తి కాంగ్రెస్ పార్టీకి ఉందన్నారు. ఇది ప్రజల ప్రభుత్వం అని, ప్రజలే అన్ని విధాలుగా కాపాడుకుంటారన్నారు. తెలంగాణ ప్రభుత్వంవైపు కన్నెత్తి చూసినా, హాని చేయాలని తలపించినా ప్రజలే సమాధానం చెప్తారన్నారు.

# అన్నదాతలను ముంచిన నకిలీ వరి విత్తనాలు

**హైదరాబాద్, జనవరి 14, ప్రభాతవార్త:** అన్నదాతలను నకిలీ వ్రితనాలు నట్టేట ముంచుతున్నాయి. తెలంగాణలో కోతలు కోసే సమయం వచ్చినా వివిధ జిల్లాల్లో వరి చేలల్లో సగం పంట మాత్రమే కాపునకు వస్తుండటం రైతుల కంట నీరు తెప్పిస్తోంది. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో 1224 రకానికి చెందిన వరి విత్తనాలను కొందరు రైతులు కొనుగోలు చేశారు. మంగళ సీడ్ 1224 రకంలో నకిలీ సీడ్‌లో లాట్ నెంబరు 7796, 7792/3ని కొనుగోలు చేశారు. 150 రోజుల కాలం కలిగిన ఈ విత్తనాలు ఇప్పటికే కోతకు రావాల్సి ఉంది. కానీ చేలల్లో సగం పంట కోతకు రాగా, మరి కొంత ఇప్పుడే పిలకలు వేస్తుండటం గమనార్హం. దీంతో దిగుబడి సగానికి పైగా తగ్గిపోయినట్లు పలువురు వాపోతున్నారు. వరి చేలుకు పెట్టి పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి లేదని రైతులు కన్నీటి పర్యాతమవుతున్నారు. ఎకరానికి దాదాపు 30 వేల రూపాయలు నష్టపోయినట్లు రైతులు చెబుతున్నారు. ఈ విధంగానే వరంగల్ జిల్లా నర్సంపేట్ నియోజకవర్గంలోని చెన్నారావుపేట్ మండలంలోని కొందరు రైతులు పెద్ద మొత్తంలో 1224 వరి విత్తనాలను కొనుగోలు చేసి సాగు చేశారు. అయితే పొలాల్లో ఇంత వరకూ పంట చేతికి రాకపోవడంతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సాగు చేసిన చేలో సగం కంకులు వేయడంతో తాము నకిలీ విత్తనాలు కొనుగోలు చేసినట్లు గుర్తించారు. దీనిపై సంబంధిత రైతులు వ్యవసాయ అధికారులకు ఫిర్యాదు చేశారు.

# అన్ని విధాలా అండగా ఉంటా..

## మల్లేశ్ కుటుంబానికి మాజీమంత్రి కెటిఆర్ పరామర్శ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 14:** బిఆర్ఎస్ కార్యకర్త మల్లేశ్ కుటుంబాన్ని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఆదివారం పరామర్శించారు. నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గం పెద్దకొత్తపల్లి మండలం గంట్రావుపల్లిలో మల్లేశ్ హత్యకు గురైన విషయం తెలిసిందే. ఈ క్రమంలో కెటిఆర్ మల్లేశ్ ఇంటికి వెళ్లారు. ఈ సందర్భంగా మల్లేశ్ చిత్రపటానికి పూలమాల వేసి కెటిఆర్ నివాళులర్పించారు. మల్లేశ్ కుటుంబానికి కెటిఆర్ మనోధైర్యం కల్పించారు. అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. మల్లేశ్ కుటుంబానికి పార్టీ తరఫున రూ.5లక్షల సాయాన్ని అందజేశారు.

# దేవుడిని రాజకీయాలకు వాడుకోవడం సరికాదు

## వేములవాడ రాజన్నను దర్శించుకున్న మంత్రి పొన్నం



**వేములవాడ, ప్రభాతవార్త:** దేవుడు అందరివాడని.. రాజకీయాలకు వాడుకోవడం సరికాదని రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. భోగి పండుగ సందర్భంగా కుటుంబ సమేతంగా వేములవాడకు చేరుకున్న మంత్రికి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఘన స్వాగతం పలికారు. స్వామివారి దర్శనం కోసం ఆలయంలోకి చేరుకున్న మంత్రికి అర్చ కులు, ఆలయ అధికారులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. కోడె మొక్కులు చెల్లించుకొని గర్భాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు భోగి, సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. వర్షాలు సమృద్ధిగా పడి రైతులు బాగుండాలని స్వామివారిని వేడుకు న్నానని అన్నారు. దేవుడిని కూడా రాజకీయాలకు వాడుకోవడంపై మండిపడ్డారు. హిందూ సంస్కృతి ఉన్న ప్రతీ ఒక్కరూ దేవుళ్లను గౌరవిస్తారని, బిజెపి మాత్రం దేవుడు తమ సొంతం అన్నట్లుగా వ్యవహరిస్తోందని అన్నారు. దేశంలో ఆరు శాస్త్రాలు, 18 పురాణాలు, 12 ద్వాదశ, 12 జ్యోతిర్లింగాలు, 4వేదాలు, నలుగురు జగద్గురులు ఉన్నటువంటి దేశంలో వాళ్ల చేతుల మీదుగా రామాలయం ప్రారంభం చేయాల్సి ఉండగా, ప్రధానమంత్రి చేయడం బాధాకరమని అన్నారు. పవిత్ర భారత దేశంలో దేవుళ్లను రాజకీయాలకు వాడుకుంటున్నారని ప్రశ్నిస్తే కాంగ్రెస్ హిందువులకు వ్యతిరేకమం టున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, చందుర్తి జడ్పిటిసి నాగం కుమార్, వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎక్సైజ్ శాఖలో రచ్చకెక్కిన విభేదాలు

## కీలక పోస్టుల కోసం ఉద్యోగుల పైరవీలు

## శాఖ ప్రక్షాళనకు ఉన్నతాధికారుల నిర్ణయం

**హైదరాబాద్, జనవరి 14, ప్రభాతవార్త::** తెలంగాణ ఎక్సైజ్ శాఖలో ఉద్యోగుల మధ్య విభేదాలు రచ్చకెక్కాయి. కీలక పోస్టుల కోసం ఉద్యోగుల మధ్య తలెత్తిన విభేదాలు చివరికి ఆ శాఖ ఉన్నతాధికారుల వద్దకు చేరడంతో ఏకంగా శాఖను ప్రక్షాళన చేయాలన్న నిర్ణయానికి వచ్చేంత వరకు వెళ్లాయి. రానున్న ఎన్నికల నేపథ్యంలో ఎక్సైజ్ శాఖలోని కొందరు అధికారులు, ఉద్యోగులను బదిలీ చేయాలని ఎన్నికల సంఘం సూచించింది. ఇదే అదనుగా కొందరు ఫోకల్ పోస్టులు తమకు కేటాయించాలని రాజకీయంగా ఒత్తిళ్లు తీసుకొస్తున్నట్లు తెలిసింది. గతంలో గ్రేటర్ పరిధిలో పని చేసిన కొందరు సిఐలు తమకు సీఎం రేవంత్ కుటుంబ సభ్యులు తెలుసని తమకు అనుకూలంగా పోస్టింగ్‌లు ఇవ్వాలని ఉన్నతాధికారులపై ఒత్తిడి తీసుకొస్తున్నట్లు సమాచారం. ఒకేచోట ఏళ్ల తరబడి పని చేస్తున్న ఉద్యోగులను అధికారులను అసెంబ్లీ ఎన్నికల సమయంలో గత ప్రభుత్వం మార్చింది. దీంతో పాటు కొందరికి పదోన్నతులు కూడా లభించడంతో వారు కూడా ఆ స్థానాల నుంచి మారిపోయారు. అయితే, వీరిలో కొందరు తిగిరి పాత స్థానాలకే రావాలని విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పటికే ఆ అధికారులపై ఉన్నతాధికారులు ఆగ్రహం వ్యక్తం చేసినప్పటికీ వారి వ్యవహార శైలిలో మార్పు రాకపోవడం గమనార్హం. కాగా, ఎక్సైజ్ శాఖలో పని చేస్తున్న ఓ ఉన్నతాధికారి ఈ మొత్తం వ్యవహారానికి కేంద్ర బిందువుగా ఉన్నట్లు సమాచారం. గతంలో ఓ యూనియన్‌కు చెందిన నేతలు తనను గతంలో ఇబ్బంది పెట్టారనీ, అందులో భాగంగా ప్రస్తుతం వారిని ఇబ్బంది పెట్టే ఉద్దేశ్యంతో వారి యూనియన్‌లోని పలురువు ఉద్యోగులను ఆయన టార్గెట్ చేయడంతో పాటు వారిని బదిలీ చేయించాలని పట్టుబడుతున్నట్లు తెలుస్తోంది. అందులో భాగంగానే ఆయన వెనకుండి ఈ మొత్తం వ్యవహారాన్ని నడిపి స్తున్నట్లు సమాచారం. ప్రస్తుతం ఇక్కడి నుంచి బదిలీ అయిన ఉద్యోగులు అధికారులను వారిపై ఉసిగొల్పుతున్నట్లు ఎక్సైజ్ ఉద్యోగులు ఆరో పిస్తున్నారు. ప్రస్తుతం ఎక్సైజ్ శాఖలో మరోమారు బదిలీలు జరిగే అవకాశం ఉండటంతో ఆ ఉన్నతాధికారి తమపై కక్ష సాధింపు చర్యలు చేపడతారని సదరు ఉద్యోగులు ఆందోళన చెందుతున్నట్లు ఉద్యోగ వర్గాలలో చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలో ఎక్సైజ్ శాఖలో సమూల ప్రక్షాళన జరిగే అవకాశం ఉందని సమాచారం.

# వృత్తి విద్యాకోర్సులు చదివే విద్యార్థుల పూర్తి ఫీజు ప్రభుత్వమే చెల్లించాలి

## మంత్రి పొన్నంతో ఆర్.కృష్ణయ్య భేటీ

**హైదరాబాద్ (సైఫాబాద్), జనవరి 14, ప్రభాతవార్త:** వృత్తి విద్యా ఇంజనీరింగ్, మెడిసిన్, పిజి, డిగ్రీ తదితర కోర్సులు చదువుతున్న విద్యా ర్థులకు ప్రభుత్వమే పూర్తి ఫీజుల రీయం బర్స్‌మెంట్ చెల్లించాలని రాజ్యసభ సభ్యుడు, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతిపత్రాన్ని అంద జేసి ఆర్.కృష్ణయ్య చర్చలు జరిపారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నంతో ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ గతంలో వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి సిఎంగా ఉన్నప్పుడు 2008లో పూర్తి ఫీజులు రీయంబర్స్‌మెంట్ పథకాన్ని చేపట్టారని, కాగా 2014లో అధికారంలోకి వచ్చిన టిఆర్ఎస్ ప్రభుత్వం విద్యార్థులకు సగం గోంతు కోస్తూ ఫీజుల రీయంబర్స్‌మెంట్ పథకాన్ని చేపట్టిందని దీన్ని తక్షణమే రద్దు చేయాలని కోరారు. బిఆర్ఎస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా వందలాది ఉద్యమాలు చేపట్టినా పట్టించుకోలేదని ఆరోపించారు.

కనీసం ఇప్పుడైన కాంగ్రెస్ ప్రభుత్వం తమ డిమాండ్లను అమోదించి విద్యార్థుల భవిష్యత్తుకు న్యాయం చేయాలని ఆయన మంత్రిని కోరారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ ఛార్జీలు, స్కాలర్‌షిప్‌లు పెరిగిన ధరలకు అనుగుణంగా పెంచాలని, ఇతర డిమాండ్లను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# సిద్దిపేట జిల్లా రైతాంగ ప్రయోజనాల దృష్ట్యా

# రంగనాయక సాగర్‌లోకి నీటిని పంపింగ్ చేయాలి

## ఫోన్‌లో మంత్రి ఉత్తమ్‌ను కోరిన మాజీ మంత్రి హరీశ్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** జిల్లా రైతుల ప్రయోజనాల కోసం రంగనాయక సాగర్‌లోకి నీటిని పంపింగ్ చేయాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని అదివారం ఫోన్‌లో కోరారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మిడ్ మానేరు, అనంతగిరి రిజర్వాయర్‌ల నుంచి 1.50 టిఎంసిల నీటిని పంప్ చేయాలని కోరారు. సిద్దిపేట రైతాంగం యా సం గి పంటకు సాగునీరు లేక అందోళన చెందుతు న్నారని వెంటనే రంగ నాయకసాగర్‌లోకి నీటిని విడుదల చేయాలని కోరా రు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా మంత్రిని కలిసి రంగనాయక సాగర్ లోకి నీటిని విడుదల చేయాలని లేఖ ఇవ్వడం జరిగిందన్నారు. 45 నుంచి 55 వేల ఎకరాల పంట దిగుబడి పెరిగి సాగునీరు లేక రైతాంగం ఆందోళన ఉన్న విషయాన్ని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి ఫోన్‌లో వివరించారు. గత మూడు యేండ్ల నుంచి జిల్లాలోని సాగు భూము లకు రంగ నాయకసాగర్ ద్వారా సాగునీరు అంద జేయడం జరిగిందని దీంతో పంట దిగుబడి పెరిగి రైతులు సంతోషం నిండింద న్నారు. ఈ యేడు వర్షా భావ పరిస్థితులు నెలకొన డంతో యాసంగి పంటకు సరిపోయే నీరు రిజర్వా యర్‌లో లేక రైతులు అందోళన చెందు తున్నారని వివరించారు. యాసంగికి నీరు అందించాలంటే 3 టిఎంసిల నీరు ఉండాలని కానీ ప్రస్తుతం రంగ నాయకసాగర్ రిజర్వాయర్‌లో 1.50 టిఎంసి మాత్రమే ఉందన్నారు. రైతుల ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకొని నీటి లభ్యత ఉన్న మిడ్ మానేరు నుంచి లేదా అనంతగిరి రిజర్వాయర్ నుంచి వెంటనే 1.50 టిఎంసిల నీటిని రంగ నాయకసాగర్‌లో పంపింగ్ చేయాలన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ ఇరిగేషన్ అధికారులతో చర్చించి నీటి పంపింగ్‌కు అదేశాలు ఇస్తామని హామీ ఇచ్చినట్లు మాజీమంత్రి హరీశ్‌రావు తెలిపారు.



మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో ఫోన్‌లో మాట్లాడుతున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు

# విద్య, ఉపాధ్యాయరంగ సమస్యల పరిష్కారానికి కృషి

## ఎఐఎస్‌టిఎఫ్ జాతీయ సెక్రటరీ జనరల్ సదానందంగౌడ్

**హైదరాబాద్, జనవరి 14, ప్రభాతవార్త :** రాష్ట్రంలో 30 యేళ్లకుపైగా ఉపాధ్యాయ వృత్తిలో ఉన్న తాను విద్యా, ఉపాధ్యాయరంగ సమస్యల పరి ష్కారానికి కృషి చేస్తానని అఖిల భారత సెకండరీ ఉపాధ్యాయుల సమాఖ్య(ఏఐఎస్‌టీఎఫ్) జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన జి సదా నందంగౌడ్ తెలిపారు. సమాఖ్య జాతీయ కార్యవర్గ సమావేశాలు కర్నూల్‌లో జరగగా.. ఎస్‌టీయూ టీఎస్ రాష్ట్ర ప్రధానకార్యదర్శిగా కొనసాగుతున్న సదానందంగౌడ్‌ను సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎఐఎస్‌టిఎఫ్ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో విద్యా, ఉపాధ్యాయ రంగ సమస్యలపై విస్తృతంగా చర్చించి అనేక ఉద్యమాలతోపాటు ప్రభుత్వాలకు సలహా సూచ నలు ఇస్తుందని సదానందం తెలిపారు. కాలానుగుణంగా విద్యలో, బోధనలో, తరగతి గదుల మౌలిక సదుపాయాలు తదితర అంశాల మీద విస్తృతంగా పరిశోధనచేసి ఆ పత్రాలను సమాజం, ప్రభుత్వాల ముందు ఉంచుతుం దన్నారు. నిరంతరం అధ్యయనశీలిగా క్షేత్రస్థాయిలో సమస్యలను సదానందం గౌడ్ స్వయంగా పరిశీలించడం, ఉపాధ్యాయులతో సత్సంబంధాలను కలిగి ఉన్నారని ఎస్‌టీయూ టీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పర్వతరెడ్డి తెలిపారు. ఇది ఎస్‌టీయూ టీఎస్‌కి లభించిన గౌరవమని అభివర్ణించారు. సంఘం రాష్ట్ర కార్యవర్గం ఆయనకు శుభాకాంక్షలు తెలిపిందన్నారు.

# ట్రావెల్స్ బస్సులతో కొత్తరకం ట్రాఫిక్‌జామ్‌లు

**పికప్ పాయింట్ల కోసం ఎక్కడపడితే అక్కడ గంటల తరబడి ఆపుతున్న నిర్వాహకులు**

**చోద్యం చూస్తున్న పోలీసులు**

**హైదరాబాద్, జనవరి 14, ప్రభాతవార్త:** జంట నగరాలు, శివారు ప్రాంతాలలో ట్రావెల్స్ బస్సులతో కొత్త రకం ట్రాఫిక్ జాంలు తలెత్తుతున్నాయి. ఒక్కరోజో... రెండు రోజులో...కాదు గడచిన ఐదేళ్లుగా కొనసాగుతున్న ఈ ట్రాఫిక్ జాంలు ఆయా ప్రాంతాలలో ఉదయం, రాత్రి వేళల్లో గంటల తరబడి వాహనదారులకు నరకం చూపుతు న్నాయి. ట్రావెల్స్ నిర్వాహకులు రోడ్లపై ఎక్కడపడితే అక్కడ పికప్ పాయింట్లు ఏర్పాటు చేసుకుని, తమ ప్రయాణీకుల కోసం అడ్డదిడ్డంగా నిలుపుతుండడంతో వాహన దారులతో పాటు సమీపంలోని బస్తీల ప్రజలు సైతం ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ సమస్యను పరిష్కరించాలని వాహనదారులతో పాటు ఆయా ప్రాంతాల ప్రజలు పదే పదే కోరుతున్నా పోలీసులు మాత్రం చోద్యం చూస్తున్నారు.

హైదరాబాద్ మహా నగరం అంతకంతకూ విస్తరిస్తుండడంతో ఇదే సమయంలో దేశ విదేశాలకు చెందిన లక్షలాది మంది ఇక్కడ ఉద్యోగాలు చేయడం తెలిసిందే. వేరే ప్రాంతాలకు చెందిన వారు తమ తమ ప్రాంతాలకు వెళ్లేందుకు రైళ్లకంటే ట్రావెల్స్ బస్సులను ఎక్కువగా ఇష్టపడుతుండడంతో వీటికి గడచిన కొన్నేళ్లుగా విపరీతమైన డిమాండ్ ఏర్పడింది. హైదరాబాద్ నుంచి దేశంలోని అనేక ప్రాంతాలకు నిత్యం వేలాది బస్సులు రాకపోకలు సాగిస్తున్నాయంటే పరిస్థితులను ఊహించుకోవచ్చు. హైద రాబాద్ నుంచి బెంగళూరు, చెన్నై, ముంబాయితో పాటు ఎపిలోని అన్ని పట్టణాలు, దక్షిణాది రాష్ట్రాలలోని అన్ని ముఖ్య నగరాలకు ఇక్కడి నుంచి బస్సులు రాకపోకలు సాగిస్తున్నాయి. ఈ నేపథ్యంలో నిత్యం లక్ష మందికి పైగా ప్రయాణీకులు ట్రావెల్స్ బస్సులో రాకపోకలు సాగిస్తున్నారు. కాగా వీరిని పికప్ చేసుకు నేందుకు ట్రావెల్స్ నిర్వాహకులు జంట నగరాలు, శివార్లలో పదుల సంఖ్యలో పికప్ పాయింట్లను ఏర్పాటు చేసుకున్నారు. ఈ పికప్ పాయింట్లకు ఆయా ప్రాంతాల పోలీసుల నుంచి కానీ రవాణా శాఖ నుంచి కానీ ఎలాంటి అనుమతులు లేక పోవడం గమనార్హం. ఉదాహరణకు కూకట్‌పల్లి, జీడిమెట్ల నుంచి విజయవాడ తిరుపతి, బెంగళూరు పట్టణాలకు వెళ్లే బస్సులు నగరం నుంచి శివారు ప్రాంతాలకు దాటే క్రమంలో కనీసం 20కిపైగా పికప్ పాయింట్ల నుంచి ప్రయాణీకులను ఎక్కించు కుంటున్నాయి. లక్‌డికాపూల్, మొహదీపట్నం, రేతిబౌలిల నుంచి కూడా పదుల సంఖ్యలో బస్సులు రాకపోకలు సాగిస్తున్నాయి. ఈ బస్సుల వల్ల ట్రాఫిక్ జాంలు తప్పడం లేదు. మొహదీపట్నం లోని సరోజిని దేవి కంటి ఆసుపత్రి, రేతిబౌలి ప్రాంతంలో ట్రావెల్స్ బస్సులు, వాటి కోసం ప్రయాణీకులను తరలించే మినీ బస్సులు, కార్లు అడ్డదిడ్డంగా రోడ్లపై నిలు పుతుండడంతో అసలే రద్దీగా వుండే ఈ మార్గం మరింత ట్రాఫిక్ జాంకు దారితీస్తోంది. ఇదే సమయంలో ట్యాంక్‌బండ్, లిబర్టీ, బషీర్‌బాగ్, సికింద్రాబాద్ తదితర పా ంతాలలోనూ ట్రావెల్స్ బస్సుల రాకపోకలతో వాహనదారులతో పాటు సమీపంలోని బస్తీ వాసులకు ఇక్కట్లు తప్పడం లేదు. ఇక పికప్ పాయింట్ల గురించి చెప్పుకుంటే మరీ విచిత్రంగా వుంటుంది. ఆర్టీసీ బస్సులు, ఆటోలు, ఇతర వాహనాలకు ఒక్కోచోట నిలిపేందుకు సౌకర్యాలు వుండగా ట్రావెల్స్ బస్సులు మాత్రం తమ ఇషానుసా రం రోడ్లపై అంతా తమదే అన్నట్లుగా నిలిపి వేస్తున్నారు. ఈ పికప్ పాయింట్లన్నీ ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా వున్న ప్రాంతాలలో వుండడంతో ప్రైవేటు బస్సులు ఆగగానే ఒక్కసారిగా ట్రాఫిక్ స్తంభించి పోతోంది. ట్రావెల్స్ బస్సులు వచ్చేందుకు పావుగంట ముందు మినీ బస్సులు రోడ్లపై తిష్టవేస్తాయి. ఈ బస్సుల వెనకాల లేదా పక్కనే ట్రావెల్స్ బస్సులను డ్రైవర్లు ఆపుతున్నారు. దీంతో ఆయా ప్రాంతాలలో గంటల తరపడి ట్రాఫిక్ నిలిచిపోతూ వాహాదారులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయి. ఇది ఏదో ఒక్కరోజు అనుకుంటే పొరపాటు ...జంట నగరాలతో పాటు శివార్లలోని అనేక చోట్ల ట్రావెల్స్ బస్సుల వల్ల కలుగుతున్న ఇబ్బందులు ఇవి. వాస్తవానికి రాత్రి పది గంటల తరువాతే ట్రావెల్స్ బస్సులు నగర రోడ్లపై రావాలని నిబంధన వున్నా చాలాచోట్ల ఎనిమిది గంటల నుంచే వస్తుండడం విశేషం. ఈ విషయంలో ఆయా ప్రాం తాల పోలీసులు గప్‌చిప్‌గా వుంటుండడం విమర్శలకు తావిస్తోంది.

**ట్రావెల్స్ బస్సులను శివారు ప్రాంతాలకు తరలింపు ఎప్పుడు?**

ఇదిలా వుండగా ట్రావెల్స్ బస్సులను నగరంలోకి రాకుండా, పూర్తిగా శివారు ప్రాంతాల నుంచి బయలుదేరేందుకు వీలుగా ప్రభుత్వం పదేళ్ల క్రితం రూపొందించిన ప్రణాళిక అతీగతీ లేకుండా పోయింది. శివార్లలోని ప్రభుత్వ భూములను ఇందుకోసం సర్వే కూడా చేశారు. పది చోట్ల అప్పట్లో ఐదేసి ఎకరాల చొప్పున రవాణా శాఖకు రెవెన్యూ శాఖ భూములు ఇచ్చినా దీనికి సంబం ధించిన ప్రతిపాదన ఎక్కడి వరకు వచ్చిందనేది ఎవరికీ తెలియకుండా వుంది. కొన్నిచోట్ల ఈ భూములు అన్యక్రాంతం కాగా ఇంకొన్నిచోట్ల ఖాళీగా వున్నాయి. ఒకవేళ కుదరకుంటే రాత్రి 11 గంటలు లేదా 12 గంటల తరువాత వచ్చే విధంగా చూ డాలని వారు కోరుతున్నారు.



# కోడి గెలిచింది!

**● పత్తాలేని పోలీసులు ● అడ్డు అదుపులేని జూదాలు**

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జనవరి 14, ప్రభాతవార్త:** అనుమతులు లేవంటూ హెచ్చరించిన పోలీసులు రాజకీయ ఒత్తిళ్లకు పత్తా లేకపోవడంతో కోడి పందాల రాయుళ్లు చెలరేగిపోయారు. ఎన్నికల సమయంలో జరుగుతున్న సంక్రాంతికి అనధికార అనుమతులుతో యదేచ్ఛగా పందాలు జరుగుతు న్నాయి.

కోడిపందాలతో పాటు మద్యం, గుండాట, పేకాట శిబిరాలతో తిరునాళ్ళను తలపించాయి. ఎక్కడికక్కడ పందాలు నిర్వహణకు బరులను ఏర్పాటు చేసిన జూదరులు అనుమతి లేదంటూ హెచ్చరికలు జారీ చేసినా ఏమాత్రం ఖాతరు చేయ లేదు. స్థానికులే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి కూడా తరలివచ్చి పందాల్లో పాల్గొన్నారు. వైఎస్సా ర్‌సిపి నాయకులు పట్టుబట్టి అనుమతులు ఇప్పిం చేందుకు ఒత్తిళ్లు తేవడంతో పోలీసులు చేతులెత్తే శారు. దీంతో కోడిపందాలవద్ద బడాబాబులు కార్లతో పాటు, వేలాది వాహనాలు బారులు తీరాయి. సందడిగా మారిన పందాల బరువు నిర్వాహకులు కోడి పందాలతోపాటు పేకాట, గుండాట, మద్యం అమ్మకాలకు పెద్ద మొత్తంలో డబ్బులు వసూళ్ల చేశారు. మొదటి రోజు కావడంతో కొంత సందిగ్ధత నెలకొన్న ఆలస్యంగా ప్రారంభమైన పందాలు క్షణాల్లోనే ఊపందుకు న్నాయి. పందెం రాయుళ్లకు కావాల్సి న సకల సౌకర్యాలను నిర్వాహకులు ఏర్పాటు చేశారు. పందెం రాయుళ్లతో పాటు కొందరు నేతలు కూడా వీటిని తిలకించేందుకు తరలివచ్చారు. సంక్రాంతి సంబరాలకు పేరెన్నికగన్న జిల్లాల్లో వందల సంఖ్యలో పందాలు జరగ్గా లక్షల్లో చేతులు మారాయి. ముందుగా కఠిన చర్యలు పూనుకున్న పోలీసులపై చూసి చూడనట్లు వ్యవహరించడంతో గ్రామాల్లో జంకూ బొంకూ లేకుండా బహిరంగం గానే పందాలు నిర్వహించారు. కోడి పందాలు, గుండాట, పేకాట ఆడుతూ మొత్తంగా కోట్లలో చేతులు మారినట్లు అంచనా వేస్తున్నారు. మూడు రోజుల పాటు జరగనున్న ఈ పందాలు రెండో రోజు మరింత ప్రతిష్టాత్మకంగా జరిగేందుకు అవ కాశం ఉంది. పందాలవద్ద స్టాల్స్‌ని కూడా ఏర్పాటు చేసి అధికార పార్టీ నేతలే వాటిని ప్రారంభించారు.

# టి20 సిరీస్ కైవసం చేసుకున్న భారత్

## ఆరు వికెట్ల తేడాతో అఫ్ఘాన్‌పై గెలుపు

**ఇండోర్, జనవరి 14 :** కొత్త ఏడాదిలో టీమిండియా మంచి జోష్‌తో ఉంది. ఆల్‌రౌండ్‌ప్రదర్శనతో మరో విజయం సాధించింది. మూడు టి20ల సిరీస్‌లోభాగంగా ఆఫ్ఘనిస్తాన్‌తోజరిగిన రెండో మ్యాచ్‌లో టీమిండియా ఆరు వికెట్ల తేడాతో గెలుపొందింది. సిరీస్ కైవసంచేసుకుంది. శివమ్‌దూబె 32 బంతుల్లోఐదుఫోర్లు నాలుగు సిక్స్‌లతో 63 పరుగులుచేసినాటౌట్‌గా నిలిచాడు. యశస్విజైస్వాల్ 35 బంతుల్లో ఐదు ఫోర్లు ఆరుసిక్స్‌లతో 68 సరుగులుచేసి అర్ధసెంచరీలు సాధించారు. భారత్ విజయానికి ఇద్దరూ కీలకంగా నిలిచారు. తొలుత బ్యాటింగ్‌చేసిన ఆఫ్ఘనిస్థాన్ నిర్ణీత 20 ఓవర్లలో 172 పరుగులకు ఆలౌట్ అయింది. ఇబ్రహీమ్ జద్రాన్ 35 బంతుల్లో ఐదు ఫోర్లు నాలుగుసిక్స్‌లతో సహా 57 పరుగులుచేసి అర్ధశతకం సాధించాడు. భారత బౌలర్లలో అర్షదీప్‌సింగ్ 32 పరుగులిచ్చి మూడు వికెట్లు తీసాడు. రవిబిష్ణోయ్ 39 పరుగులిచ్చి రెండు వికెట్లు తీసాడు. అక్షర్‌పటేల్ 17 పరుగలిచ్చి 2 వికెట్లు తీపి ఆఫ్ఘన్ పతనం శాసించారు. శివమ్‌దూబెకు ఒక వికెట్ దకినకంది. తర్వాత లక్ష్యఛేదనకు దిగిన టీమిండియా దూబే,యశస్వి సిక్సర్ల మోతకు 20 ఓవర్లలో నాలుగు వికెట్లకు లక్ష్యం అధిగమించింది. కోహ్లీ 16 బంతుల్లో ఐదుఫోర్లతో 29, రింకూసింగ్ తొమ్మిదిపరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. ఈ గెలుపుతో మూడు టి20ల సిరీస్‌ను టీమిండియా 2-0తో మరో మ్యాచ్ మిగిలి ఉండగానే కవైసం చేసుకుంది. టీమిండియాకు తొలి ఓవర్‌లోనే గట్టిషాక్ తగిలింది. కెప్టెన్ రోహిత్‌శర్మ మరోసారి డకౌట్ అయ్యాడు. ఫజలక్ ఫరూఖీ బౌలింగ్‌లో క్లీన్ బౌల్డ్ అయ్యాడు. క్రీజులోకి వచ్చిన కోహ్లీతో కలిసి మరో ఓపెనర్ యశస్విజైస్వాల్ ధాటిగా ఆడాడు. ఇద్దరూ పోటీపడి బౌండరీలు బాదడంతో టీమిండియా ఐదు ఓవర్లలోనే 60 పరుగులుచేసింది. ప్రమాదకరంగా మారిన ఈ జోడీని నవీన్ ఉల్‌హక్ విడదీసాడు. కోహ్లీ 16 బంతుల్లో ఐదు ఫోర్లతో 29పరుగులుచేస్తే ఆతడినిక్యాచౌట్‌గా పెవిలియన్ చేర్చాడు. రెండో వికెట్‌కు 57 పరుగుల భాగస్వామ్యం తెరపడింది.క్రీజులోకి వచ్చిన శివమ్‌దూబే, యశస్విజైస్వాల్ సిక్సర్లమోత మోగించారు. మహ్మద్ నబీ వేసిన 10వ ఓవర్ తొలతి బంతికి



క్విక్ సింగిల్ తీసి 27 బంతుల్లో యశస్వి అర్ధశతకం పూర్తిచేసాడు. ఈ ఓవర్‌లో శివమ్‌దూబే హ్యాట్రిక్ సిక్స్‌లు బాదాడు. తర్వాత ఇద్దరు సిక్సర్లపరంగా పోటీపడ్డారు. హక్ వేసిన 12వ ఓవర్‌లో దూబే మూడు బౌండరీలు బాది 22 బంతుల్లో అర్ధసెంచరీ సాధించాడు. ఈ జోడీని కరీమ్ జనత్ విడదీసాడు. జైస్వాల్‌ను క్యాచౌట్‌గా పెవిలియన్‌చేర్చాడు. మూడో వికెట్‌కు నమోదయిన 92 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. క్రీజులోకి వచ్చిన జితేశ్‌శర్మ డకౌట్ అయ్యాడు. రింకూసింగ్ సాయంతో శివందూబె భారత్‌కు విజయం తెచ్చాడు.

# వాసన్‌పర్తి - ఉప్పల్ మధ్య విద్యుదీకరణ పనులు పూర్తి

**రాకపోకలు ప్రారంభం, సిబ్బందిని అభినందించిన జిఎం**

**హైదరాబాద్, జనవరి 14, ప్రభాతవార్త:** కాజీపేట-బలార్షా రైల్వేలైన్ విద్యుదీకరణలో భాగంగా ఉప్పల్ - హాసన్‌పర్తి మధ్య 12.7 కిలోమీటర్ల విద్యుదీకరణ పనులతో పాటు మూడోలైన్ పనులు పూర్తి కావడంతో ఆదివారం నుంచి రాకపోకలు ప్రారంభమయ్యాయి. పనులను సకాలంలో పూర్తి చేసినందుకు సికింద్రాబాద్ డివిజన్ నిర్మాణ సంస్థ సిబ్బందిని దక్షిణ మధ్యరైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ అభినందించారు. ఉత్తర, దక్షిణ భారతాన్ని కలుపుతూ ఉన్న ఈ గ్రాండ్ ట్రంక్ రూట్‌లో ఈ ప్రాజెక్టు కింద 131.7 కిలోమీటర్ల పరిధిలో పనులు పూర్తయ్యాయని అధికారులు తెలిపారు. విద్యుదీకరణ పనులు పూర్తవడంతో ప్యాసింజర్, సరకు రవాణాకు మరింత అందుబాటులోకి వచ్చిందని చెప్పారు. ఈ సెక్షన్ తెలంగాణ-మహారాష్ట్ర పరిధిలోకి వస్తుంది, గ్రాండ్ ట్రంక్ రూట్‌లో ఉన్న ఈ మెయిన్‌లైన్ ప్యాసింజర్, సరుకు రవాణా రెండింటిలో నిరంతర వృద్ధిని సాధిస్తోందని అధికారులు వివరించారు.

# అసెంబ్లీ వ్యవహారాల సలహాదారుగా ప్రసన్నకుమార్ సూర్యదేవర నియామకం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 14:** తెలంగాణ అసెంబ్లీ వ్యవహారాల సలహాదారుగా ప్రసన్నకుమార్ సూర్యదేవర నియమితులయ్యారు. శాసన వ్యవస్థ సచివాలయం పనితీరును మరింత సమర్థవంతం చేసేందుకు ప్రసన్నకుమార్‌ను సలహాదారుగా నియామకం చేశారు. ఈమేరకు అసెంబ్లీ కార్యదర్శి డాక్టర్ వేదాంతం నరసింహాచార్యులు ఉత్తర్వులు జారీ చేశారు. ప్రసన్నకుమార్ భారత ప్రభుత్వంలో విభిన్న హోదాల్లో దాదాపు 30 ఏళ్ల పాటు విశిష్ట సేవలందించారు. గతంలో ఐదేళ్ల పాటు లోక్‌సభ స్పీకర్‌కు ఓఎస్డీగా పని చేశారు. చట్టసభల గురించి ప్రజల్లో అవగాహన పెంచాలన్న అప్పటి లోక్‌సభ స్పీకర్ లక్ష్యానికి అనుగుణంగా పార్లమెంట్ సమావేశాల ప్రత్యక్ష ప్రసారం కోసం లోక్‌సభ టీవీ ఏర్పాటు చేయడంలో కీలక పాత్ర పోషించారు. భారత ఉపరాష్ట్రపతి కార్యాలయంలో జాయింట్ డైరెక్టర్‌గా,డైరెక్టర్‌గా ఆరేళ్లకు పైగా పనిచేశారు. రాజ్యసభ టీవీ వ్యవస్థాపకులో కూడా కీలక పాత్ర పోషించారు. తర్వాత మూడేళ్ల పాటు ఢిల్లీ అసెంబ్లీకు కార్యదర్శిగా పనిచేశారు. తర్వాత భారత ప్రధాన న్యాయమూర్తి కార్యాలయంలో ఓఎస్డీగా తర్వాత భారత సుప్రీంకోర్టులో రిజిస్ట్రార్‌గా కూడా కొంతకాలం పనిచేశారు. ఆరంభంలో ఢిల్లీలో ఆకాశవాణి వార్తా విభాగంలో తెలుగులో న్యూస్ కాస్టర్‌గా, విభాగాధిపదిగతా పనిచేశారు. ఖమ్మం జిల్లాకు చెందిన ప్రసన్నకుమార్ ఇంటర్ వరకు జిల్లాలోని ప్రభుత్వ కాలేజీలో చదివారు. తర్వాత కర్నూల్‌లో సిల్వర్ జూబ్లీ ప్రభుత్వ రెసెడెన్షియల్ కాలేజీలో సైన్స్‌లో పట్టా పొందారు. తర్వాత ఢిల్లీలో జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ నుంచి పర్యావరణ శాస్త్రంలో ఎమ్మెస్సీ, ఎంఫిల్ డిగ్రీలు పూర్తి చేశారు. ఢిల్లీ విశ్వవిద్యాలయంలో న్యాయశాస్త్రంలో డిగ్రీ పొందారు.

# భారత్ న్యాయ్‌యాత్రలో పాల్గొన్న సిఎం రేవంత్

**డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, షర్మిల, రఘువీరారెడ్డి**

**రాహుల్ న్యాయ్‌యాత్రలో తెలంగాణ ఆర్టీసి బస్సు**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 14:** రాహుల్‌గాంధీ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన భారత్ న్యాయ్ యాత్ర ఆదివారంనాడు ప్రారంభ మైంది. ఏఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే జెండా ఊపి యాత్రను ప్రారంభించారు. మణి పూర్‌లోని తౌంబౌవ్ జిల్లా ఖోంజోవ్ గ్రామం నుంచి భారత్ జోడో న్యాయ్ యాత్ర ప్రారంభ మైంది. పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, రాష్ట్రాల కాంగ్రెస్ అధ్యక్షులు, ఆయా రాష్ట్రాల పార్టీ ఇన్‌చార్జీలు పాల్గొన్నారు. భారత్ న్యాయ్ యాత్రకు తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డి,డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, వైఎస్ షర్మిల, మాజీ మంత్రి రఘువీరారెడ్డి, చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి కూడా పాల్గొన్నారు. భారత్ జోడో న్యాయ్ యాత్ర దేశ రాజకీయాలకు ఒక పరివర్తన క్షణమని జైరామ్ రమేశ్ పేర్కొన్నారు. గతంలో చేసిన పాదయాత్ర పార్టీలో కొత్త ఉత్సాహాన్ని ఇచ్చిందని, ఈ పాదయాత్ర కొనసాగింపుగానే న్యాయ్ యాత్ర చేపడుతున్నామన్నారు. ఈ ప్రయాణం మణిపూర్ నుంచి ముంబాయి వరకు ఉంటుందని, ముంబాయిలో ముగింపు సభ ఉంటుందన్నారు.

**రాహుల్ న్యాయయాత్రలో తెలంగాణ ఆర్టీసి బస్సు**

శాంతి,ప్రేమ, సౌభ్రాతృత్వం, అందరికీ న్యాయం లక్ష్యంతో చేపట్టిన రాహుల్ యాత్రలో తెలంగాణకు చెందిన ఎసి బస్సును కూడా కార్యకర్తల సౌకర్యార్థం వినియోగిస్తున్నారు. ఆర్టీసికి చెందిన టిఎస్ 09జిఎఫ్ 8055 నంబర్ గల ఈ బస్సును రాహుల్ గాంధీ కూడా వినియో గించుకునేందుకు అనువుగా సౌకర్యాలు అందుబాటులోకి తెచ్చారు.

పశ్చిమభారత్ నుంచి తూర్పుభారత్ వరకు సాగేలా యాత్రను రూపొందించిన విషయం తెలిసిందే. 6,713 కిలోమీటర్లు ఉండే ఈ యాత్రలో మణిపూర్ నుంచి ముంబై వరకు సాగుతుంది. 15 రాష్ట్రాలు, 110 లోక్‌సభ నియోజకవర్గాలు, 337 శాసనసభ నియోజకవర్గాల మీదుగా 67 రోజుల పాటు ఉంటుంది. ముంబాయిలో ఈ యాత్ర ముగియనుంది

# పతంగుల ఆటలో ముగ్గురు మృతి

≫ పేట్‌బషీరాబాద్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. పండుగ రోజు కుమారుడు మృతి చెందడంతో శోక సముద్రంలో మునిగిపోయింది కుటుంబం.

సహచర ఉద్యోగి ఇంట్లో కుమారుడు మృతి చెందడంతో అల్వాల్ పోలీస్‌స్టేషన్‌లో విషాదచాయలు అలుముకున్నాయి.

ఇదిలా ఉంటే..మరోచోట గాలిపటం ఎగురవేస్తూ ఓ బాలుడు భవనంపై నుంచి కిందపడి దుర్మరణం పాలయ్యాడు. ఏపీలోని ఒంగోల్ జిల్లా అద్దంకి గ్రామానికి చెందిన వెంకటేశ్వర్లు వృత్తిరీత్యా తాపీ మేస్త్రీగా బతుకుతెరువు కోసం ఐదేళ్లక్రితం నగరానికి వచ్చి నాగోల్‌లో ఇంటిని అద్దెకు తీసుకొని భార్య ఇద్దరు పిల్లలతో జీవనం సాగిస్తున్న వెంకటేశ్వర్లు..కుమారుడు శివకుమార్ (13) నాగోల్‌లోని ప్రభుత్వ పాఠశాలలో ఎనిమిదవ తరగతి చదువుతున్నాడు.

పక్క బిల్డింగ్‌పైకి వెళ్లి తోటి స్నేహితులతో గాలిపటం ఎగురవేస్తున్నాడు. అంతలో ఓ కుక్క అతడి మీదకు రావడంతో..దాని బారి నుంచి తప్పించుకునేందుకు వెనక్కి ఎవళ్తూ భవనంపై నుంచి పడిపోయాడు. తీవ్ర గాయాలతో బాలుడు శివకుమార్ చనిపోయాడు. అతడి తల్లిదండ్రులు నాగోల్ పీఎస్‌లో ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

# ఆన్‌లైన్ పెట్టుబడులు, పార్ట్‌టైం జాబుల పేరిట టోకరా

**సిసిఎస్‌కు చిక్కిన హరియాణా కేడీలు**

**హైదరాబాద్, జనవరి 14, ప్రభాతవార్త:** ఆన్‌లైన్‌లో పెట్టుబడులు, పార్ట్‌టైం జాబుల పేరిట అమాయకులను ముంచుతున్న హరియాణాకు చెందిన ఇద్దరు కేడీలను సిసిఎస్ పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల తరపున వున్న ఓ బ్యాంకు ఖాతాలోని రూ. ఆరు లక్షలను, ఇంకొన్ని వస్తువులను జప్తు చేశారు. వివరాలను సిసిఎస్ జాయింట్ సిపి రంగనాథ్ ఆదివారం మీడియాకు తెలిపారు. ఫరీదాబాద్‌కు చెందిన హిమాంశు (30), ప్రవీణ్ (22) తప్పుడు పేర్లతో ఆధార్ కార్డులు, పాన్‌కార్డులు, బ్యాంకు ఖాతాలు తెరిచేవారు. అనంతరం ఆన్‌లైన్‌లో పెట్టుబడులు, మంచి జీతాలతో పార్ట్‌టైం జాబుల పేరిట అమాయకులను ముంచేవారు. ఢిల్లీకి చెందిన దేవేందర్ పాంచాల్ ఆదేశాల మేరకు వీరిద్దరు ఇలాంటి నేరాలు చేయసాగారు.ఈ క్రమంలోనే ఇతను ఐసిఐసిఐ బ్యాంకు ఖాతాను రుచిక పేరిట తెరిచి అందులో రెండున్నర కోట్ల రూపాయలను మోసపూరితంగా వచ్చేలా చేసుకున్నాడు. కాగా ప్రవీణ్, హిమాంశు మోసాల బారిన హైదరాబాద్‌కు చెందిన ఓ బాధితుడు పడ్డాడు. దీంతో బాధితుడు సిసిఎస్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసిన పోలీసులు ఇద్దరు నిందితులను శనివారం ఢిల్లీలో అరెస్టుచేసి హైదరాబాద్‌కు తరలించి ఇక్కడి కోర్టులో హాజరుపరిచి చంచల్‌గూడ జైలుకు తరలించారు.

# మోడీ రాకముందు తెలంగాణలో ఐఎస్ఐ ఏజెంట్లు ఉండేవారు

**నేడు ఆదివాసుల అభివృద్ధి పథకానికి ప్రధాని శ్రీకారం**

**గతంలో చేసిన తప్పులు సరిదిద్దుకునేందుకే**

**రాహుల్‌గాంధీ న్యాయ్‌యాత్ర : కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి**

**హైదరాబాద్, జనవరి 14, ప్రభాతవార్త:** దేశ్యాప్తంగా ప్రధానిమంత్రి నరేంద్రమోడి ఆదివాసుల అభివృద్ధి పథకానికి సోమవారం శంకుస్థాపన చేయనున్నారని కేంద్రమంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో కిషన్‌రెడ్డి మాట్లాడారు. దేశావ్యాప్తంగా నిర్లక్ష్యానికి గురైన 75 గిరిజన తెగల కోసం రూ.24,104 కోట్ల కేబినెట్ ఆమోదించిందని, మొదటి విడతలో దేశ వ్యాప్తంగా 100 జిల్లాలో అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. గిరిజనుల సంక్షేమం కోసం ప్రధాని నరేంద్రమోడి అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నారని అన్నారు. ప్రధాని మంత్రి ఆదివాసుల అభివృద్ధి పథకం ప్రారంభం అవుతుందన్నారు. బిజెపికి అధికారంలోకి వచ్చిన తరువాత ఒక దళిత బిడ్డను, రెండోసారి ఆదివాసి బిడ్డను రాష్ట్రపతిని చేసిన తీరు ప్రధాని మోడి దళిత, గిరిజన బిడ్డలకు ఇచ్చే ప్రాధాన్యతకు అద్దం పడుతుందన్నారు. గిరిజన లబ్ధిదారులను గుర్తించి వారికి లక్ష ఇళ్లు అందించనున్నామని వెల్లడించారు. వేయికిలోమీటర్ల వరకు గిరిజన ప్రాంతాలలో రోడ్లు వేస్తామన్నారు. 100 మొబైల్ మెడికల్ యూనిట్స్ ఆయా ప్రాంతాల్లో అందుబాటులో ఉంటాయని స్పష్టం చేశారు. 100 వసతి గృహాలు, 200 కమ్యునిటీ హాళ్లు నిర్మాణం చేపట్టబోతున్నామని హర్షం వ్యక్తం చేశారు.

గిరిజనులకు ఆయూష్మాన్ కార్డులు, ఆధార్‌కార్డులు అందిస్తామన్నారు. 18 రాష్ట్రాలలో 22వేల గ్రామాల్లో 39 లక్షల వరకు 75 తెగలకు చెందిన గిరిజనులు నివసిస్తున్నారని పేర్కొన్నారు. గిరిజనులకు కనీస మౌలిక సదుపాయాలు రోడ్లు, నీరు, ఇళ్లు, పాఠశాలలు, ఆరోగ్య కేంద్రాలు, అంగన్‌వాడీల వంటి సౌకర్యాలు కల్పించాలనే విప్లవాత్మక నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకుందన్నారు. గిరిజన తెగలకు 499016 కుల ధృవీకరణ సర్టిఫికెట్లు, రేషన్‌కార్డులను సోమవారం అందజేస్తామని వివరించారు. మూడు లక్షల ఆదివాసీల విద్యార్థులకు ఏకలవ్య మోడల్ రెసిడెన్సీ స్కూల్,



ట్రైబల్ యూనివర్సిటీని తెలంగాణాకు కేటాయించిందన్నారు. యూనివర్సిటీ ఏర్పాటు అయితే గిరిజన విద్యార్థుల బతులకు మారుతాయన్నారు. యూనివర్సిటీ నిర్మాణానికి సమయం పడుతుందని, అందుకే తాత్కాలిక యూనివర్సిటీ ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. ట్రైబల్ మ్యూజియాన్ని ఏర్పాటు చేయబోతున్నామన్నారు. తెలంగాణలో ఆదివాసీలు ఎక్కువగా ఎవనుకబడిన ప్రాంతాలు, భూపాలపల్లి, ఆసిఫాబాద్, భద్రాచలం ప్రాంతాలుగా గుర్తించామన్నారు. ట్రైబల్ టూరిజంను అభివృద్ధి చేయడంపై కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. సోమవారం ప్రధానమంత్రి నరేంద్రమోడి 18 రాష్ట్రాల గిరిజనులతో వర్చువల్‌గా మాట్లాడుతారన్నారు. ఆదివాసీల అభివృద్ధి పథకంలో గిరిజనులకు సంపూర్ణ సాధికారత లభిస్తుందన్న ఆశాభావాన్ని కేంద్ర మంత్రి వ్యక్తంచేశారు. దేశంలో నరేంద్రమోడి ప్రభుత్వం రాకముందు తెలంగాణలో ఐఎస్ఐ ఏజెంట్లు ఉండేవారని అన్నారు. హైదరాబాద్‌లో గోకుల్‌చాట్, దిల్‌సుఖ్‌నగర్, లుంబిని పార్కులలో బాంబ్‌బ్లాస్ జరిగిందన్నారు. పాకిస్థాన్ ఐఎస్ఐ భారత్‌ను తన గుప్పెట్లో పెట్టుకోవాలని చూసిందన్నారు. ఇప్పుడు భారత్‌లో పరిస్థితులు భిన్నంగా ఉన్నాయన్నారు. మోడీ ప్రధాని అయిన తరువాత ఈ పది సంవత్సరాలలో మతకలహాలు లేవన్నారు. కర్ఫ్యూలు లేవన్నారు. నరేంద్రమోడీ సార్థ్యంలో ప్రపంచంలో పాకిస్థాన్‌ను ఏకాకిగా నిలబెట్టామన్నారు. ప్రజల ఆకాంక్షలు అర్థం చేసుకునే పరిస్థితి కాంగ్రెస్ పార్టీలో లేదన్నారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ దిగజారిపోతుందన్నారు. సిఎం కెసిఆర్ నెలలో 25 రోజులు సచివాలయం రాకుండా ఫాంహౌజ్‌లో ఉండేవారి అన్నారు.

# వచ్చే నెల 17 నుంచి జనంలోకి కెసిఆర్!

**తిరిగి సభలలో పాల్గొనే అవకాశం**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 14:** బిఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఇక జనంలోకి రానున్నారు. తుంటి ఎముక శస్త్ర చికిత్స జరిగిన తర్వాత ఆయన మూడు వారాలకు పైగా విశ్రాంతి తీసుకున్నారు. తాజాగా ఆయన కోలుకుని నడిచేందుకు యత్నాలు చేస్తున్నట్లు సమాచారం. కాగా. వచ్చే నెల 17న కెసిఆర్ పుట్టిన రోజు. ఆ రోజు నుంచి పార్టీ కార్యాలయం తెలంగాణ భవన్‌కు ప్రతి రోజు వస్తారని విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది.

ముఖ్యనేతలను,శ్రేణులను కలుస్తారని సమాచారం. మునిపటిలా ఆయన ఫిట్‌గా ఉంటారని, తన పుట్టిన రోజు తెలంగాణ భవన్‌కు వచ్చి లోక్‌సభ ఎన్నికలు, సమస్యలపై చర్చిస్తారని సమాచారం. స్థానిక సమస్యలను నేతలు కెసిఆర్‌కు వివరించే అవకాశం ఉంది. లోక్‌సభ ఎన్నికల సన్నాహక సమావేశాలను వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఈనెల 3వ తేదీ నుంచి నిర్వహిస్తున్నారు. సమావేశాలకు సంబంధించి ఫోన్‌లో సలహాలు, సూచనలు కెసిఆర్ ఇస్తున్నట్లు సమాచారం. ఈనెల 22వ తేదీన సమావేశాలు ముగిస్తాయి. ఇదిలా ఉండగా, ఫిబ్రవరి 20 తర్వాత నియోజకవర్గ పర్యటనలకు వెళతారని, గజ్వేల్‌లో తొలి పర్యటన ఉంటుందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

అసెంబ్లీ ఎన్నికల సమయంలో వరంగల్‌లో బహిరంగ సభ నిర్వహిస్తామని బిఆర్ఎస్ ప్రకటించింది. వివిధ కారణాలతో వీలు కాలేదు. లోక్‌సభ ఎన్నికలకు షెడ్యూల్ వచ్చే లోపు సభ నిర్వహించాలని కెసిఆర్ భావిస్తున్నారని సమాచారం. కాంగ్రెస్,బిజెపి లక్ష్యంగా సభ జరగనుంది. లోక్‌సభ ఎన్నికల్లో సత్తా చాటాలని బిఆర్ఎస్ పార్టీ భావిస్తోంది. మెజారిటీ సీట్లు సాధించాలని లక్ష్యంగా పెట్టుకుందన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో జరిగిన తప్పులు జరగొద్దని ఆచితూచి అడుగులు వేస్తుంది.

**మరోవైపు వ్యవసాయంపై దృష్టి పెట్టిన మాజీ సిఎం కెసిఆర్**

తుంటి మార్పిడి సర్జరీ నుంచి కోలుకుంటున్న మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ మరోవైపు వ్యవసాయంపై దృష్టి పెట్టారని సమాచారం. 10 రోజుల్లో ఫామ్‌హౌస్‌కు వచ్చి పంటల సాగు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు వంటి మామిడిలోని ఓ ఎరువుల దుకాణం యజమానికి కెసిఆర్ ఫోన్ చేశారు. అవసరమైన ఎరువులు, విత్తనాలు పంపించాలని సూచించారు. ఈ విషయం సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది.

# 'గుంటూరు కారం' మూవీపై షారూఖ్ ఇంట్రెస్టింగ్ పోస్ట్....

టాలీవుడ్ సూపర్‌స్టార్ మహేష్‌బాబు హీరోగా త్రివిక్రమ్ తెరకెక్కించిన చిత్రం గుంటూరు కారం.. ప్రస్తుతం మంచి టాక్‌తో థియేటర్లలో కొనసాగుతోంది.. శ్రీలీల, మీనాక్షిచౌదరి హీరోయిన్లుగా నటించారు. ఈచిత్రాన్ని హారిక అండ్ హాసిని క్రియేషన్స్ సంస్థ నిర్మించింది. థమన్ సంగీతం అందిస్తున్నారు. ఈ మూవీలో మహేష్‌బాబు మాస్ యాక్టింగ్‌కి అందరి నుంచి మంచి క్రేజ్ లభి



స్తోంది.. తాజాగా గుంటూరు కారం సినిమా గురించి బాలీవుడ్ బాద్షా షారూఖ్‌ఖాన్ తన ట్విట్టర్‌లో ఒక ఆసక్తికరమైన పోస్ట్‌ను పెట్టారు.. నా ఫ్రెండ్ మహేష్‌బాబు నటించిన యాక్షన్, ఎమోషనల్, మాస్ ఎంటర్‌టైనర్ గుంటూరుకారం మూవీ చూడాలని ఉందని ఈమూని ట్రైలర్‌ను అలాగే హీరో మహేష్‌బాబుని ట్యాగ్ చేశారాయన. అయితే ఈమూవీ చూసిన అనంతరం షారూఖ్ ఎలాంటి రివ్వ్యూ అందిస్తారనే ఆసక్తి అందరిలోనూ ఉంది.. ప్రస్తుతం ఈ ట్వీట్ వైరల్ అవుతోంది.

# దోశలు వేసిన గ్లోబల్‌స్టార్



టాలీవుడ్ స్టార్‌హీరో , మెగాస్టార్ చిరంజీవి తనయుడు రామ్‌చరణ్ తాజాగా దోశలు వేస్తూ కన్పించారు.. ఈ వీడియోను కొణిదెల ఉపాసన సోషల్ మీడియాలో షేర్ చేశారు.. వీరిద్దరు దోశలు వేస్తున్న వీడియోలను ఫ్యాన్స్ జత చేస్తూ కామెంట్లు పెడుతున్నారు. తండ్రికి తగ్గట్టుగా కొడుకు రామ్‌చరణ్ కూడ దోశ వేస్తున్న వీడియో పట్ల ఫ్యాన్స్ సంతోష ం వ్యక్తంచేస్తున్నారు. హీరో రామ్ చరణ్ మూవీ గేమ్‌చేంజర్‌కు సంబంధించి మేకర్స్ ఎలాంటి అప్‌డేట్ ఇవ్వకపోవటం పట్ల అభిమానులు ఒకింత నిరాశతో ఉనానరు. ఈచిత్రం తర్వాత రామ్‌చరణ్ ఉప్పెన ఫేం దర్శకుడు బుచ్చిబాబుతో మరొక పాన్ ఇండియా మూవీచేస్తున్నారు. ఈచిత్రంపై ప్రేక్షకులు, అభిమానుల్లో భారీ అంచనాలు ఏర్పడ్డాయి..

# ప్రభాస్, మారుతి సినిమా విశేషాలు...




తాజాగా పాన్‌ఇండియా హీరో ప్రభాస్ హీరోగా చేస్తున్న పలు చిత్రాల్లో అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్న సినిమా దర్శకుడు మారుతితో చేస్తున్నది ఒకటుంది.. మరి ఈసినిమా కంప్లీట్‌గా ఫ్యాన్స్ కోసమే అన్నట్టుగా మేకర్స్ తెరకెక్కిస్తు న్నారు.. ఈచిత్రంపై ఇపుడు మంచి బజ్ నెలకొంది..తాజాగా ఈసినిమా ఫస్ట్‌లుక్ టైటిల్‌ను మేకర్స్ రిలీజ్ చేస్తున్నారు. దీనిపై ఆసక్తిక రమైన టాక్ వచ్చింది.. ఈసినిమాకు మేకర్స్ రాజా సాబ్ అనే టైటిల్ రివీల్ చేస్తారనే బజ్ విన్పిస్తోంది.. ఇక ఫస్ట్ లుక్‌గా ఓ మాస్ లుక్ పోస్టర్‌ను ప్రభాస్‌పై విడు దల చేయ న్నారని తెలిసింది.. అయితే వాస్తవం తెలియాల్సి ఉంది.. ఈ సినిమా తో మాళవిక మోహనన్ టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇవ్వ బోతోంది.. ఈచిత్రా న్ని పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ ప్రతిష్టా త్మకంగా నిర్మిస్తోంది.

# ఆన్‌లైన్‌లో రికార్డుస్థాయి కలెక్షన్లు

యంగ్ అంట్ టాలెంటెడ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో, తేజ సజ్జ ప్రధాన పాత్రలో నటించిన సూపర్‌హీరో మూవీ హను-మాన్.. థియేటర్లలో రిలీజ్ అయి ప్రేక్షకులను, అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటోంది.. ఈ చిత్రం బాక్సాఫీసు వద్ద భారీ వసూళ్లతో దూసుకు




పోతోంది. ఈచిత్రం ఆన్‌లైన్‌లో ఒకింత విధ్వంసం సృష్టిస్తోంది.. ఈచిత్రం బుక్‌మై షోలో 9.6 ఐఎండిబిలో 9.0, పేటిఎంలో 93శాతం, గూగుల్‌లో 4.9 రేటింగ్‌తో సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది.. హనుమాన్ చిత్రానికి వస్తున్న స్పందన పట్ల చిత్ర యూనిట్ సంతోషం వ్యక్తం చేస్తోంది.. ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై నిర్మించిన ఈచిత్రంలో అమృత అయ్యర్, వరలక్ష్మీశరత్‌కుమార్, వినయ్ రాయ్ తదితరులు నటించారు.

# ప్రేక్షకులకు ధన్యవాదాలు: అక్కినేని నాగార్జున

'కింగ్' నాగార్జున అక్కినేని హోల్సమ్ ఎంటర్‌టైనర్ 'నా సామిరంగ'.. ప్రముఖ కొరియోగ్రాఫర్ విజయ్ బిన్ని దర్శకుడిగా పరిచయమైన ఈచిత్రాన్ని శ్రీనివాసా సిల్వర్‌స్క్రీన్‌పై శ్రీనివాస చిట్టూరి హైబడ్జెట్‌తో నిర్మించారు.. పవన్‌కుమార్ సమర్పించారు.. నాగార్జునకు జోడీగా ఆషికా రంగనాథ్ హీరోయిన్‌గా నటించిన ఈచిత్రంలో అల్లరి నరేష్, రాజ్‌తరుణ్, మిర్నమీనన్, రుక్సర్ ధిల్లాన్ కీలకపాత్రలు పోషించారు.. సంక్రాంతి కానుకగా ఆదివారం జనవరి 14న ప్రపంచ వ్యాప్తంగా విడుదలైన ఈచిత్రం అన్నివర్గాల ప్రేక్షకులను అలరించింది.. పర్ఫెక్ట్ సంక్రాంతి మూవీగా ఘన విజయం సాధించింది.. ప్రేక్షకులు, అభిమానుల, విమర్శకుల ప్రశంసలు అందుకుని సంక్రాంతి కింగ్‌గాఅలరిస్తోంది... ఈనేపథ్యంలో యూనిట్ థాంక్స్‌మీట్ నిర్వహించింది.. కింగ్ నాగార్జున మాట్లాడుతూ, అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు అని తెలిపారు. మమల్ని ఎంతగానో ఆదరించిన తెలుగు ప్రేక్షకులకులం దరికీ ధన్యవాదాలు అని అన్నారు.. చాలా ఆనందంగా ఉన్న నా అభిమానులందరికీ ధన్యవాదాలు అని తెలిపారు. టీం అంతా ఎంతో కష్టపడి పనిచేసిందన్నారు.. ఇపుడు ఫలితం కూడ అంత గొప్పగా వచ్చిందన్నారు.. ఈసినిమాకు బిగ్గెస్ట్ స్టార్ కీరవాణి గారని మొదటి నుంచి చెబుతున్నానని, ఇపుడు అదే మాట చెబుతున్నా అని అన్నారు. అద్భుతమైన పాటలు, నేపథ్య సంగీతం ఇచ్చారన్నారు.. ఆయనకు కృతజ్ఞతలు అని తెలిపారు.. కొత్త దర్శకుడు విజయ్ బిన్నీచాలా హార్డ్‌వర్క్‌చేశారన్నారు. రోజుకి రెండు మూడు గంటలు మాత్రమే నిద్రపోయేవారన్నారు.. మిగతా సమయం ప్రాజెక్టుమీద పెట్టారన్నారు.తనకి చాలా గొప్ప భవిష్యత్ ఉంటుందన్నారు.. డిఒపి శివేంద్ర హనుమాన్ చేశాడని, అందులో తన వర్క్ గురించి అందరూ గొప్పగా చెబుతున్నారని అన్నారు.. మా సినిమాలో కూడా చాలా చక్కటి వర్క్‌చేశాడని అన్నారు. నరేష్ తో పనిచేయటం వండర్‌ఫుల్ ఎక్స్‌పీరియన్స అన్నారు. తనను చేసిన సీన్స్, డ్యాన్సులు, యాక్షన్ అద్భుతంగా ఉన్నాయన్నారు.




సెకండాఫ్‌లో తమ ఎమోషన్ పండించకపోతే క్లైమాక్స్ ఉండేది కాదని అన్నారు. రాజ్‌తరుణ్ కూడ చక్కని నటన కనబరిచాడని అన్నారు. మిర్నా, రుక్సర్, షబ్బీర్, రావు రమేష్‌గారు,. నాజర్ గారు అందరూ చక్కని పాత్రల్లో ఒదిగి పోయారన్నారు.. ఆషికాకి ప్రత్యేకంగా థాంక్స్ చెప్పాలన్నారు. అలాంటి పాత్ర చేయటం అంత సులువు కాదన్నారు. తన పాత్ర లోని రెండు లేయర్స్‌ను చాలా అద్భుతంగా చేసిందన్నారు. తనకి తెలుగులో చాలా మంచి కెరీర్ ఉంటుందని భావిస్తున్నానని అన్నారు. కార్యక్రమంలో దర్శకుడు విజయ్ బిన్ని మాట్లాడుతూ, నా సామిరంగను ఇంత గొప్పగా ఆదరిస్తున్న ప్రేక్షకులకు థాంక్స్ అన్నారు.. ఈసినిమాలో వింటేజ్ నాగార్జునగారిని చూపిస్తానని మాటిచ్చాను.. ఇపుడు ప్రేక్షకులు అభిమానుల స్పందన చూస్తుంటే.. చాలా ఆనందంగా ఉందన్నారు. మాట నిలబెట్టుకున్నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. చాలా హార్డ్‌వర్క్ చేసి సినిమాను తీశామన్నారు. మా కష్టానికి తగిన ప్రతిభను ప్రేక్షకుల నుంచి వస్తున్నందుకు చాలా ఆనందంగా ఉందన్నారు. నన్ను దర్శకుడిగా ఎంచుకున్న నాగార్జున గారికి ధన్యవాదాలు అన్నారు.. నరేష్‌గారికి థాంక్స్ ఆయన సీన్స్ చూసి ప్రేక్షకులు థియేటర్లలో చాలా ఎమోషనల్ అవుతున్నారని అన్నారు.. అషికా రంగనాథ్ ఈసినిమాతో అందరి ఫోన్‌లో వాల్ పేపర్ అయిపోతారని అన్నారు.. ఈ సినిమా ఇంత స్పీడ్‌గా చేయటానికి , ఇంత గొప్ప క్వాలిటీతో రావటానికి కారణం మా నిర్మాత శ్రీనివాసగారు, పవన్‌గారికి ధన్యవాదాలు అన్నారు.. హీరో అల్లరి నరేష్, దర్శకుడు విజయ్ బిన్ని, హీరోయిన్ ఆషికా రంగనాథ్, డిఓపి దాశరధి శివేంద్ర తదితరులు మాట్లాడారు.




స్టైలిష్‌కు మారుపేరుగా నిలిచింది అందాల తార శ్రుతిహాసన్.. హిందీ, తెలుగు, తమిళ, మలయాళభాషల్లో నటించి బహుముఖ ప్రజ్ఞాశాలిగా పేరొందింది.. ఇటీవల ఆమె డిఫరెంట్ డ్రెస్‌తో ప్రత్యేకమైన నలుపు చీరను ధరించి, దుపట్టాలాగా స్టోల్ ఏసి, ఆమె బన్ స్టైయిల్‌ను ఎంచుకున్న తీరు ఆకట్టుకుంటోంది... తాజాగా తన ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్‌లో ఆమె ఫొటోలకు సూర్యాస్తమయాలు, చంద్ర ఆకాశం, రూమినేషన్‌లు అని క్యాప్షన్ పెట్టింది.. అద్భుతమైన రూపానికి క్రెడిట్ ఆమె స్టైలిష్ట్ నయన, అసిస్టెంట్ కాశిష్ సిన్హాకు చెందుతుందని అంటున్నారు.

# 'ఫైటర్' ట్రైలర్ రిలీజ్ డేట్

బాలీవుడ్ గ్రీక్ గాడ్ హృతిక్ రోషన్ హీరోగా దీపికా పదుకొనే హీరోయిన్‌గా బాలీవుడ్ యాక్షన్ చిత్రాల స్పెషలిస్టు దర్శకుడు సిద్ధార్థ్ ఆనంద్ తెరకెక్కిస్తున్న భారీ చిత్రం ఫైటర్.. ఈచిత్రం కోసం బాలీవుడ్ ఆడియెన్స్ సహా యాక్షన్ మూవీ లవర్స్ కూడ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.. ఈచిత్రం ఇది వరకే టీజర్‌తో మంచి స్పందన అందుకుంది.. ఇపుడు ఈసినిమా మంచి అవైటెడ్ ట్రైలర్ కట్ పై అప్‌డేట్ బయటకు వచ్చింది.. మేకర్స్ ఈచిత్రం ట్రైలర్‌ను జనవరి 15న మధ్యాహ్నం 12 గంటలకు రిలీజ్ చేయటానికి ఫిక్స్ అయ్యారు. ప్రస్తుతానికి కేవలం హిందీ రిలీజ్‌కు మాత్రమే స్టిక్ అయి ఉండగా, పాన్‌ఇండియా రిలీజ్‌కు ఆడియెన్స్ ఎదురుచూస్తున్నారు.




# 'భలే ఉన్నాడే' ఫస్ట్‌లుక్ రిలీజ్

దర్శకుడిగా, నిర్మాతగా ఎన్నో బ్లాక్‌బస్టర్ చిత్రాలను అందించిన డైరెక్టర్ మారుతి యూనిక్ కాన్సెప్ట్‌లతో విలక్షణమైన సినిమాలు చేస్తున్నారు. ప్రస్తుతం రెబల్ స్టార్ ప్రభాస్‌తో పాన్‌ఇండియా చిత్రాన్ని రూపొందిస్తున్న ఆయన తన కొత్త ప్రొడక్షన్ వెంచర్‌ను అనౌన్స్‌చేశారు.. మారుతీ టీం ప్రోడక్ట్ సమర్పణలో రవికిరణ్ ఆర్ట్స్ ప్రొడక్షన్ నెంబర్1గా ఎన్వీ కిరణ్ కుమార్ ఈచిత్రాన్ని నిర్మించనున్నారు.. విభిన్నమైన సబ్జెక్టుతో ఆకట్టుకుంటున్న యంగ్ హీరో రాజ్‌తరుణ్ ఈ హోల్సమ్ ఎంటర్‌టైనర్‌లో హీరోగా నటిస్తున్నారు. గీతా సుబ్రహ్మణ్యం, పెళ్లిగోల2, యుఅండ్ఐ హలో వరల్డ్ లాంటి విజయవంతమైన వెబ్‌సిరీస్‌లను అందించిన జి.శివసాయి వ్ధన్ ఈచిత్రానికి దర్శకత్వం వహించనున్నారు.. అందరికీ భోగి, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ, మేకర్స ఈచిత్రం



టైటిల్, ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు. ఈసినిమాకు భలే ఉన్నాడే' అనే చక్కనటి టైటిల్ పెట్టారు... ఫస్ట్‌లుక్ పోస్టర్‌లో రాజ్‌తరుణ్‌ను రాధగా ప్రజెంట్ చేశారు. ఫస్ట్‌లుక్ చాలా ఆసక్తికరంగా ఉంది. రాజ్‌తరుణ్ అందమైన చిరునవ్వుతో నడుస్తున్నపుడు బ్యాగ్రౌండ్‌లో పువ్వులు, అతని డ్రేసింగ్ యాక్సెసరీలు, మేకప్ వస్తువలు కన్పించటం క్యూరియాసిటీని పెంచింది.. ఫస్ట్‌లుక్ పోస్టర్ పాజిటివ్ వైబ్‌లను క్రియే ట్ చేస్తుంది.. కృష్ణ పాత్రలో మనీషా కందూ క్ర్ హీరోయిన్‌గా పరిచయం అవుతుండగా, లెజెండరీ ఫిల్మ్ మేకర్ సంగీతం శ్రీనివాస్ కీలకపాత్రలో కన్పించనున్నారు.. అభిరామి, అమ్ము అభిరామి , లీలా శాంసన్ ఇతర పాత్రల్లో నటించారు..మరిన్ని వివరాలను త్వరలో ప్రకటించనున్నామని మేకర్స్ తెలిపారు.


# 'శ్రీశ్రీశ్రీ రాజవారు' రిలీజ్‌కు సన్నాహాలు

గుర్తుందా శీతాకాలం, రంగమార్తాండ చిత్రాల నిర్మాతగా చిత్రపరిశ్రమలో అందరికీ సుపరిచితమైన చింతపల్లి రామారావు వరుస సినిమాలు నిర్మిస్తూ తెలుగు పరిశ్రమలో దూసుకెళ్తున్నారు. సంక్రాంతి నేపథ్యంలో అశేష ప్రేక్షకులకు శుభాకాంక్షలు తెలుపుతూ ఆయన మీడియాతో ముచ్చటించారు.. ఈసం దర్భంగా ఆయన మాట్లాడారు.. శ్రీవేదాక్షర మూవీస్ పతాకంపై ప్రస్తుతం జూనియర్ ఎన్టీఆర్ బావమరిది నార్నే నితిన్ సోలో హీరోగా దర్శకుడు వేగేళ్ల సతీష్ కాంబినేషన్‌లో శ్రీశ్రీశ్రీ రాజావారు నిర్మిస్తున్నారు.. అదిరిపోయే మంచి కమర్షియల్ సినిమా అన్నారు.. ఈనెలలోనే తొలికాపీ సిద్ధం కాబోతోందన్నారు. అలాగే ఈ ఏడాదిలో కన్నడలో ఓ ప్రముఖ స్టార్‌తో భారీసినిమా చేస్తున్నామన్నారు.. అలాగే మరాఠీలో మరో సినిమా నిర్మించబోతున్నామని తెలిపారు. తెలుగులో ఓ స్టార్ హీరోతో ఈఏడాది ఎండింగ్‌లో ఓ భారీ సినిమా నిర్మించ బోతున్నామని తెలిపారు నను ఎంత భారీ సినిమాలు చేసినా, మంచి కమర్షియల్ వాల్యూస్‌తో పాటు సమాజానికి మేలు చేసే అంశాలు ఉండేలా సినిమాలు నిర్మిస్తానని తెలిపారు. ఈ క్రమంలో ఏడాదికి మూడు సినిమాలు నిర్మించేలా ప్లాన్‌చేస్తునా న్నమన్నారు.



# మాల్దీవుల నుంచి భారత్ సేనలు వైదొలగాలి

## 15వ తేదీలోపు దేశం వీడాలని అధ్యక్షుడి అల్టిమేటం



**న్యూఢిల్లీ, జనవరి 14:** మాల్దీవుల కొత్త అధ్యక్షుడు మహ్మద్ మొయిజ్జు తమ దేశంలోని భారత సేనలు మొత్తం ఈనెల 15వ తేదీకల్లా వెళ్లిపోవాలని గడువు విధించారు. ప్రధానిమోడీ లక్షద్వీప్ పర్యటన తర్వాత మోడీపై ఆదేశ ఎంపిలు ముగ్గురు చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి. దౌత్యపరమైన వివాదాలు కూడాపెరిగాయి. మాల్దీవులకు వెళ్లవద్దని నెటిజన్లు సోషల్ మీడియాలో చేస్తున్న ప్రచారంతో మొయిజ్జు ముందునుంచి తనకు అనుకూలం అని భావించిన చైనాతో దోస్తీ కట్టారు. చైనా పర్యటన నుంచి తిరిగిరాగానే మొయిజ్జు ఈప్రకటన చేయడం గమనార్హం. అధ్యక్షుడుగా ఎన్నికైన తర్వాత మొట్ట మొదటిసారి చైనాకు అధికారికంగా మొయిజ్జు పర్యటించారు. భారత్‌తో నెలకొన్న దౌత్యపరమైన వివాదాల నేపథ్యంలో తమ దేశంనుంచి ఈనెల 15వ తేదీలోపు భారత సైనికబలగాలు మొత్తం వెళ్లిపోవాలని ఆదేశించడం ఇపుడు భారత్‌కు మరింత ఆగ్రహం కలిగిస్తోంది. మాల్దీవులు ఇటీవలే చైనాతో తనసంబంధాలను మరింత మెరుగుపరుచు కుంటున్నది. వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన మంత్రులు ముగ్గురినీ తొలగించినప్పటికీ మాల్దీవుల్లోని ప్రతిపక్షం మాత్రం ప్రభుత్వ వైఖరిపై ఆగ్రహం వ్యక్తంచేసింది. అయితే అధ్యక్షుడు మాత్రం మాది చిన్న దేశమే కావచ్చు.కానీ మా దేశ అంతర్గత వ్యవహారాల్లో మరొక దేశం జోక్యంచేసుకుంటే సహించేది లేదని అంతేకాకుండా తమపై పెత్తనంచేయడానికి మేం ఎవరికీ లైసెన్సు ఇవ్వలేదని వెల్లడించి మరింత వివాదాస్పదం అయ్యారు. మాల్దీవుల పబ్లిక్‌పాలసీ కార్యదర్శి మాట్లాడుతూ భారతీయ సైనికసిబ్బంది మాల్దీవుల్లో ఎంతమాత్రం ఉండడానికి వీలులేదని, అధ్యక్షుడు డా.మహనమద్ మొయిజ్జు విధానం అని ఇదే మా ప్రభుత్వ విధానమని కూడా ప్రకటించారు. సుమారు 88 భారతీయ బృందాలు ఇపుడు మాల్దీవుల్లో ఉన్నాయి. తమ గడ్డపై విదేశీ సైన్యం ఎంతమాత్రం ఉండకూడదని అధ్యక్షుడు కూడా గతంలోనే ప్రకటించారు. ఇండియా ఔట్ ప్రచారంతోనే ప్రస్తుత అధ్యక్షుడు అధికారంలోకి రాగలిగారు. ఇందుకోసం భారత్‌కూడా రెండుదేశాలతోకలిపి ఉన్నతస్థాయి కీలక కమిటీని సంప్రదింపులకు నియమించింది.

మొదటి సమావేశం మాలే విదేశాంగమంత్రిత్వశాఖ కార్యాలయంలో జరిగింది. భారత హైకమిసనర్ మును మహావర్ ఈ సమావేశానికి హాజరయ్యారు. నజీమ్ మాట్లాడుతూ తాము చెప్పిన గడువుకు భారత్‌వైపునుంచి తక్షణ స్పందన ఏదీ రాలేదని ఆయన ధృవీకరించారు. కేంద్ర మంత్రి కిరెన్ రిజిజు మాల్దీవులను పర్యటించి ప్రస్తుత అధ్యక్షుడితో చర్చలు కూడా జరిపారు. అంతకుముందు జరిపిన చర్చల్లో రెండు దేశాలు ఒక ఆచరణ యోగ్యమైన పరిష్కారానికి రావాలని నిర్ణయించారు. భారత్‌లో కూడా తమ సైనిక ప్లాట్‌ఫామ్‌లను అవసరమైతే మాల్దీవులు వినియోగించుకోవచ్చనికూడా ప్రతిపాదించింది. భారత సైనిక సిబ్బంది మాల్దీవుల్లో భారత ప్రాయోజిత రాడాలర్లను, నిఘా వ్యవస్థలను పర్యవేక్షిస్తున్నారు. భారత యుద్ధనౌకలు ఈ ప్రాంతంలో గస్తీకి ఉపకరిస్తున్నాయి. హిందూ మహాసముద్రంలోకి ఏదేశ నౌక వెళ్లాలన్నా మాల్దీవుల మీదుగా వెళ్లాల్సి వస్తోంది. అందుకే హిందూమహాసముద్రానికి గేట్‌వేగా మాల్దీవులను పేర్కొంటుంటారు. ఇటీవలే ధృవ్ హెలికాప్టర్లు, అనేక అత్యవసర పరిస్థితుల్లో మాల్దీవులకు సేవలందించాయి. ఈ దీవుల్లో కొన్నేళ్లుగా భారత సైనికబృందం పని చేస్తోంది.

అంతకుముందు విదేశాంగప్రతినిధి మాట్లాడుతూ రెండుదేశాలకు ఎదురవుతున్న సవాళ్లను సంయుక్తంగా ఎదుర్కొనేందుకు పరస్పర సహకారం తీసుకుంటున్నట్లు తెలిపారు. భారత్‌కు వ్యతిరేకంగాజరిగే ప్రచారం మొట్టమొదట ఇబ్రహీం సోలేహ్‌కు ముందున్న అబ్దుల్లా యమీన్ ప్రారంభించారు. అయితే ఆయనపై అవినీతి క్రిమినల్‌కేసులు విచారణ జరిగి 11 ఏళ్ల జైలుశిక్ష పడటంతో ఆయన ఎన్నికల్లో పోటీచేసేందుకు అనర్హత వేటుపడింది. ఆయన మహ్మద్‌మొయిజ్జును అధ్యక్ష అభ్యర్థిగా నామినేట్‌చేసారు. అయితే భారత సైనిక బృందాల స్థానంలో చైనా బృందాలను అక్కడ మోహరింప చేయాలన్న లక్ష్యం తనకు లేదని అయితే తమ గడ్డపై విదేశీ స్థావరాలను అనుమతించమంటూ లౌక్యవాదంతో వ్యవహరిస్తున్నారు.

## మరో బోయింగ్ విమానం అత్యవసర ల్యాండింగ్



**టోక్యో, జనవరి 14:** అమెరికాలో గత వారం అలస్కా ఎయిర్‌లైన్స్‌కు చెందిన విమానం డోర్‌ప్లగ్ గగనతలంలో ఊడిపోయిన తర్వాత బోయింగ్ 737 మ్యాక్స్‌లను అన్నిదేశాలు పక్కన పెట్టేసాయి. కానీ ఆ సంస్థకుచెందిన ఇతర విమానాల్లో లోపాలు బయటపడుతూనే ఉన్నాయి. జపాన్‌లో ఆల్‌నిప్పన్ ఎయిర్‌వేస్‌కు చెందిన బోయింగ్ 737-800 విమానం కాక్‌పిట్ అద్దంలో పగుళ్లు గుర్తించిన పైలట్లు విమానాన్ని అత్యవసర ల్యాండింగ్ చేసారని సంస్థ ప్రకటించింది. సపోరో న్యూచిటోస్‌నుంచి తొయామకు బయలుదేరి విమానం 1182 గాల్లోకి ఎగిరిన కొద్దిసేపటికే నాలుగు లేయర్లు కలిగిన కాక్‌పిట్ అద్దంలో పగుళ్లు వెలుగుచూసాయి. అప్రమత్తం అయిన పైలట్లు విమానాన్ని వెంటనే వెనక్కి మళ్లించారు. ఘటన జరిగిన సమయంలో విమానంలో ఆరుగురు సిబ్బంది సహా 59 మంది ప్రయాణీకులు ఉన్నారు. ఇది బోయింగ్ 737 మ్యాక్స్ 9 శ్రేణిలోనిది కాదని ఎయిర్‌లైన్స్ వెల్లడించింది. అలస్కా విమానఘటన తర్వాత బోయింగ్ 737 మాక్స్ 9 విమానాలను అమెరికాకు చెందిన ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ గగనతలంలోకి ఎగునీయకుండా కట్టడిచేసింది. వీటిపై ఆంక్షలను మరికొంతకాలం పొడిగించింది. మరిన్ని భద్రత పరీక్షలకోసం ఈ నిర్ణయం తీసుకున్నామని వివరించింది. భారత్‌లోనూ వైమానికరంగ నియంత్రణ సంస్థ డిజిసిఎ దీనిపై దృష్టిపెట్టింది. అత్యవసర ద్వారాలను తక్షణమే తనిఖీచేయాలని దేశీయ ఎయిర్‌లైన్స్ సంస్థలకు గత వారం మార్గదర్శకాలు జారీచేసింది. దేశంలో ఈరకం విమానాలు మొత్తం 40వరకూ ఉన్నాయి వీటిని ఆకాశ ఎయిర్22, స్పైస్‌జెట్‌తొమినమది, ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ తొమ్మిదిచొప్పున నడుపుతున్నాయి.



## ఉత్తర ఢిల్లీలో ఇంట్లోనే చలి మంటలు

### పొగతో ఊపిరాడక ఆరుగురు మృతి

**న్యూఢిల్లీ, జనవరి 14:** చలిని తట్టుకునేందుకు రాత్రి పడుకునే ముందు ఇంట్లో చలి మంటలు వేసుకున్నారు. అయితే, ఆ పొగ వల్ల ఊపిరాడక ఆరుగురు మరణించారు. దేశ రాజధాని ఢిల్లీలోని రెండు ప్రాంతాల్లో ఈ సంఘటనలు జరిగాయి. ఉత్తర ఢిల్లీలోని ఓ ఇంట్లో భార్యభర్తలు, 7, 8 యేళ్ల వయసున్న ఇద్దరు పిల్లలు మరణించినట్లు పోలీసులు గుర్తించారు. ఇంటి తలుపు లోపలనుంచి తాళంవేసి ఉండటంతో పగులగొట్టి లోనికి వెళ్లి చూశారు. చలిని తట్టుకునేందుకు శనివారం రాత్రి వేళ చలిమంటలు వేసుకోవడంతో పొగ వల్ల ఊపిరాడక ఆ నలుగురు మృతి చెందినట్లు పోలీసులు నిర్ధారించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా, పశ్చిమ ఢిల్లీలోని ఇంద్రపురి ప్రాంతంలో కూడా ఇదే తరహాలో మరో సంఘటన జరిగింది. నేపాల్‌కు చెందిన ఇద్దరు వ్యక్తులు ఇంట్లో అపస్మారక స్థితిలో కనిపించారు. వారిని ఆస్పత్రికి తరలించగా అక్కడ మరణించారు. చలిని తట్టుకునేందుకు ఇంట్లో మంట రాజేయడంతో పొగ వల్ల ఊపిరాడక వారు చనిపోయినట్లు పోలీసులు తెలిపారు. మృతులు నేపాల్‌కు చెందిన రామ్‌బహదూర్ (57), అభిషేక్ (22)గా గుర్తించారు. ఈ సంఘటనపై కూడా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అయోధ్యలో హేమామాలిని నృత్య ప్రదర్శన



**న్యూఢిల్లీ, జనవరి 14:** యావద్దేశం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న అయోధ్య రామాలయం ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమంలో ఓ ప్రత్యేకత చోటుచేసుకోనుంది. బాలీవుడ్ డ్రీమ్‌గాళ్, బిజెపి నాయకురాలు హేమమాలిని రామాయణం ఆధారిత నృత్యనాటకం ప్రదర్శించనున్నారు. రామాలయ ప్రాణప్రతిష్ఠ కార్యక్రమంలో హేమామాలిని పాల్గొంటున్నారని ఆమె కార్యాలయం ఒక విడియో క్లిప్ విడుదల చేసింది. 'ప్రజలు ఎన్నో యేళ్లుగా ఎదురుచూస్తున్న రామాలయ ప్రాణప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొనేందుకు తొలిసారి అయోధ్య వస్తున్నాను. ఈ నెల 17న అయోధ్య ధామ్‌లో రామాయణం ఆధారిత నృత్య నాటకం ప్రదర్శించనున్నాను' అని ఆ విడియోలో హేమామాలిని తెలిపారు. దీంతోఒక్కసారిగా అభిమా నుల నుంచి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. 'ఎప్పటికీ చెక్కుచెదరని అందం' అంటూ ఒకరు ట్వీట్ చేయగా 'చాలాకాలంగా మీ కోసం ఎదురుచూస్తున్నాం' అని మరో యూజర్ సంతోషం వ్యక్తం చేశారు.

హేమామాలిని గత యేడాది నవంబరులో తన లోక్‌సభ నియోజకవర్గంలో జరిగిన సంత్ కబీర్ 525వ జయంతి కార్యక్రమంలో నృత్య ప్రదర్శన చేశారు. ఇటీవల ముంబైలో జరిగిన ఇరా ఖాన్ నూపుర్ షఖెర వివాహ రిసెప్షన్‌లో అలనాటి నటి రేఖతో కలిసి కనిపించారు. బిజెపి నాయకురాలిగా ఆమె 2003లో రాజ్యసభ సభ్యురాలు అయ్యారు. హేమామాలిని భరతనాట్యంలో తనదైన ప్రతిభను చాటుకొంటుండగా, ఆమె కుమార్తెలు ఈషా డియోల్, అహనా డియోల్ ఒడిసీ దాన్సర్లుగా మంచి గుర్తింపు పొందారు. ఖజురహో డాన్స్ ఫెస్టివల్‌లో తల్లీకూతుళ్లు కలిసి నృత్య ప్రదర్శన ఇచ్చారు.

## ఓట్లకోసం మాత్రమే మోడీ మణిపూర్‌లో పర్యటిస్తారు

### భారత్‌జోడో న్యాయ్ యాత్రలో ఎఐసిసి అధ్యక్షుడు ఖర్గే

**ఇంఫాల్, జనవరి 14:** ప్రధాని మోడీ ఓట్లకోసం మాత్రమే మణిపూర్‌కు వస్తారని, ఇక్కడ కొనసాగుతున్న హింసాత్మక సంఘటనలు ఆయనకు పట్టవని, మణిపూర్‌లో కొనసాగుతున్న అసమర్థ సిఎంను తక్షణమే సాగనంపాలని ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే పేర్కొన్నారు. భారత్ న్యాయ్‌జోడో యాత్రలో పాల్గొన్న ఖర్గే రాహుల్‌తో కలిసియాత్రలో పాల్గొన్నారు. అంతకుముందు న్యాయ్‌యాత్ర వేదికపైనుంచి పార్టీ మద్దతుదారులతో మాట్లాడుతూ ఇపుడు ప్రధానిమోడీ నిరంతరం రామ్‌రామ్ నామజపంతోనే కొనసాగుతున్నారని దుయ్యబట్టారు. రాజకీయాలను మతంతో కలపకూడదని, ప్రస్తుత బిజెపి అదేచేస్తోందని, మతవిద్వేషాలను రెచ్చగొడుతోందని, తెగలమధ్య చిచ్చుపెట్టి రాజకీయ ప్రయోజనం పొందుతోందని దుయ్యబట్టారు. బిజెపి పెదాలపై నిరంతరం రామ్



అన్న పదమే తాండవిస్తుందని, ప్రజల్లోకి మత విద్వేషాలను రెచ్చగొట్టకూడదన్నారు. ఓటుబ్యాంకు ప్రయోజనాలకోసం మణిపూర్ ప్రజలు ఎదుర్కొంటున్న హింసాత్మక వాతావరణం మోడీకి పట్టదని దుయ్యబట్టారు. దేశంలో నిరుద్యోగం పెరిగిపోయిందని, ధరలు పెరిగాయని, రైతుల హక్కులను అణిచివేసిందన్నారు. భారత తొలి ప్రధాని జవహర్‌లాల్‌నెహ్రూ మణిపూర్‌ను భారత్‌కు ఆభరణంగా సంభోదించేవారని అదే మాజీ ప్రధానమంత్రులు ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీలు కూడా కొనసాగించారన్నారు.

దేశస్వాతంత్ర్యం కోసం మణిపూర్‌ప్రజలు సాయుధ పోరాటం చేసారని, ఇక్కడిప్రజలు ఎంతో ధైర్యవంతులని దేశ సమైక్యతకు ఎంతోకృషిచేసారన్నారు. శాంతిని ప్రతి ఇంటింటికీ ప్రచారంచేసి ప్రజల్లో స్ఫూర్తిని పెంపొందిస్తున్నారని, ఇందుకోసమే ఆయన 6713 కిలోమీటర్ల భారత్‌జోడో న్యాయ్‌యాత్రను మణిపూర్‌నుంచి ముంబయి వరకూ 67 రోజులపాటు కొనసాగించే నిశ్చయంతో ముందుకువచ్చారని పేర్కొన్నారు. జోడోయాత్ర సందర్భంగా సీనియర్ నాయకులు జైరామ్‌రమేష్, కెసి వేణుగోపాల్, ఇతర ఉత్తరాదిరాష్ట్రాల సీనియర్ నాయకులు కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలముఖ్య మంత్రులు హాజరయ్యారు.

## భద్రతా వైఫల్యం కేసులో నిందితులకు నార్కో పరీక్షలు



**న్యూఢిల్లీ, జనవరి 14:** పార్లమెంటులో భద్రతా వైఫల్యం కేసుకు సంబంధించి నిందితులకు జరిపిన నార్కో పరీక్షల్లోమాస్టర్‌మైండ్‌ఎవరో తెలిసిందని సంబంధిత దర్యాప్తు ఏజెన్సీలు పేరొనకంటున్నాయి. డిసెంబరు 13వ తేదీ పార్లమెంటులోకి దూసుకొచ్చిన డి మనోరంజన్ ఈకుట్రకు సూత్రధారిగా పాలీగ్రాఫ్, నార్కోపరీక్షల్లో తేలినట్లు ఉన్నతాధికారి ఒకరు తెలిపారు. ఈకేసుకు సంబంధించి లలిత్‌ఝా అసలు మాస్టర్‌మైండ్ అని పోలీసులు గతంలోప్రకటించిన సంగతి తెలిసిందే. ఈకేసులో నిందితులుగాఉన్న సాగర్‌శర్మ, మనోరంజన్.డి. అమోల్ షిండే, నీలమ్ ఆజాద్, లలిత్‌ఝా, మహేశ్‌కుమావత్‌ను పోలీసులు పాటియాలా హౌస్ కోర్టులో హాజరుపరచగా నిందితులకు న్యాయస్థానం పోలీసు కస్టడీ విధించింది. ఈ క్రమంలో నీలమ్‌మినహా ఇతరులకు నార్కోపరీక్షలు నిర్వహించారు. నీలమ్‌మాత్రం ఈపరీక్షలకు అంగీకరించలేదు. డిసెంబరు 8న గుజరాత్‌లో నార్కోపరీక్షలు నిర్వహించినట్లు పోలీసులుతెలిపారు. సాగర్, మనోరంజన్‌కు అదనంగా బ్రెయిన్ మ్యాపింగ్‌పరీక్ష కూడా నిర్వహించారు. దేశంలో నిరుద్యోగిత, మణిపూర్‌సంక్షోభం, రైతులనిరసనల నేపథ్యంలో నింది తులు ప్రభుత్వానికి ఒక సందేశం పనంపించేందుకు ఈచర్యలకు పాల్పడ్డారని పోలీసులు తేల్చారు. ఈకేసుకు సంబంధించి మరికొంత మందిని ప్రశ్నించాల్సి ఉందని, ఫోరెన్సిక్ ఆధారాలుకూడా రావాల్సి ఉందని చెప్పారు. ఈ ఘటనలో నిందితులు మనోరంజన్, డి.సాగర్‌శర్మ, జీరో అవర్ సందర్భంగా పబ్లిక్ గానయలరీలోనుంచి సభమధ్యలోకి ఒక్కసారిగా దూకి పెద్దపెట్టున నినాదాలుచేస్తూ గ్యాస్ కానిస్టర్లు వదిలారు. మరో వైపు పార్లమెంటు బయట అమోల్‌షిండే, నీలమ్ ఆజాద్ గ్యాస్‌క్యానిస్టర్లు వదిలి కలవరం కలిగించారు. అయితే అందరినీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

## మాలే మేయర్ ఎన్నికల్లో ప్రతిపక్షం గెలుపు

### మాల్దీవుల అధ్యక్షుడు మొయిజ్జుకు షాక్



**మాలె, జనవరి 14:** అధికారంలోకి వచ్చిన కొన్ని నెలల్లోనే మాల్దీవుల అధ్యక్షుడు మహ్మద్ మొయిజ్జుకు షాక్ తగిలింది. రాజధాని మాలే మేయర్ ఎన్నికల్లో ఆయన పార్టీ పీపుల్స్ నేషనల్ కాంగ్రెస్ పీఎన్సీ ఘోరంగా ఓడిపోయింది. భారత అనుకూల పార్టీ అయిన మాల్దీవియన్ డెమొక్రటిక్‌పార్టీ ఘనవిజయం సాధించింది. భారత్‌తో దౌత్యపరమైన విభేదాలు కొనసాగుతున్న తరుణంలో ఈపరిణామం చోటుచేసుకోవడం గమనార్హం. మాలే మేయర్‌గా ఎండిపికి చెందిన ఆదమ్ అజీమ్ ఎన్నికయ్యారు. అధ్యక్ష అభ్యర్థిగా బరిలో దిగేంతవరకూ పదవిలో మొయిజ్జు కొనసాగారు. అజీమ్ గెలుపును మాల్దీవుల మీడియా అఖండ విజయంగా వర్ణించింది. ఎండిపికి ప్రస్తుతం భారత అనుకూల విధానాలను అనుసరించే మాజీ అధ్యక్షుడు ఇబ్రహీమ్ సోలే నాయకత్వం వహిస్తున్నారు. చైనా అనుకూల వైఖరిని ప్రదర్శిస్తున్న మొయిజ్జుచేతిలో అధ్యక్ష ఎన్నికల్లో సోలేహ్ ఓటమి చవిచూసారు. మేయర్ గెలుపు ఎండిపికి రాజకీయంగా కలిసొస్తుందని అక్కడి రాజకీయ విశ్లేషకులు చెపుతున్నారు. భారత ప్రధాని మోడీ, లక్షద్వీప్‌పై మాల్దీవుల మంత్రులు ఎంపీలు నోరుపారేసుకున్న క్రమంలో ఇరుదేశాల మధ్య దౌత్యవిభేదాలు తలెత్తిన సంగతి తెలిసిందే. దీనితో పర్యాటక ఆధారిత దేశమైన మాల్దీవులకు ఎవరూ వెళ్లొద్దని సామాజిక మాధ్యమాల్లో భారత్‌లోని వివిధ వర్గాలనుంచి జోరుగా ప్రచారం జరుగుతోంది. ఈ పిలుపునకు వివిధ రంగాల ప్రముఖులనుంచి మద్దతు లభించింది. మాల్దీవులకు బదులు మన లక్షద్వీప్‌నకు వెళ్లాలని నెటిజన్లు ప్రచారం హోరెత్తిస్తున్నారు.

## ప్రపంచవ్యాప్తంగా హమాస్ నెట్‌వర్క్

### ఐరోపాలో ఇజ్రాయెలీలపై దాడులకు కుట్ర

**జెరుసలేం, జనవరి 14:** లెబనాన్ కేంద్రంగా ఐరోపా దేశాల్లో హమాస్ నెట్‌వర్క్‌ను నిర్వహిస్తోంది. ఈ వివరాలను ఇజ్రాయెల్ ప్రధానమంత్రి కార్యాలయం, ఇంటెలిజెన్స్ సంస్థలైన మొస్సాద్, సిన్‌బెట్‌లు వెల్లడించాయి. ఐరోపాలో ఇజ్రాయెల్ పౌరులు, యూదులపై దాడులు చేయాలనే లక్ష్యంతో ఇవి పనిచేస్తున్నట్లు వివరించాయి. వీటి కార్యకలాపాలను లెబనాన్‌లోని హమాస్ నాయకులు పర్యవేక్షిస్తున్నారు. ఇటీవల ఇజ్రాయెల్ దాడుల్లో మరణించిన సలేహ్ అరౌరి, ఖలీల్ ఽకూడా హమాస్‌కు చెందిన కీలక నేతలే. డిసెంబరులో హమాస్ సెల్స్‌ను డెన్మార్క్, జర్మనీ, హాలెండ్‌లో అరెస్టు చేశారు. యూదులకు వ్యతిరేకంగా దాడులకు కుట్ర పన్నుతున్నారనే ఆరోపణలు వీరిపై ఉన్నాయి. అక్టోబరు 7 నాటి దాడి తర్వాత హమాస్ నాయకులు తమ లక్ష్యాల్లో ఉన్నట్లు ఇజ్రాయెల్ వెల్లడించింది. వెస్ట్‌బ్యాంక్‌లో హింసకు అరౌరి ప్రధాన సూత్రధారి అని వెల్లడించింది. ఐరోపా, ఆఫ్రికా, పశ్చిమాసియాలోని దేశాల్లో దాడులకు పాల్పడాలన్న హమాస్ కుట్రలను భగ్నం చేయడానికి పని చేస్తున్నట్లు ఇజ్రాయెల్ ప్రధాని కార్యాలయం వెల్లడించింది. మొస్సాద్, షిన్‌బెట్ ఏజెన్సీలు విదేశీ ఇంటెలిజెన్స్ సంస్థలతో కలిసి పనిచేస్తున్నట్లు పేర్కొంది. స్వీడన్‌లోని ఇజ్రాయెల్ దౌత్య కార్యాలయాలపై దాడికి కుట్ర పన్నారని వెల్లడించారు.

డానిష్ స్ట్రీట్ గ్యాంగ్ ఎల్‌టిఎఫ్‌తో కలసి హమాస్ పనిచేస్తోందని ఇజ్రాయెల్ వెల్లడించింది. మానవ రహిత విమానాలను కూడా హమాస్ సమకూర్చుకొంటోందన్నారు. ఇంతకుమించిన సమాచారం వెల్లడిస్తే విదేశీ దర్యాప్తు సంస్థలకు ఇబ్బందులు తలెత్తుతాయని పేర్కొంది. డానిష్ గ్యాంగ్ లాయల్ టు ఫామిలియా 'ఎల్‌టిఎఫ్'తో హమాస్ సంబంధాలు నడపడంలో ఖలీల్ అల్ ఖరాజ్ కీలక పాత్ర పోషించాడు. నవంబరులో ఇతడిని ఇజ్రాయెల్ దళాలు మట్టుబెట్టాయి. హమాస్ తరఫున ఎల్‌టిఎఫ్ సంస్థ ఐరోపా దేశాలైన డెన్మార్క్, జర్మనీ, స్వీడన్‌లో కార్యకలాపాలు నిర్వహిస్తోంది.

## ఉగ్రచర్యల కట్టడికి జమ్ముకాశ్మీర్‌లో సర్వశక్తి ఆపరేషన్



**శ్రీనగర్, జనవరి 14:** జమ్ముకాశ్మీర్‌లో ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే దిశగా పాకిస్థాన్ అమలు చేస్తున్న ప్రణాళికలను అడ్డుకునేందుకు భారత సైన్యం ఆపరేషన్ సర్వశక్తిని ప్రారంభించింది. పీర్ పంజాల్ పర్వతశ్రేణుల్లో దక్షిణాన ముఖ్యంగా రాజౌరి పూంఛ్ సెక్టారులో ఉగ్రవాదాన్ని ఎగదోసేందుకు పాక్ అండఉన్న ఉగ్రమూకలు చెలరేగుతున్నాయి. ఇటీవలి ఉగ్రదాడుల్లో 20 ట్రూపులు హతమయ్యాయి. వారి దుశ్చర్యలను అడ్డుకునే దిశగా భారీ ఎత్తున ఆపరేషన్ సర్వశక్తికి శ్రీకారం చుట్టారు. ఈ ఆపరేషన్‌లోభాగంగాభద్రతా దళాలు పీర్‌పంజాల్ పర్వత శ్రేణులతోపాటు కేంద్రపాలిత ప్రాంతం అంతా ఉగ్రవాదుల ఆచూకీకోసం సంయుక్తంగా విస్తృత గాలింపులు చేపడతాయి. జమ్ము కాశ్మీర్ పోలీసులతోపాటు సిఆర్‌పిఎఫ్, ప్రత్యేక ఆపరేషన్లదళం, ఇంటెలిజెన్స్ ఏజెన్సీలు వీరికి సహకరిస్తాయని అధికారులు తెలిపారు. కాశ్మీర్‌లో శాంతిభద్రతల పరిరక్షణకు భద్రతా దళాలు అప్రమత్తంగా ఉండాలని ఉత్తర ఆర్మీ కమాండర్ లెఫ్టినెంట్ జనరల్ ఉపేంద్ర ద్వివేది సూచనలుచేసారు. దక్షిణ కాశ్మీర్‌భద్రతకు బాధ్యత వహిస్తున్న సైన్యంలోని విక్టర్‌దళాల ప్రధాన కార్యాలయంలో సమగ్ర ఉమ్మడి సమీక్షసమావేశం నిర్వహించారు. అంతకు ముందు కుప్వారా జిల్లాలోనిమాచిల్‌సెక్టారు ఫార్వర్డు ప్రాంతాలను ఆయన పరిశీలించారు. నియంత్రణ రేఖ వెంబడి చొరబాట్ల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలను సమీక్షించారు. రాష్ట్రీయ రైఫిల్స్‌కు చెందిన దళాలు సిబ్బందితో జమ్ముకాశ్మీర్ పోలీసులు సరిహద్దుభద్రతాదళం, బోర్డర్‌రోడ్స్ ఆర్గనైజేషన్ ప్రతినిదులతోనూ కమాండర్ సంప్రదింపులు జరిపారు.

## భారతీయ అమెరికన్ వివేక్ అవినీతిపరుడు, ఆర్థిక నేరగాడు

### అమెరికా మాజీ అధ్యక్షుడు ట్రంప్ విమర్శలు



**వాషింగ్టన్, జనవరి 14:** అమెరికా అధ్యక్ష అభ్యర్థిత్వం కోసం రిపబ్లికన్ పార్టీ తరఫున పోటీ పడుతున్న భారతీయ అమెరికన్ వివేక్ రామస్వామిపై మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పరుష పదజాలంతో విరుచుకుపడ్డారు. తన మద్దతుదారులు ఆయనకు ఓటు వేయొద్దని కోరారు. వివేక్ అవినీతిపరుడని, ఆర్థిక నేరగాడని ఆరోపించారు. మోసపూరిత ప్రచారాలతో తన అనుచరుల మద్దతు కూడగట్టేందుకు ప్రయత్నిస్తున్నాడని విమర్శించారు. 'మీరు అయోవాలో రిపబ్లికన్ పార్టీ అనుచరులైతే.. డొనాల్డ్ ట్రంప్‌కు మద్దతు తెలుపండి. వివేక్‌కు దూరంగా ఉండండి. ఆయనో మోసగాడు' అని ట్రంప్ ప్రచార సలహాదారుడు క్రిస్ లాసివిటా ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. అధ్యక్ష ఎన్నికల ప్రచారంలో దూకుడుగా ఉన్న వివేక్.. మొదటి నుంచి ట్రంప్‌కు మద్దతు తెలుపుతున్నారు. కొలరాడో కోర్టు తీర్పు తర్వాత ట్రంప్ పోటీ చేయకుంటే.. తాను ఎన్నికల బరి నుంచి వైదొలగుతానని ప్రకటించారు. మిగిలిన రిపబ్లికన్ అభ్యర్థులు సైతం పోటీకి దూరంగా ఉండాలని సూచించారు. ఆ సమయంలో వివేక్ నిర్ణయాన్ని ట్రంప్ మెచ్చుకున్నారు.

డొనాల్డ్ ట్రంప్ విమర్శలపై వివేక్ స్పందించారు. 'నన్ను విమర్శిస్తూ ట్రంప్ చేసిన పోస్టు చూశాను. ఆయన ప్రచార సలహాదారుల సూచనతో ఇలాంటి పరిస్థితి తలెత్తడం దురదృష్టకరం. ఇకపై స్నేహపూర్వకమైన ఆరోపణలు ఏ మాత్రం పనిచేయవని భావిస్తున్నా. ట్రంప్‌పై ప్రతివిమర్శలు చేయాలనుకోవడం లేదు. ఆయన 21వ శతాబ్దపు గొప్ప అధ్యక్షుడు. అయోవా ప్రచారంలో ట్రంప్ మద్దతుదారులను కలిశాను. వారంతా ఆయన అభ్యర్థిత్వంపై ఆందోళనగా ఉన్నారు' అని వివేక్ ట్వీట్ చేశారు.

ప్రస్తుతం అమెరికా అధ్యక్ష అభ్యర్థిత్వ ప్రచారంలో అయోవాలో ట్రంప్ ముందంజలో ఉన్నారు. ఆయనకు 53.6 శాతం మంది మద్దతు తెలుపగా, వివేక్‌కు 7.6 శాతం మంది మాత్రమే అనుకూలంగా ఉన్నారు. సోమవారం పలు మీడియా సంస్థలు అయోవా పోల్ సర్వేలను వెల్లడించనున్న నేపథ్యంలో ట్రంప్ విమర్శలు చర్చనీయాంశంగా మారాయి.

## షిండే శివసేనలో చేరిన కేంద్రమాజీ మంత్రి మిలింద్ దేవర

**ముంబయి, జనవరి 14:** కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కేంద్ర మాజీ మంత్రి మిలింద్ దేవర కాంగ్రెస్‌కు రాజీనామాచేసారు. మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్‌షిండే సమక్షంలో ఆయన షిండే శివసేన పార్టీలో చేరారు. ఇండియా కూటమి భాగస్వామిగా సౌత్‌ముంబయి స్థానం ఉద్ధవ్‌థాకరే శివసేనకు వెళుతుందన్న సమాచారంతోనే తన కుటుంబానికి కాంగ్రెస్ పార్టీతో ఉన్న ఐదు దశాబ్దాల అనుబంధాన్ని తెంచేసుకోక తప్పదని ఆయన అన్నారు. తన తండ్రి కాంగ్రెస్ పార్టీలో 1969లో చేరారని, తనకు తాను 2004లో పార్టీలోచేరానని పేరొనకన్నారు. కాంగ్రెస్, థాకరే శివసేన నిర్మాణాత్మక అంశాలపై పనిచేయడంలేదని, మహారాష్ట్ర ప్రత్యేకించి ముంబయి అభివృద్ధికి షిండే ఆధ్వర్యంలోజరుగుతున్న కృషినిచూసి తాను ఈ పార్టీలో చేరాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీతో తనకున్న 55 ఏళ్ల అనుబంధానికి తెరపడింది. ఇన్నాళ్లూ మద్దతుగానిలిచిన కార్యకర్తలు, సహచరులు, పార్టీ నేతలకు ధన్యవాదాలు, అభివృద్ధిబాటలో పయనిస్తున్నానని ట్వీట్‌చేసారు. సీనియర్‌నేత మురళి దేవర కుమారుడైన మిలింద్ దేవర 2004,2009 ఎన్నికల్లో ముంబయి సౌత్ లోక్‌సభ నియోజకవర్గంనుంచి పోటీచేసి గెలిచారు. ఆతర్వాత 2014, 2019 సంవత్సరాల్లో జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో పరాజయం పాలయ్యారు. శివసేననేత అర్వింద్ సావంత్‌చేతిలో ఓడిపోయారు. మహారాష్ట్ర సీఎం ఏక్‌నాథ్‌షిండే నేతృత్వంలోని శివసేన పార్టీలో దేవర చేరతారని ప్రచారం



పెరిగింది. లోక్‌సభ ఎన్నికలకుముందు కాంగ్రెస్ పార్టీకి ఇదో పెద్ద షాక్. మిలింద్ ఒక్కరేకాదు. ఐదేళ్లలో మరో పదిమంది ముఖ్యనేతలు కాంగ్రెస్‌కు రాజీనామాచేసారు. కపిల్‌సిబాల్, గులాం నబీ ఆజాద్, జ్యోతిరాదిత్య సింధియా తదితరులు పార్టీని వీడారు. ముంబయి సౌత్ సీటును ఉద్ధవ్ ఠాక్రే వర్గానికి కేటాయించడంపై ఆయన అసంతృప్తితో ఉన్నారు. కూటమి భాగస్వామి అటువంట ప్రకటనలు ఆపకపోతే తమ పార్టీకూడా పలుస్థానాలకు అభ్యర్థులనుప్రకటిస్తుందని విమర్శించారు.

మిలింద్ దేవరా తండ్రి మురళీ దేవరాకు అన్ని రాజకీయ పార్టీల్లో స్నేహితులు ఉన్నప్పటికీ ఎల్లప్పుడూ కాంగ్రెస్‌కు అండగా నిలిచారు. మురళీ దేవరాతో సుదీర్ఘ అనుబంధాన్ని గుర్తుచేసుకున్నాను. ఆయనకు అన్ని రాజకీయ పార్టీల్లో సన్నిహిత మిత్రులు ఉన్నారు. కానీ కాంగ్రెస్ పార్టీకి నిరంతరం అండగా నిలిచిన ధృడమైన కాంగ్రెస్‌వాది అని మిలింద్‌దేవర చెప్పారు.




# టి20ల్లో కెప్టెన్ రోహిత్ రికార్డ్!

**ఇండోర్:** టీమిండియా కెప్టెన్ రోహిత్‌శర్మ రికార్డు సృష్టించాడు. అంతర్జాతీయ టి20 క్రికెట్ చరిత్రలో అత్యధిక మ్యాచ్‌లు ఆడిన ప్లేయర్‌గా గుర్తింపుసాధించాడు. ఆఫ్ఘనిస్తాన్‌తో ఇండోర్‌వేదికగా జరుగుతున్న రెండో టి20లో హిట్‌మ్యాన్ ఈ ఫీట్‌సాధించాడు. 2007లో భారత్ తరపున అంతర్జాతీయ టి20లత్లోకి అరంగేట్రంచేసిన హిట్‌మ్యాన్ తాజా మ్యాచ్‌తో 150 టి20 మ్యాచ్‌ల మైలురాయిని అందుకున్నాడు. అంతర్జాతీయ టి20ల్లో అత్యధిక మ్యాచ్‌లు ఆడినప్లేయర్లలో రోహిత్‌శర్మ తర్వాత ఐర్లాండ్‌ప్లేయర్ స్టిర్లింగ్ ఉన్నాడు. ఇప్పటివరకూ స్టిర్లింగ్ 134 మ్యాచ్‌లు ఆడగా మరోఐర్లాండ్ ప్లేయర్ డాకర్లల్ 128 మ్యాచ్‌లు పాకిస్థాన్ బ్యాటర్ షోయబ్ మాలిక్ 124, న్యూజిలాండ్ బ్యాటర్ మార్టిన్ గప్తిల్ 122 తర్వాత స్థానాల్లో ఉన్నారు. 2010లోనే అంతర్జాతీయ టి20ల్లోకి అరంగేట్రంచేసిన కోహ్లీ ఇప్పటివరకూ 116 మ్యాచ్‌లు మాత్రమే ఆడాడు. ఈ మ్యాచ్‌లో రోహిత్‌శర్మ 44 పరుగులుచేస్తే టి20ల్లో అత్యధిక పరుగులుసాధించిన టీమిండియా కెప్టెన్‌గా రికార్డుసాధిస్తాడు. మరో 147పరుగులుచేస్తే టి20ల్లో నాలుగువేల పరుగులు మార్క్‌ను అందుకున్న రెండో భారత ప్లేయర్‌గా నిలిచాడు. ఇప్పటివరకూ కోహ్లీ మాత్రమే ఈ ఘనత సాధించాడు. ఆఫ్ఘనిస్తాన్‌తోజరుగుతున్న మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను భారత్ క్లీన్‌స్వీప్‌చేస్తే టి20ల్లో విజయవంతమైన కెప్టెన్‌గా రోహిత్ రికార్డు సాధిస్తాడు.

# క్రికెట్‌కు గుడ్‌బై చెప్పిన ఆరోన్‌ఫించ్



**సిడ్నీ:** ఆస్ట్రేలియా క్రికెట్‌జట్టు మాజీ కెప్టెన్ ఆరోన్‌ఫించ్ తన కెరీర్‌లో చివరి బిగ్‌బాష్ లీగ్ మ్యాచ్ ముగించాడు. 2022లతో అంతర్జాతీయ క్రికెట్‌కు గుడ్‌బై చెప్పిన ఆరోన్‌ఫించ్ తాజాగా క్రికెట్ ఆటకే వీడ్కోలు చెప్పాడు. బిగ్‌బాష్ లీగ్ ప్రారంభం అయినప్పటినుంచి గత 13 సీజన్లుగా మెల్‌బోర్న్ రెనెగేడ్స్‌జట్టుకు ఆడాడు. ముందురోజు మెల్‌బోర్న్ రెనెగేడ్స్, మెల్‌బోర్న్ స్టార్స్ జటమధ్య జరిగిన మ్యాచ్ పించ్‌కెరీర్‌లో చివరిమ్యాచ్.దీనితో రెనెగేడ్స్ యాజమాన్యం పించ్‌కు ఘన వీడ్కోలు పలికింది. పించ్ తన ప్రొఫెషనల్‌క్రికెట్‌కు వీడ్కోలు పలికితే మేనేజ్‌మెంట్ ఆతడి జెర్సీకి కూడా రిటైర్మెంట్‌ప్రకటించింది. ఇక ఫించ్ ధరించే ఐదోన ఎంబరు జెర్సీని గ్యాలరీలో ప్రదర్శిస్తామని వెల్లడించింది. బిగ్‌బాష్ లీగ్ చరిత్రలో ఒక ఆటగాడిజెర్సీని మరెవ్వరికీ కేటాయించకపోవడం అనేది ఇదే తొలిసారి. ఫించ్ చివరిమ్యాచ్ సందర్భంగా మెల్‌బోర్న్‌లోని డాక్‌ల్యాండ్స్ స్టేడియాన్ని జెర్సీ రంగు అయిన ఎరుపురంగులోకి మార్చేసింది. చివరిసారిగా ఎంట్రీ సందర్భంగా గ్రౌండ్‌లో విస్తృత ఏర్పాట్లుచేసింది. అయితే తన చివరిమ్యాచ్‌లో ఫించ్ డకౌట్ అయ్యాడు. మూడు బంతులు ఆడి ఒక్క పరుగు చేయకుండానే పెవిలియన్ చేరాడు. మ్యాచ్ తర్వాత ఫిచ్ భావోద్వేగానికి లోనయ్యాడు. కొత్తతరం క్రికెటర్లకు అవకాశాలు ఇవ్వాల్సిన టైమ్ వచినచందని, మెల్‌బోర్న్ రెనెగేడ్స్ జట్టుభద్రమైన చేతుల్లో ఉందని అన్నాడు.

# ఫైనల్‌లో సాత్విక్, చిరాగ్ జోడీ ఓటమి

**కౌలాలంపూర్:** మలేసియా ఓపెన్ 2024 బ్యాడ్మింటన్ టోర్నీలో భారత స్టార్ డబుల్స్ జోడీ సాత్విక్‌సాయిరాజ్ రాంకీరరెడ్డి,చిరాగ్‌శెట్టిల పోరాటం ఫైనల్‌లో ముగిసింది. అనుకోని తప్పిదాలతో ఫైనల్‌మ్యాచ్‌లో ఓడిన భారత ద్వయం తృటిలో టైటిల్ వదిలేసుకుని రన్నరప్‌తో సరిపెట్టుకోవాల్సి వచినచంది. ఆదివారం జరిగిన ఫైనల్‌లో భారత ద్వయం 21-9, 18-21, 17-21 తేడాతో చైనాజ ఓడీ లింగ్‌వు కెంగ్ వాంగ్‌చాంగ్ చేతిలో ఓటమి పాలయింది. ఈమ్యాచ్‌లో తొలిసెట్‌ను గెలుచుకుని జోరుచూపించిన భారత ద్వయం అనూహ్యంగా చివరిరెండుసెట్లలో ఓటమి పాలయింది.



తొలిసెట్‌లోనే భారత ద్వయం ఆధిపత్యం చెలాయించింది. సూపర్‌గేమ్ ప్లాన్‌తోవచ్చిన సాత్విక్ చిరాగ్‌చైనా జోడీ బలహీనతలపై దెబ్బకొడుతూ పాయింట్లు సాధించారు. పదేపదే ప్రత్యర్థి శరీరాలపై దాడిచేసిన భారత జోడీ వారు తప్పిదాలుచేసేలా ఒత్తిడి తెచినచంది. దాంతో భారత్ ద్వయం 21-9తో తొలిసెట్ సాధించింది. రెండోసెట్‌లో చైనాజోడీ నేలకు కొట్టిన బంతిలాగా పుంజుకుంది. భారత ఆటగాళ్ల బలహీనతలను టార్గెట్‌చేస్తూ పాయింట్లు సాధించింది. సెకండ్‌సెట్ ఫస్టాఫ్ ముగిసేసరికి చైనా జోడీ 11-6తో భారీ ఆధిక్యం సాధించింది. ఈక్రమంలో వరుసపాయింట్స్‌సాధించిన భారత్ ద్వయం ఆధిక్యాన్ని 14-12కు తగ్గించింది. ఇక్కడినుంచి మ్యాచ్ హోరాహోరీగా సాగింది. ఇరుదేశాల జట్లు నువ్వానేనా అన్నట్లు ఆటను కొనసాగించారు. దాంతో ఒక్కో పాయింట్‌తో మ్యాచ్ ఉత్కంఠగా సాగింది. దాంతో చైనా ఆధిక్యం 19-18వరకూ ఒక్కపాయింట్‌గానే మారింది. ఈపరిస్థితుల్లో చైనా జోడీలో పట్టుదలమరింతపెరిగి వరుసగా రెండుపాయింట్లు సాధించి 21-18తో సెట్‌ను కైవసంచేసుకుంది. ఇక డిసైడర్ సెట్‌లో కూడా ఇరుదేశాల ఆటగాళ్ల హోరాహోరీ తలపడ్డారు. చైనా జోడీ 21-17తో మూడోసెట్ గెలవడంతో మ్యాచ్‌ను టైటిల్‌ను గెలుచుకుంది.

# ఐపిఎల్‌కోసమే ఇషాన్‌కిషన్ డ్రామాలు

## పాక్ మాజీ క్రికెటర్ కమ్రాన్ చురకలు



**ముంబయి:** టీమిండియా యువ వికెట్‌కీపర్ ఇషాన్‌కిషన్ ఐపిఎల్‌కోసమే డ్రామాలడుతున్నాడని పాక్ మాజీ క్రికెటర్ కమ్రాన్ అక్మల్ చురకలు వేసాడు. కెరీర్‌ప్రారంభంలోనే ఇషాన్‌కు మానసిక అలసట ఏమిటి అని ప్రశ్నించాడు. ఐపిఎల్ 2024లో ఫ్రెష్‌గా బరిలోకి దిగేందుకు ఆతడు మానసిక అలసట పేరిట డ్రామాలు ఆడుతున్నాడని విమర్శించాడు. అంతర్జాతీయక్రికెట్‌కంటే ఆతనికి ఐపిఎల్ ఎక్కువైందని మండిపడ్డాడు. మానసికంగా అలిసిపోయానని తనకు విశ్రాంతికావాలని దక్షిణాఫ్రికా పర్యటననుంచి ఇషాన్ కిషన్ తప్పుకున్నాడు. మిత్రులతో దుబాయ్‌లో చిల్ అయిన ఇషాన్ ఎలాంటి అనుమతిలేకుండా కౌన్‌బనేగా కరోడ్‌పతిలో పాల్గొనడం కూడా విమర్శలు ఎదుర్కొన్నాడు. ఇండియా ఆఫ్ఘన్ సిరీస్‌కు కూడా దూరంగా ఉన్నాడు. దేశవాళీ క్రికెట్‌కూడా ఆడటంలేదు. దీనితో ఇంగ్లండ్‌సిరీస్‌కు ఇషాన్‌ను పక్కనపెట్టారు. ఆతనిస్థానంలో ధ్రువ్ జురెల్‌కు ఛాన్స్ ఇచ్చారు. ఈక్రమంలోనే పాక్‌క్రికెటర్ ఇషాన్ నాటకాలు ఆడుతున్నాడని విమర్శించాడు. కెరీర్‌లో6 ఉన్న ఆటగాడు మానసిక అలసటకు గురికావడం ఏంటో నాకు అర్థం కావడంలేదని, భారత జట్టులోరోహిత్‌శర్మ, విరాట్‌కోహ్లీ,జస్‌ప్రీత్‌బుమ్రా కూడా మానసిక అలసటకు గురవుతున్నారని ఐపిఎల్‌తోపాటు అంతర్జాతీయ క్రికెట్‌కూడా ఆడుతున్నారని గుర్తుచేసాడు. కానీ వారుఎప్పుడూ మానసిక అలసటతో విశ్రాంతి తీసుకోలేదని అన్నాడు. ఐపిఎల్‌కోసమే కిషన్ బ్రేక్ తీసుకున్నట్లు అనుమానంగా ఉందని భారత్ జట్టుకంటే ఐపిఎల్ ఆడటమే ఆతడు గొప్పగా భావిస్తున్నాడనిపిస్తోందని చురకలువేసాడు.



# జొకోవిచ్‌కు గట్టిపోటీ ఇచ్చిన టీనేజర్ ప్రిజిమిక్

**మెల్‌బోర్న్:** ఆస్ట్రేలియా ఓపెన్‌లో డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగినప్రపంచనెంబర్‌వన్ సీడ్ నొవాక్ జొకోవిచ్‌కు తొలి రౌండ్‌లోనే గట్టిపోటీ ఎదురయింది. క్రొయేషియాకుచెందిన 18 ఏండ్ల కుర్రాడు డినో ప్రిజిమక్ సెర్బియా ఆటగాడికి అంత ఈజీగా లొంగలేదు. మెల్‌బోర్న్‌లోని ప్రఖ్యాత రాడ్ లీవర్‌ఎరీనాలో ఆదివారంజరిగిన పురుషుల తొలిరౌండ్ మ్యాచ్‌లో జకోవిచ్ 6-2, 6-7. 6-3,6-4 తేడాతోప్రిజిమిక్‌ను ఓడించి రెండో రౌండ్‌కు దూసుకెళ్లాడు. తొలతిసెట్ ఓడిపోయిన తర్వాత క్రొయేషియా కుర్రాడు పుంజుకని అద్భుతపోరాటపటిమతో రెండోసెట్‌ను సొంతంచేసుకోవడంతోపాటు తర్వాతకూడా జొకోను పరుగులుపెట్టించాడు. జొకో గెలిచినా ప్రిజిమిక్ పోరాటం ఫ్యాన్స్‌ను కట్టిపడేసింది. సుమారు నాలుగు గంటలపాటు ఈ మ్యాచ్ కొనసాగింది. 25వ గ్రాండ్‌స్లామ్‌టైటిల్‌పై కన్నేసిన జొకో టెన్నిస్‌లో అరంగేట్రం చేసేనాటికిప్రిజిమిక్ పుట్టలేదు. 2005లోజొకోగ్రాండ్ స్లామ్‌టోర్నీల్లో తొలిమ్యాచ్ ఆడాడు. అప్పటికి డినో వయసు సరిగ్గా ఏడునెలలు మాత్రమే. తన అనుభవం కంటే తక్కువ వయసున్న కుర్రాడితో ఆడిన జొకో తొలిరౌండ్‌లో అందరూ అనుకున్నట్లే దూకుడుగా ఆడాడు. కానీ రెండో రౌండ్‌లో ప్రిజిమిక్ పుంజుకుని జొకోకు షాక్ ఇచ్చాడు. మ్యాచ్‌ముగిసిన తర్వాత జొకో ప్రిజిమిక్‌పై ప్రశంసలు కురిపించాడు. ప్రిజిమిక్‌కు ఇదే గ్రాండ్‌స్లామ్ మ్యాచ్ కావడం గమనార్హం.




# ప్రామాణిక తగ్గింపులపై బడ్జెట్ కసరత్తులు

**న్యూఢిల్లీ, జనవరి 14:** ప్రతిసారీ బడ్జెట్‌లో ఆదాయపు పన్ను తగ్గింపుపై జీతాల వర్గం ఎన్నో ఆశలు పెట్టుకుని, ఎన్నికల సంవత్సరం కాగానే అంచనాలు మరింతగా పెరుగుతాయి. జీతం పొందిన తరగతికి ఆదాయపు పన్నులో అతిపెద్ద ఉపశమనం స్టాండర్డ్ డిడక్షన్. ఇందులో చివరి మార్పును 2019 మధ్యంతర బడ్జెట్‌లో అప్పటి ఆర్థిక మంత్రి పీయూష్ గోయల్ చేశారు. ఇప్పుడు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 1 ఫిబ్రవరి 2024న మధ్యంతర బడ్జెట్‌ను సమర్పించబోతున్నప్పుడు, ఆమె జీతాలు తీసుకునే వర్గాల వారికి ఈ ఉపశమనాన్ని పెంచుతారా? లేదా అన్నది చూడాలి. జీతం పొందిన వ్యక్తులు స్టాండర్డ్ డిడక్షన్ ప్రయోజనం పొందుతారు. ప్రస్తుతం దీని పరిమితి రూ.50వేలు. ఇప్పుడు కొత్త పన్ను విధానాన్ని ఎంచుకునే పన్ను చెల్లింపుదారులకు కూడా ఉంది. ప్రజలు ఎలాంటి రుజువు లేకుండా తమ పన్ను పరిధిలోకి వచ్చే ఆదాయం నుండి స్టాండర్డ్ డిడక్షన్ క్లెయిమ్ చేసుకోవచ్చు. కొత్త పన్ను విధానంలో రూ.7 లక్షల వరకు ఆదాయంపై 'జీరో టాక్స్'. వాస్తవంగా రూ.7.5 లక్షల వరకు ఆదాయాన్ని పన్ను రహితంగా చేస్తుంది. ఇందిరా గాంధీతో అనుబంధం స్టాండర్డ్ డిడక్షన్‌కి మాజీ ప్రధాని ఇందిరా గాంధీతో కూడా సంబంధం ఉంది. ఆమె ప్రభుత్వ హయాంలో 1974 బడ్జెట్‌లో తొలిసారి స్టాండర్డ్ డిడక్షన్‌ను ప్రవేశపెట్టారు. మొదట్లో జీతాలు, పెన్షనర్ల పన్ను భారాన్నీ తగ్గించేందుకు తీసుకొచ్చారు. కానీ 2004-2005లో, ఆదాయపు పన్ను ప్రక్రియను సులభతరం చేయడానికి పన్ను వ్యవస్థ నుంచి తొలగించారు. అయితే 2018లో ప్రభుత్వం దానిని పునరుద్ధరించింది. 2018 సంవత్సరంలో స్టాండర్డ్ డిడక్షన్ పరిమితిని రూ.40 వేలుగా ఉంచారు. 2019 బడ్జెట్‌లో దీనిని రూ.50 వేలకు పెంచ గా, 2023 బడ్జెట్‌లో 'కొత్త పన్నుల విధానం'లో కూడా ఈ ప్రయోజనం కల్పించబడింది.



ఆదాయ పన్ను చట్టం 1961, సెక్షన్ 16 ప్రకారం స్టాండర్డ్ డిడక్షన్ అంటే పన్ను చెల్లింపుదారులకు అందించే ఫ్లాట్ తగ్గింపు ఇది వ్యక్తి మొత్తం ఆదాయంతో సంబంధం లేకుండా మినహాయింపు ఇచ్చే స్థిర మొత్తం. ప్రస్తుతం దీనిని రూ.50 వేలకు నిర్దేశించారు. భారతదేశంలో స్టాండర్డ్ డిడక్షన్ 1974లో ప్రవేశపెట్టారు. అయితే తర్వాత నిలిపివేయబడింది. యూనియన్ బడ్జెట్ 2018 దీనిని తిరిగి ప్రవేశపెట్టారు. ప్రస్తుతం ఇది జీతం పొందే వ్యక్తులు, పెన్షనర్‌లకు ఇది అందుబాటు లో ఉంది. ప్రభుత్వ సంస్థ, ప్రైవేట్ కంపెనీ లేదా మరేదైనా యజ మాని నుంచి జీతం లేదా పెన్షన్ పొందే వ్యక్తు లు రూ.50వేలు స్టాండర్డ్ డిడక్షన్‌లను క్లెయిమ్ చేయవచ్చు. పాత పన్ను విధానాన్ని ఎంచుకునే వారు స్టాండర్డ్ డిడక్షన్‌ని క్లెయిమ్ చేశారని గమనించాలి. అయితే 2023-24 ఆర్థిక సంవత్స రం నుంచి, ఈ మినహాయింపు కొత్త పన్ను విధానంలో కూడా అందుబాటులో ఉంటుంది.

# క్రిప్టోలపై విరుచుకుపడ్డ భారత్!

**ముంబై, జనవరి 14:** క్రిప్టోల్లో భారీ నష్టా లు పొందే ప్రమాదం ఉన్నప్పటికీ చాలా మంది వాటిని విడిచిపెట్టడం లేదు. అయితే భారత ప్రభుత్వం మాత్రం వీటిని ప్రోత్సహించే ఉద్దేశ్యంలో అస్సలు లేదు. ఈ క్రమం లో బినాన్స్, కుకోయిన్, ఒకెఎక్స్‌తో సహా మొత్తం 9 విదేశీ క్రిప్టో ఎక్చేంజీ లు, వర్చువల్ డిజిటల్ అసెట్ సర్వీసెస్ ప్రొవై డర్ల కోసం వెబ్ ప్లాట్ ఫారమ్‌లకు యాక్సెస్ ను భారత్ బ్లాక్ చేసింది. ఈ సంస్థలు ఫైనాన్షియల్ ఇంటెలిజెన్స్ యూనిట్ (ఎఫ్ఐయు) ఇచ్చిన షోకాజ్ నోటీసులను పాటించకపోవడంతో



డిసెంబరు 28, 2023న ఫైనాన్షియల్ ఇంటెలిజెన్స్ యూనిట్ భారత దేశంలోని సదరు సంస్థల వ్యాపార కార్యకలా పాల గురించి వివరణ కోరింది. ఈ క్రమంలో వారి అనధికార కార్యకలాపాల గురించి, మనీలాండరింగ్ నిరోధానికి సంబంధించి చట్టాలను పాటించక పోవడం గురించి ఆందోళనలకు హైలైట్ చేసింది. తాజా పరిమాణం వచ్చింది. ఈ వారం ప్రారంభం లో ఆపిల్ తన యాప్ స్టోర్ నుంచి బినాన్స్, కుకోయిస్, ఒకెఎక్స్ వంటి ఆఫ్‌షోర్ క్రిప్టో ఎక్చేంజీలను తొలగించింది. వాస్తవానికి క్రిప్టో ఎక్చేంజీ సంస్థలు భారత మనీలాండరింగ్ చట్టాలను పాటించనందుకు ఆర్థిక మంత్రిత్వ శాఖ నుంచి షాకాజ్ నోటీ సులు వచ్చాయి. త్వరలోనే ఈ యాప్‌ల ఆండ్రాయిడ్ వెర్షన్‌లు కూడా తీసివేయబడే అవ కాశం ఉందని నేషనల్ డైలీ నివేదించింది.

# ఆ రెండు కంపెనీల కొనుగోలుకు టాటా ఆసక్తి

**ముంబై, జనవరి 14:** దేశీయంగా టాటా గ్రూప్ అనేక వ్యాపారాల్లో కొనసాగుతున్న సంగతి విదితమే. అయితే తాజాగా మార్కెట్లో పెద్ద వాటాను కలిగి ఉన్న రెండు కంపెనీలను కొనుగోలు చేయాలని చూస్తోంది. ముందుగా టాటా కన్జూమర్ కేపిటల్ ఫుడ్స్ కంపెనీలు దక్కించుకునేందుకు పెద్ద ప్రకటన చేసింది. ముంబై కేంద్రంగా పనిచేస్తున్న ఈ కంపెనీ చింగ్స్ సీక్రెట్, స్మిత్ అండ్ జోన్స్ బ్రాండ్లను రూ.5,100 కోట్లకు కొనుగోలు చేయాలని నిర్ణయించింది. దశలవారీగా 100శాతం ఈక్విటీ వాటాను దక్కించుకునేందుకు ఒప్పందం కూడా కుదుర్చుకుంది. దీని ద్వారా కంపెనీ ఇన్‌స్టాంట్ ఫుడ్స్ విభాగంలో వేగంగా ముందుకు సాగాలని చూస్తోంది. ఇదే క్రమంలో టాటాలు ప్యాకేజ్డ్ ఆర్గానిక్ టీలు, హెర్బల్ ప్రొడక్ట్స్, హెల్త్ సప్లిమెంట్ల వ్యాపారంలో ఉన్న ఆర్గానిక్ ఇండియాను రూ.1,900 కోట్లను కొనుగోలు చేసేందుకు కచ్చితమైన ఒప్పందాలపై సంతకాలు చేసినట్లు కూడా ప్రకటించారు. 75శాతం ఈక్విటీ షేర్ హోల్డింగ్‌ను ముందస్తుగా స్వాధీనం చేసుకుంటా మని, మిగిలిన 25శాతం వాటాను వచ్చే మూడేళ్ల లోగా తీసుకుంటామని కేపిటల్ ఫుడ్స్ కొనుగోలు గురించి టాటా కన్స్యూమర్ తెలిపింది.




వేగంగా మార్కెట్లో పెరుగుతున్న ఆర్గానిక్ ఉత్పత్తుల కేటగిరీ లో తన ఉత్పత్తి పోర్ట్‌ఫోలియో పెంచుకునేందుకు తాజా డీల్ కంపెనీకి ఎంతగానో కలిసిరానుంది. ప్రస్తుతం చింగ్స్ సీక్రెట్ దేశీయ చైనీస్‌లో మార్కెట్‌లీడర్‌గా ఉంది. చట్నీలు, బ్లెండెడ్ మసాలాలు, సాస్‌లు, సూప్‌ల వ్యాపారం లో కంపెనీకి దేశీయంగా పెద్ద మార్కెట్ ఉంది. కేపిటల్ ఫుడ్స్ వేగంగా అభివృద్ధి చెందుతున్న వర్గాలలో గృహ వినియోగం కోసం ప్రత్యేకమైన ఉత్పత్తుల పోర్ట్‌ఫోలియోతో బలమైన గొడుగు ప్లాట్ ఫారమ్ బ్రాండ్‌లను కలిగిఉంది. కేపిటల్ గూడ్స్ కార్యకలాపాలు నిర్వహిస్తున్న కేటగిరీల మొత్తంపరిమాణం రూ.21,400 కోట్లుగా అంచనా వేయబడింది. 2024 కోసం కేపిటల్ గూడ్స్ అంచనా టర్నోవర్ సుమారు రూ.750-770 కోట్లు అని, ఆర్గానిక్ ఇండియా అంచనా టర్నోవర్ సుమారు 360-370 కోట్ల రూపాయలని టాటా కన్స్యూమర్ తెలిపింది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.